RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

Gk MEDIA

పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 89, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, గురువారం - 03 - జూలై - 2025 , వెల రూ.5/-

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్

# వైద్యులు సేవలు అందించాలి!

**కార్పొరేట్ వైద్యులు నెలకు ఒకసారైనా ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవ చేయాలని విజ్ఞప్తి**

: సీఎం రేవంత్ రెడ్డి పిలుపు

ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచినట్లు వెల్లడి

రూ. 3 వేల కోట్లతో ఉస్మానియాకు కొత్త భవనం, నిమ్స్‌లో మరో 2 వేల పడకలు

డిసెంబర్ 9 నాటికి రాష్ట్రవ్యాప్తంగా 7 వేల పడకలతో కొత్త ఆసుపత్రులు




హైదరాబాద్: కార్పొరేట్ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్యులు ఏడాదిలో కనీసం ఒక నెల రోజుల పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిరుపేదలకు సేవలు అందించే ఆలోచన చేయాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి గారు విజ్ఞప్తి చేశారు. ఒక సామాజిక బాధ్యతగా సామాన్య ప్రజలకు సేవలు అందించడం వల్ల మిగతా 2లో

## 'బీజేపీ కొత్త అధ్యక్షుడి నియామకం ఫిక్సింగ్‌లో భాగమే'



- తెలంగాణ బీజేపీ కొత్త అధ్యక్షుడి నియామకం బీజేపీ-బీఆర్ఎస్‌ల మ్యాచ్ ఫిక్సింగ్‌లో భాగమేనన్నారు కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి.
- బీజేపీ-బీఆర్ఎస్‌లు మ్యాచ్ ఫిక్సింగ్‌లో ఉన్నాయనే విషయం దీని ద్వారా నిరూపితమైందంటూ సెటైర్లు వేశారు.

ఢిల్లీ : తెలంగాణ బీజేపీ కొత్త అధ్యక్షుడి నియామకం బీజేపీ-బీఆర్ఎస్‌ల మ్యాచ్ ఫిక్సింగ్‌లో భాగమేనన్నారు మిగతా 2లో

## ఈ ప్రభుత్వం పై యుద్ధం ప్రకటిస్తున్నా



- ప్రజాసమస్యలు పరిష్కరించకపోతే.. త్వరలో బస్తీలలో పాదయాత్ర చేస్తానని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు.
- మూర్ఖపు, గుడ్డి ప్రభుత్వం కళ్లు తెరిపించడం కోసం ఈ ప్రభుత్వం మీద యుద్ధం ప్రకటిస్తున్నట్లు స్పష్టం చేశారు.

మిగతా 2లో

## అమెరికా.. మమ్మల్ని ఆదుకోండి

రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపేశానని ఇది వరకే బడాయి కబుర్లు చెప్పిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్..



రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపేశానని ఇది వరకే బడాయి కబుర్లు చెప్పిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. తాజాగా ఉక్రెయిన్‌పై రష్యా చేసిన అతిపెద్ద దాడిపై ఏం చెబుతారు?, ఇదే మాటను ఇప్పుడు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ ఆవేదనతో కూడిన స్వరంతో ప్రశ్నిస్తున్నారు. మిగతా 2లో

## దుకాణం సర్దుకుని సౌతాఫ్రికా వెళ్లిపోతావు!

'బిగ్ బ్యూటిఫుల్ బిల్లు విషయంలో ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ , అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య విభేదాలు తలెత్తిన సంగతి తెలిసిందే.



'బిగ్ బ్యూటిఫుల్ బిల్లు విషయంలో ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ , అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య విభేదాలు తలెత్తిన సంగతి మిగతా 2లో

## నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి

యువజన విభాగం ప్రతినిధులకు వైఎస్ జగన్ దిశానిర్దేశం
అందరినీ చిరునవ్వుతో పలకరించాలి..
ఏదైనా సమస్య వస్తే తోడుగా నిలబడి పోరాడాలి
ఎమ్మెల్యే కావడం మీ అందరి లక్ష్యం కావాలి..
అందుకు పార్టీ యువజన విభాగం పదవి తొలి అడుగు
మీరు ఎదగడం.. మీ చేతుల్లోనే
మిమ్మల్ని పెంచడం నా చేతుల్లో ఉంది



పార్టీ యువజన విభాగం కార్యాచరణలో ఇది ఆరంభం మాత్రమే. తర్వాత జిల్లాల్లో నా పర్యటన ఉంటుంది. ఇంకా పాదయాత్ర కూడా ఉంటుంది. మిగతా 2లో

# ఇక్కడున్నది 2014 నాటి చంద్రబాబు కాదు...

## 1995 నాటి సీబీఎన్

కుప్పంలో సీఎం చంద్రబాబు పర్యటన

రూ.1,292 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం

రౌడీయిజం, అఘాయిత్యాలు చేస్తే ఇకపై సహించబోనని హెచ్చరిక

కుప్పం అభివృద్ధికి బ్రహ్మాండమైన ప్రణాళికలు సిద్ధం చేశామని వెల్లడి



కుప్పం: "కొందరు రాజకీయాలను నేరమయం చేస్తున్నారు. హత్యలు చేసి, శవ రాజకీయాలు చేస్తూ ఆ నిందలను నాపై మోపే ప్రయత్నం చేస్తున్నారు. బాబాయిని చంపి నాపై నెపం వేశారు. వారి కార్యకర్తనే కారు కింద తొక్కించి, ఆ మరణానికి ప్రభుత్వమే కారణమని ఆరోపిస్తున్నారు. కోడికత్తి, గులకరాయి లాంటి డ్రామాలు గతంలో చూశాం. ఇలాంటి వాటిని ఇక ఉపేక్షించేది లేదు. నాకు తెలిసింది ప్రజాహిత రాజకీయాలే తప్ప, హత్యా రాజకీయాలు కావు" అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. తప్పు చేసే వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ మిగతా 2లో

## ఏపీ మొత్తం చంద్రబాబు ఫ్యాక్షనిజం నడుపుతున్నారు



- కూటమి సర్కార్‌పై మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.
- కూటమి ప్రభుత్వం పెట్టిన కేసులకు భయపడేది లేదన్నారు.
- నిన్నటి ఓటమి రేపటి గెలుపునకు నాంది కావాలి.

కూటమి సర్కార్‌పై మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎమర్జెన్సీని తలపించేలా చంద్రబాబు పాలన ఉంది అని ఆరోపించారు. మీరు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చుకోవాలి మిగతా 2లో

## ప్రజల ఆయుష్షు 85 ఏళ్లకు పెరగాలి

**మాతా, శిశు మరణాలు తగ్గించేందుకు ప్రణాళికలు**

వైద్యులపై దాడులు సరికాదు

రాష్ట్ర ప్రజల సగటు ఆయుష్షును ప్రస్తుతం ఉన్న 71ఏళ్ల నుంచి 85ఏళ్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ అన్నారు.



అమరావతి : రాష్ట్ర ప్రజల సగటు మిగతా 2లో

## 'పెట్టుబడులు తెచ్చిందేమో జగన్.. ప్రచారమేమో చంద్రబాబుది'

**ఎంతమందికి ఉద్యోగాలు కల్పించారు?**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పే పెట్టుబడులన్నీ కట్టుకథలేనని విమర్శించార వైఎస్సార్‌సీపీ నేత పోతిన మహేష్.

ఆయన సీఎం అయిన ప్రతీసారి ఇలాంటి కట్టుకథలే చెప్పుకుంటూ ఉంటారని మండిపడ్డారు.



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పే పెట్టుబడులన్నీ కట్టుకథలేనని విమర్శించార వైఎస్సార్‌సీపీ నేత పోతిన మహేష్. ఆయన సీఎం అయిన ప్రతీసారి మిగతా 2లో

## గిరిజన గురుకులాల అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు త్వరలో శుభవార్త



- ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన గురుకులాల అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పనుంది
- వేతనాల పెంపుపై త్వరలో జీవో వెలువడనుందని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వెల్లడించారు.

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన గురుకులాల అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మిగతా 2లో

## అమెరికా.. మమ్మల్ని ఆదుకోండి



ప్రస్తుతం రష్యా దాడులకు తట్టుకోలేని స్థితిలో ఉన్నామని, ఈ సమయంలో అమెరికా తమకు తక్షణ రక్షణ సాయం చేయాలని వేడుకుంటున్నారు. అమెరికాతో పాటు పశ్చిమ దేశాలు కూడా తమ అండగా నిలబడి, రష్యాను ఎదుర్కోనేందుకు సాయం చేయాలని జెలెన్ స్కీ సుదీర్ఘమైన ఉద్వేగభరిత పోస్ట్ పెట్టారు. 'మాకు రక్షణ కావాలి. అది కూడా తక్షణమే కావాలి. రష్యా మా దేశంలోని ప్రతీదాన్ని టార్గెట్ చేస్తూ దాడులు చేస్తోంది. ప్రస్తుతం మేము జీవన పోరాటం చేస్తున్నాం?. సమ్మీలాలోని నివాసిత ప్రాంతంలో కూడా రష్యా భీకరమైన దాడులు చేసింది. మా ఎఫ్-16 పైలట్ రష్యా దాడుల్లో చనిపోయాడు. సుదీర్ఘకాలంగా రష్యా చేస్తున్న యుద్ధం ఆపేలా కనిపించడం లేదు. వారికి భీకర దాడులు చేసే శక్తి సామర్థ్యాలు ఉండటంతో మాపై వరుస పెట్టి దాడుల చేస్తూ వస్తోంది. ఈ వారంలోనే 114 మిస్సైళ్లను, 1270 డ్రోన్లతో దాడి చేయడంతో పాటు 1,100 పైగా బాంబులు విసిరింది. ప్రపంచం శాంతి కోసం పిలుపునిచ్చినప్పటికీ, చాలా కాలం క్రితమే యుద్ధం చేస్తూనే ఉండాలని పుతిన్ నిర్ణయించుకున్నాడు. ఇది పుతిన్ వైఖరిని స్పష్టం చేస్తుంది. ఈ యుద్ధాన్ని ముగించాలి. దురాక్రమణదారుడిపై ఒత్తిడి అవసరం, అలాగే మాకు రక్షణ కూడా అవసరం. అమెరికాతో పాటు యూరప్ దేశాలు, మిగతా భాగస్వాముల మాకు అండంగా ఉండండి. ఇప్పటివరకూ మాకు సాయంగా ఉన్నవారందరికీ ధన్యవాదాలు' అని జెలెన్ స్కీ తన పోస్ట్‌లో పేర్కొన్నాడు. ఇక తాము అమెరికా డిఫెన్స్ సిస్టమ్‌ను కూడా కొనుగోలు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామని తమ పరిస్థితిని చెప్పుకొచ్చారు జెలెన్ స్కీ.

## దుకాణం సర్దుకుని సౌతాఫ్రికా వెళ్లిపోతావు!



తెలిసిందే.ఆ బిల్లు ఆమోదిస్తే వెంటనే కొత్త పార్టీ పెడుతానని ఎలాన్ మస్క్ సంచలన ప్రకటన కూడా చేశారు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన డొనాల్డ్ ట్రంప్, మస్క్‌ను తీవ్రంగా హెచ్చరించారు. అమెరికా చరిత్రలో ఎవరూ పొందనంత భారీగా ప్రభుత్వ సబ్సిడీలు తీసుకున్న వ్యక్తి మస్క్ అని, ప్రభుత్వ సబ్సిడీలు నిలిపివేస్తే మస్క్ తిరిగి తన స్వస్థలమైన సౌత్ ఆఫ్రికా వెళ్లాల్సి వస్తుందని సంచలన వ్యాఖ్యలు చేశారు.'ఎలాన్ మస్క్ ఒకసారి తన పాత లెక్కలు చూసుకోవాలి. అమెరికా ప్రభుత్వం నుంచి ఎవరూ పొందనంత భారీగా సబ్సిడీలు ఆయన పొందారు. అదే మస్క్ నా ప్రభుత్వంలో చీఫ్‌గా పనిచేశారు. కానీ ఇప్పుడు నాకు వ్యతిరేకంగా తిరుగుబాటుకు దిగుతున్నారు. ఆయన్ను దేశం విడిచి సౌతాఫ్రికా వెళ్లిపోవాలని సూచించాల్సిన స్థితి వచ్చింది' అంటూ ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇకపై రాకెట్ లాంచ్ లకు, శాటిలైట్లకు, ఎలక్ట్రిక్ వాహనాల ఉత్పత్తికి సబ్సిడీలు ఉండవన్నారు. ఇది అమెరికా సంపదను కాపాడుతుందని, రానున్న కాలంలో డోజీ విటిపై దృష్టిపెట్టి భారీగా డబ్బును ఆదా చేస్తుందని అన్నారు.కాగా, ట్రంప్ రెండో దఫా అధ్యక్ష విజయంలో ఎలాన్ మస్క్ కీలక పాత్ర పోషించారు. ఆ ఎన్నికల సమయంలో దాదాపు %వి%300 మిలియన్ల విరాళాలు ఇచ్చారు. కానీ బిల్లు కారణంగా ఇప్పుడు ఇద్దరి మధ్య విభేదాలు తారా స్థాయికి చేరాయి. ట్రంప్ తాజా వ్యాఖ్యలు చూస్తుంటే మస్క్‌ను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకున్నట్లు కనిపిస్తోంది. ఇక వీరి విభేధాలు అమెరికా రాజకీయాల్లో రసవత్తరమైన పరిణామాలకు తెరతీయనున్నాయి.

## ఏపీ మొత్తం చంద్రబాబు ఫ్యాక్షనిజం నడుపుతున్నారు

అని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం పెట్టిన కేసులకు భయపడేది లేదన్నారు.మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'ఏపీ మొత్తం చంద్రబాబు ఫ్యాక్షనిజం నడుపుతున్నారు. నిన్నటి ఓటమి రేపటి గెలుపునకు నాంది కావాలి. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బయటకు వస్తే భయమెందుకు?. ఎమర్జెన్సీని తలపించేలా చంద్రబాబు పాలన ఉంది. వైఎస్ జగన్ తొమ్మిది కార్లు, వంద మందితో వెళ్లాలట!. అనైతిక రాజకీయ ఒరవడికి కూటమి ప్రభుత్వం నాంది. భూస్థాపితం చేస్తారా?. ఎలా చేస్తారు?. ప్రజల కోసం వైఎస్ జగన్ పోరాడుతున్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులపై, కార్యకర్తలపై అనేకమైన తప్పుడు కేసులు పెడుతున్నారుచిన్న పాపను 14 మంది అత్యాచారం చేస్తే వారిని ఎన్‌కౌంటర్ చేయాలి కదా?. తెనాలిలో యువకుల్ని పోలీసులు విచక్షణారహితంగా కొడుతుంటే వైఎస్ జగన్ వెళ్లి పరామర్శించడం తప్పా?. కుప్పం నియోజకవర్గం ఒక మహిళను చెట్టుకు కట్టేసి కొడితే మీరు ఏం చేస్తున్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఇవ్వాల్సిన సెక్యూరిటీ ఇవ్వకపోవడం వల్లనే సత్తెనపల్లి పర్యటనలో ఇద్దరు చనిపోవడం జరిగింది. వైఎస్ జగన్ 2010లో పార్టీ పెట్టిన అప్పటి నుండి చంద్రబాబు.. వైఎస్ జగన్‌ని తొక్కాలని చూస్తున్నాడు. అందుకే అనైతిక పొత్తులు పెట్టుకున్నారు.. కానీ, విఫలం అయ్యారు. ఎన్నికల్లో మహిళలకు నెలకు 1500 ఇస్తా అన్నారు అది నమ్మి మహిళలందరూ చంద్రబాబుకు ఓటు వేశారు. అన్నదాత సుఖీభవ పథకం ఇంతవరకు మొదలు అవ్వలేదు. ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చేశారు. ఆసుపత్రులకు ఒక్క బిల్లు కూడా ప్రభుత్వం చెల్లించడం లేదు. పల్నాడులో మెడికల్ కాలేజీ పనులు పూర్తి చేయడం లేదు. అందుకే మేము సెల్ఫీ వీడియోతో నిరసన తెలియజేసాం. మీరు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చుకోవాలి. మీరు పెట్టే కేసులకు భయపడేది లేదు. ప్రజల తరపున వైఎస్సార్‌సీపీ పోరాడుతూనే ఉంటుంది' అని తెలిపారు.

## గిరిజన గురుకులాల అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు త్వరలో శుభవార్త

రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పనుంది. వేతనాల పెంపుపై త్వరలో జీవో వెలువడనుందని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వెల్లడించారు.వేతనాల పెంపు అంశాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్టు మంత్రి తెలిపారు. గిరిజన గురుకులాల్లో ఔట్‌సోర్సింగ్ బోధనా సిబ్బంది వేతనాలను పెంచుతూ ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మొత్తం 1659 మంది వేతనాలను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది.కేటగిరీ ఏలోని రెసిడెన్షియల్ స్కూళ్లు, కళాశాలల్లో పనిచేస్తున్న సిబ్బందికి వేతనాలను పెంచింది. జూనియర్ లెక్చరర్లు, పీడీ(సి), లైబ్రేరియన్లు, పీజీటీల వేతనాన్ని రూ.24,150, టీజీటీ పీడీ(ఎస్) వేతనాలు రూ.19,350, పీఈటీ, ఆర్ట్, క్రాఫ్ట్ మ్యూజిక్ సిబ్బంది వేతనం రూ.16,300కి పెంచింది.కేటగిరీ బీలోని స్కూళ్లు, కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో 40 మంది జూనియర్ లెక్చరర్లు, 18 మంది పీజీటీల వేతనాలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. దీంతో పీజీటీల వేతనాలు రూ. 25వేల నుంచి రూ.31,250కి పెరిగాయి. అరకు వ్యాలీ బాలుర స్పోర్ట్స్ స్కూల్‌లో కోచ్ వేతనాన్ని రూ. 25వేల నుంచి రూ. 31,250కి పెంచింది. అసిస్టెంట్ కోచ్ వేతనాలు రూ.22వేల నుంచి రూ.27,500కు పెంచుతూ గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు.

## 'బీజేపీ కొత్త అధ్యక్షుడి నియామకం ఫిక్సింగ్‌లో భాగమే'

కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి. బీజేపీ-బీఆర్ఎస్‌లు మ్యాచ్ ఫిక్సింగ్‌లో ఉన్నాయనే విషయం దీని ద్వారా నిరూపితమైందంటూ సెటైర్లు వేశారు. ఢిల్లీ నుంచి మాట్లాడిన చామల.. కేసీఆర్ గెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారని, అటువంటప్పుడు దోచుకోవడానికి ఏముంటుందని ప్రశ్నించారు కిరణ్‌కుమార్‌రెడ్డి'మీరు(కేంద్రం) ఏమైనా నిధులు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ఉపయోగిస్తుంది. బీజేపీ 8 ఎంపీ సీట్లు గెలుపుకోసం బీఆర్ఎస్ చేసింది అందరికీ తెలుసు. రానున్న రోజుల్లో కూడా ఆ రెండు పార్టీలు అదే రూట్ మ్యాచ్‌తో ముందుకు వెళ్లనున్నాయి. హైదరాబాద్‌లో మెట్రోకు పునాదులు వేసింది ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం. కిషన్‌రెడ్డి.. తెలంగాణ, హైదరాబాద్ సమస్యల విషయంలో నోరు విప్పరు. హైదరాబాద్ నగర ప్రజకు కిషన్‌రెడ్డి చేసిందేమిటి?, ఈ ఏడాది కేంద్రం నయా పైసా ఇవ్వలేదు. విభజన హామీలు నెరవేర్చలేదు. హైదరాబాద్ మెట్రో కోసం ఐదారుసార్లు సీఎం రేవంత్ ఢిల్లీకి వచ్చారు. మనం కట్టిన ట్యాక్సుల్లో మన వాటా వెనక్కి రావడం లేదు. సీఎం రేవంత్ తన ప్రయత్నం తాను చేస్తున్నారు.. కిషన్‌రెడ్డి కూడా రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచెయ్యాలి' అని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సూచించారు.

## ఈ ప్రభుత్వం పై యుద్ధం ప్రకటిస్తున్నా



ప్రజాసమస్యలు పరిష్కరించకపోతే.. త్వరలో బస్తీలలో పాదయాత్ర చేస్తానని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మూర్ఖపు, గుడ్డి ప్రభుత్వం కళ్లు తెరిపించడం కోసం ఈ ప్రభుత్వం మీద యుద్ధం ప్రకటిస్తున్నట్లు స్పష్టం చేశారు.మీ అధికారం పోలీసుల ఏం చేస్తారో చూస్తానని ప్రభుత్వాన్ని ఈటల రాజేందర్ హెచ్చరించారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం బీజేపీ పోరుబాట కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ జిల్లా, జవహర్ నగర్ లో బీజేపీ నిర్వహించిన ధర్నాలో ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికులు తమ సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. అప్పు చేసుకొని ఇళ్లను కొనుగోలు చేస్తే అధికారులు అక్రమనిర్మాణాలను కూల్చేస్తున్నారని, లక్షల జనాభా ఉన్న దవాఖాన లేదని, కాన్పులకు కష్టంగా మారిందని, సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి నల్లా కనెక్షన్ తదితర సమస్యలను పరిష్కరించాలని ఈటలతో మొరపెట్టుకున్నారు.లక్ష్మీ నరసింహ స్వామి కాలనీకి దారి లేకుండా కబ్జా చేశారని, అంబులెన్స్ కూడా పోయే దారిలేదని, ఎక్స్ సర్వీస్ మెన్ ఆనంద్ నగర్ కాలనీలో పార్కును స్థానిక నాయకులు కబ్జా చేస్తున్నారని, వీరభద్ర కాలనీలో డ్రైనేజీ లేక కాలనీ మొత్తం మురుగునీటితో నిండిపోతుందన్నారు. పాపయ్య నగర్ కాలనీ అంతా చెరువు నీళ్లతో మునుగుతుందని, బంజారా కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మించాలన్నారు. గత మున్సిపల్ పాలక మండలి ప్రజాప్రతినిధులు కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను కబ్జా చేశారని, వారికి అధికారులు పూర్తిస్థాయిలో సహకరిస్తూ.. పేద ప్రజల ఇళ్లను మాత్రమే నేల మట్టం చేశారని ఎంపీ ఈటల రాజేందర్ ముందు వాపోయారు.

# ఇక్కడున్నది 2014 నాటి చంద్రబాబు కాదు...



ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని ఆయన హెచ్చరించారు. రెండు రోజుల కుప్పం నియోజకవర్గ పర్యటనలో భాగంగా శాంతిపురం మండలం, తుంసీ ఏపీ మోడల్ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన తనదైన శైలిలో రాజకీయ ప్రత్యర్థులపై విరుచుకుపడ్డారు. "ఇప్పుడున్నది 2014 నాటి చంద్రబాబు కాదు, 1995 నాటి సీబీఎన్. రౌడీయిజం చేస్తే కఠినంగా వ్యవహరిస్తా. రాక్షసులపై యుద్ధం చేస్తూనే, అభివృద్ధి, సంక్షేమం కోసం యజ్ఞం చేస్తున్నా. ఆ యజ్ఞ ఫలాలను ప్రజలకు అందిస్తాను" అని స్పష్టం చేశారు.

కుప్పం అభివృద్ధికి భారీ ప్రణాళికలు

కుప్పం పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు రూ.1292.74 కోట్ల విలువైన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. దీంతో పాటు, నియోజకవర్గంలో రూ.1271.65 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు పలు కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "దేశంలోనే కుప్పాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం. ఈ ఏడాదిలోనే హంద్రీనీవా నీళ్లను కుప్పంలోని చివరి ఆయకట్టు వరకు పారిస్తాం. ఇందుకోసం రూ.3,890 కోట్లతో పనులు వేగవంతం చేశాం," అని హామీ ఇచ్చారు. కుప్పంను 'బ్రాండ్ కుప్పం'గా ప్రమోట్ చేసి, ఇక్కడి ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తామని తెలిపారు. రూ.850 కోట్లతో విమానాశ్రయం, పలమనేరు-కృష్ణగిరి నాలుగు వరుసల రహదారి, కుప్పం-హొసూర్ సమాంతర రహదారి వంటి ప్రాజెక్టులతో కుప్పం రూపురేఖలు మార్చివేస్తామని వివరించారు. ప్రతి ఇంటిపై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసేలా 'పీఎం సూర్యఘర్' పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

సంక్షేమం, సుపరిపాలనే లక్ష్యం

గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం సర్వనాశనమైందని, రూ.10 లక్షల కోట్ల అప్పుల భారాన్ని మోపిందని చంద్రబాబు ఆరోపించారు. "అప్పు తెచ్చి సంక్షేమం చేయడం కాదు, అభివృద్ధి ద్వారా వచ్చిన ఆదాయాన్ని సంక్షేమానికి ఖర్చు చేయడమే నిజమైన పాలన. కూటమి ప్రభుత్వం అదే చేస్తోంది," అని అన్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ కింద రైతులకు రూ.20 వేలు, పెంచిన పింఛన్లు, దీపం-2.0 వంటి పథకాలతో పేదలను ఆదుకుంటున్నామని తెలిపారు. "మీ ఇంటికి పెద్ద కొడుకులా సేవ చేస్తున్నా. 2029 నాటికి పేదరికం లేని రాష్ట్రాన్ని నిర్మించడమే నా ఆకాంక్ష" అని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన కొత్తగా ఎంపికైన లబ్ధిదారులకు పింఛన్లు, దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, మహిళలకు గ్యాస్ కనెక్షన్లు అందజేశారు. ఈ పర్యటనలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ వైద్యులు సేవలు అందించాలి!

వైద్య వృత్తిలో గొప్ప అనుభూతి, ఆత్మ సంతృప్తి లభిస్తుందని అన్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లో ఏఐజీ నెలకొల్పిన నూతన ఆసుపత్రిని ముఖ్యమంత్రి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కార్పొరేట్ రంగంలో ఉన్న వైద్యులు ప్రభుత్వ సేవలు అందించాలంటే అనుసంధానం చేయడానికి వీలుగా ఇప్పటివరకు సరైన వేదిక లేదని, అలాంటి వ్యవస్థను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించినట్టు చెప్పారు. "అమెరికాలో స్థిరపడిన మన రాష్ట్రానికి చెందిన డాక్టర్లు ఎప్పుడైనా ఇక్కడికి వచ్చినప్పుడు వారు సేవలు అందించాలంటే అందుకు తగిన ప్లాట్‌ఫామ్ ఏదీ లేదు. వారిక్కడ ఉన్న సమయంలో వారి సేవలు అందించాలనుకుంటే అందుకు అనుగుణంగా ఒక వేదిక ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించాం. ప్రభుత్వ ఆసుపత్రికి వెళితే ప్రాణాలు పోతాయన్న అభిప్రాయం నుంచి దూరం చేయాలన్న ఆలోచనతో కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ రంగంలో వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది. అందులో భాగంగానే వందేళ్ల ఉస్మానియా ఆసుపత్రికి 30 ఎకరాల స్థలం కేటాయించి 3 వేల కోట్లతో కొత్త ఆసుపత్రి నిర్మిస్తున్నాం. నిమ్స్‌లో మరో 2 వేల పడకల విభాగం ప్రారంభించబోతున్నాం. అలాగే వరంగల్, అల్వాల్, ఎల్‌బీ నగర్, సనత్‌నగర్ తదితర ప్రాంతాల్లో కార్పొరేట్‌కు దీటుగా రాష్ట్రంలో 7 వేల పడకలతో ఆసుపత్రులను వచ్చే డిసెంబర్ 9 నాటికి అందుబాటులోకి తేవాలని నిర్దేశించాం. పెరిగిన వైద్య ఖర్చులను దృష్టిలో పెట్టుకుని అధికారం చేపట్టగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 2 లక్షల నుంచి 10 లక్షలకు పెంచాం. దాంతో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఇప్పటివరకు 14 వందల కోట్లు ఖర్చు చేశాం. నిరుపేదలకు వీలైనంత వరకు విద్య, వైద్యం అందించాలన్న ఆలోచనతో ఆ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. బడ్జెట్‌లో వైద్య రంగానికి 11,500 కోట్లు, విద్యకు 21 వేల కోట్లు కేటాయించాం. రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాల్లో కోటి మంది సభ్యులను చేర్పించడమే కాకుండా వారందరి హెల్త్ ప్రొఫైల్ తయారు చేయాలన్నది మా లక్ష్యం. వారందరికీ వారివారి హెల్త్ ప్రొఫైల్స్‌తో ఒక యూనిక్ ఐడీ నంబర్‌తో కార్డులను జారీ చేయాలి. మహిళలు ఎక్కువగా క్యాన్సర్ బారిన పడుతున్నారు. అందుకే నివారణ చర్యల్లో భాగంగా హెల్త్ ప్రొఫైల్స్ తయారు చేయాలన్న ఆలోచన చేశాం. రాబోయే వంద సంవత్సరాలు లక్ష్యంగా తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌లో ఒక చాప్టర్ ఆరోగ్య రంగం. అందుకోసం డాక్టర్ నాగేశ్వర రెడ్డి గారి భాగస్వామ్యం కావాలి. క్యాన్సర్ చికిత్సకు సంబంధించి ఇటీవలే ప్రఖ్యాత ఆంకాలజిస్ట్ డాక్టర్ నోరి దత్తాత్రేయుడు గారిని రాష్ట్ర ప్రభుత్వం సలహాదారుగా నియమించింది. హైదరాబాద్ నగర ప్రజలకు రెండో అతిపెద్ద ఆసుపత్రిని అందుబాటులోకి తెచ్చినందుకు డాక్టర్ నాగేశ్వరరెడ్డి గారికి అభినందనలు. ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 65 దేశాల నుంచి చికిత్స కోసం ఏఐజీ ఆసుపత్రికి వస్తున్నారంటే అది రాష్ట్రానికి గర్వకారణం. ఏఐజీ ఆసుపత్రి రూపొందించిన జననీ మిత్ర యాప్ వినియోగానికి సంబంధించి అధికారులను పంపించి అధ్యయనం చేయమని చెబుతాం. ప్రస్తుతం నర్సింగ్ ప్రొఫెషన్ కు జపాన్ దేశంలో మంచి డిమాండ్ ఉంది.

## నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి

ఇక ముందు మనం మళ్లీ మళ్లీ కలుస్తాం. ఇది మనం మమేకం కావడంలో తొలి అడుగు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి"రాజకీయాల్లో ఎదుగుదలకు యువజన విభాగంలో పదవి కీలకం.. అది తొలి అడుగు.. ఎమ్మెల్యే కావాలన్నదే ఆ పదవుల్లో ఉన్న వారి లక్ష్యం కావాలి...' అని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం ప్రతినిధులకు పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. నిత్యం ప్రజలతో మమేకం కావడం.. ప్రతి ఒక్కరినీ చిరునవ్వుతో పలకరించడం.. ప్రజలకు కష్టం వచ్చినప్పుడు అండగా నిలిచి వారితో కలిసి పోరాడడం.. ఈ మూడు లక్షణాలను పార్టీలో ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని, అప్పుడే రాజకీయాల్లో నిలబడి ఎదుగుతారని సూచించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే రాజకీయాల్లో ఎదుగుదలకు మంచి అవకాశం ఉంటుందని.. అందుకే చొరవ చూపి వెంటనే కార్యాచరణ మొదలు పెట్టాలని దిశానిర్దేశం చేశారు.'ఎదగడం మీ చేతుల్లో ఉంది. మిమ్మల్ని పెంచడం నా చేతుల్లో ఉంది. అయితే మీరు ఆ మూడు లక్షణాలను పెంపొందించుకోవాలి. ఎప్పటికప్పుడు దాన్ని బేరీజు వేసుకోవాలి. ఆరు నెలల్లో మీరు అది సాధించాలి. మీరు పిలుపునిస్తే కనీసం 2 వేల మంది కదిలి రావాలి..' అని సూచించారు. మంగళవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్ అధ్యక్షతన పార్టీ యువజన విభాగం ప్రతినిధుల సమావేశం జరిగింది. పార్టీ యువజన విభాగం రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గాల అధ్యక్షులతో పాటు సీనియర్ నేతలు హాజరయ్యారు.రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు, జరుగుతున్న పరిణామాలను వివరిస్తూ పార్టీని మరింతగా బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై యువజన విభాగం ప్రతినిధులకు వైఎస్ జగన్ దిశానిర్దేశం చేశారు. సమావేశంలో పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు జక్కంపూడి రాజా, వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో వైఎస్ జగన్ ఏమన్నారంటే..

ప్రతిపక్షంలో ఉన్నప్పుడే నాయకుడిగా ఎదిగేందుకు అవకాశం..

పార్టీలో క్రియాశీలకంగా నిర్మాణ కార్యక్రమం సాగుతోంది. ప్రతిపక్షంగా ఎప్పటికప్పుడు ఈ ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తూ, వారు హామీలు ఎగ్గొట్టే విధానాన్ని ఎండగడుతూ.. ఈ సర్కారును నిద్ర లేపుతున్నాం. ఇందులో చాలా క్రియాశీలకంగా ఉన్నాం. అయితే ఇంకా ఎదగాలి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే మీరు నాయకుడి దృష్టిలో పడతారు. అధికారంలో ఉన్నప్పుడు పాలకులకు పదవుల పంపకంపైనే ఎక్కువ దృష్టి ఉంటుంది. కాబట్టి నాయకులపై దృష్టి అందరిపై అంతగా ఉండదు. ఎవరైనా నాయకుడిగా ఎదగాలంటే ప్రతిపక్షంలో ఉన్నప్పుడే అది సాధ్యం. మన పార్టీ నుంచి ఎన్నికైన వారిలో చాలా మంది కొత్తవారే.

మూడు లక్షణాలు అలవర్చుకోవాలి..

ప్రతిపక్షంలో ఉన్నప్పుడే రాజకీయంగా ఎదుగుతారు. అయితే అందుకు కొన్ని లక్షణాలు అలవర్చుకోవాలి. ఒకటి.. నిత్యం ప్రజలతో మమేకం కావాలి. ఎప్పుడూ వారికి అందుబాటులో ఉండాలి. చిక్కటి చిరునవ్వుతో చక్కగా పలకరించాలి. అందరితోనూ అలాగే వ్యవహరించాలి. ఇంకా ప్రజలకు కష్టం వచ్చినప్పుడు వారితో కలిసి పోరాడాలి. ప్రజల తరపున నిలబడాలి. వారికి తోడుగా ఉండాలి. ఈ మూడు చేయగలిగితే ఎవరైనా నాయకుడిగా ఎదుగుతారు.

అదే మీ లక్ష్యం కావాలి..

నియోజకవర్గ స్థాయి ఇన్‌ఛార్జ్‌లకు చెబుతున్నా. ఈరోజు నుంచి మీరు పని మొదలు పెట్టండి. మీరు పిలుపునిస్తే కనీసం 2 వేల మంది రావాలి. ఇది నియోజకవర్గం ఇన్‌ఛార్జ్‌లకు ఇస్తున్న టార్గెట్. అలా లేకపోతే ఆ దిశగా కృషి చేయాలి. నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడిగా ఇది మీ తొలి అడుగు. మీ చివరి అడుగు కనీసం ఎమ్మెల్యే కావడం. ఎదగడం మీ చేతుల్లోనే ఉంది. మిమ్మల్ని పెంచడం నా చేతుల్లో ఉంది. కానీ మీరు పై మూడు గుణాలు పెంపొందించుకోవాలి. ఎప్పటికప్పుడు దాన్ని బేరీజు వేసుకోవాలి. ఆరు నెలల్లో దాన్ని సాధించాలి.

కార్యాచరణ ఇలా ఉండాలి..

దీనికి తగ్గట్టుగానే గ్రామ, మండల, మున్సిపాలిటీ, వార్డు కమిటీలు ఏర్పాటు కావాలి. వాటిలో సమర్థులను నియమించండి. ఎదగడానికి సిద్ధంగా ఉన్నవారిని పార్టీలోకి తీసుకురండి. అసంఘటితంగా ఉన్నవారిని సంఘటితం చేయాలి. అలా మీరు పక్కా ప్రణాళికతో పని చేస్తే, చొరవ చూపితే, కృషి చేస్తే రాజకీయంగా బాగా ఎదుగుతారు. అప్పుడు మీరు ఒక్క పిలుపునిస్తే జనం కదిలి వస్తారు. ఇక పార్టీ జిల్లా అధ్యక్షులు, యువజన విభాగం అధ్యక్షుడిగా మీరు పిలుపునిస్తే కనీసం 5 వేల మంది రావాలి. ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోతే వెంటనే కమిటీల మీద దృష్టి పెట్టండి.వాటిని ఏర్పాటు చేయండి. వాటి పనితీరు ఎప్పటికప్పుడు బేరీజు వేయండి.

# ప్రజల ఆయుష్షు 85 ఏళ్లకు పెరగాలి

ఆయుష్షను ప్రస్తుతం ఉన్న 71ఏళ్ల నుంచి 85ఏళ్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ అన్నారు. ప్రసవకాల మాతృ మరణాలను 45 నుంచి ఐదుకు, శిశు మరణాలను 24 నుంచి రెండుకు తగ్గించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మంగళవారం విజయవాడలోని ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని, ప్రసంగించారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతికి, ప్రజల ఆరోగ్యానికి అవినాభావ సంబంధం ఉందని చెప్పారు. ప్రజారోగ్య పరిరక్షణకు నిరంతరం శ్రమించే వైద్యులను అందరూ గౌరవించాలని కోరారు. ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో వైద్యుల పాత్ర కీలకమని, ఈ దిశగా ప్రజాసేవ పట్ల చిత్తశుద్ధి, అంకితభావంతో పని చేస్తున్న వైద్యులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. రోగుల ప్రాణాలు కాపాడేందుకు ఆఖరి క్షణం వరకు శ్రమించే వైద్యులపై దాడులు, జులుం చేయడం సరికాదన్నారు. చికిత్సలో నిర్లక్ష్యం జరిగిందని భావిస్తే ప్రభుత్వం, ఆస్పత్రి యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. ప్రభుత్వాస్పత్రుల్లో వైద్య సిబ్బం ది పనితీరుపై నిఘా పెంచామని, ప్రజారోగ్యం విషయంలో నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గత ప్రభుత్వ నిర్వాకంతో గాడితప్పిన ప్రజారోగ్య రంగాన్ని కూటమి ప్రభుత్వం మొదటి ఏడాది పాలనలో తిరిగి పట్టాలెక్కించిందని వివరించారు. 'జాతీయ వైద్యుల దినోత్సవం' సందర్భంగా వివిధ విభాగాల్లో విశిష్ట సేవలు అందించిన పది మంది వైద్యులను మంత్రి సత్కరించారు. ప్రముఖ న్యూరాలజిస్టు డాక్టర్ పద్మశ్రీవాత్సవ, డీఎంఈ, ప్రముఖ శస్త్రచికిత్స వైద్య నిపుణుడు డాక్టర్ నరసింహంకు ఉత్తమ వైద్యులుగా అవార్డులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఏపీఎంసీ చైర్మన్ శ్రీహరిరావు, ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ వీసీ పి.చంద్రశేఖర్, రిజిస్ట్రార్ రాధిక రెడ్డి, అధికారులు పాల్గొన్నారు. హెల్త్ కార్డులు రూపొందించాలని డిప్యూటీ సీఎం సూచించారు.జిల్లా కలెక్టర్లు, జిల్లా మెడికల్ అండ్ హెల్త్ అధికారులను సమన్వయం చేసుకొని హెల్త్ కార్డు లు రూపొందించే కార్యక్రమం వేయంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. విద్యార్థులకు ఏదైనా అనారోగ్యం ఏర్పడితే ఆన్లైన్ ద్వారా ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు కార్పొరేట్ ఆసుపత్రులు సంసిద్ధంగా ఉన్నాయని వారి సేలను వినియోగించుకోవాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. మంగళవారం ప్రజాభవన్?లో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏ అధికారి, ఏ రోజు పర్యటించారు.. వారు పరిశీలించిన అంశాలపై ఎప్పటికప్పుడు నివేదికలు రూపొందించాలని డిప్యూటీ సీఎం సూచించారు.సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో అధికారుల పర్యటన, సమీక్షపై పకడ్బందీ విజిట్?క్యాలెండర్ రూపొందించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సంక్షేమ శాఖల అధికారులను ఆదేశించారు. ఈ పర్యటన కార్యక్రమం నిరంతరం సాగాలని, మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలను సైతం పర్యటనకు ఆహ్వానించాలని అధికారులకు సూచించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పెంచిన 40 శాతం డైట్, 200శాతం కాస్మోటిక్ ఛార్జీలను పెంచి, డాక్టర్ల సూచన మేరకు పకడ్బందీ మెనూ ఖరారు చేశామన్నారు.ఈమెనూ అన్ని సంక్షేమ హాస్టల్లో, గురుకులాల్లో ప్రముఖంగా కనిపించేలా బ్యానర్లు ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. వసతి గృహాల అద్దె భవనాల్లో వసతులు ఎలా? ఉన్నాయి, భవనాలు, యజమానుల వివరాలతో ఒక నివేదిక రూపొందించాలని డిప్యూటీ సీఎం సూచించారు. అన్ని వసతి గృహాల్లో దోమ తెరలు ఏర్పాటు చేయాలి, రన్నింగ్ వాటర్ సప్లై లో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని తెలిపారు.రెసిడెన్షియల్ పాఠశాలల భవనాలన్నిటి పైన సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసి విద్యుత్ అవసరాలు తీర్చుకునేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులకు తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ అమలు తీరు, సొసైటీల వారీగా సెంటర్ ఆఫ్ ఎక్స్?లెన్స్?ప్రగతిపై సమావేశంలో సమీక్షించారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా , ఎస్సీ గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణి, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ క్షితిజ, మైనార్టీ వెల్ఫేర్ కమిషనర్ షఫీ, బీసీ గురుకుల సెక్రటరీ సైదులు, ఎస్టీ గురుకుల సెక్రటరీ సీతాలక్ష్మి, ట్రైబల్ వెల్ఫేర్ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్‌కార్డులు సిద్ధం చేయాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు, జిల్లా మెడికల్, హెల్త్ అధికారులను సమన్వయం చేసుకొని హెల్త్‌కార్డులను వేగంగా సిద్ధం చేయాలని సూచించారు.

## 'పెట్టుబడులు తెచ్చిందేమో జగన్.. ప్రచారమేమో చంద్రబాబుది'

ఇలాంటి కట్టుకథలే చెప్పుకుంటూ ఉంటారని మండిపడ్డారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి మాట్లాడిన పోతిన మహేష్.. కోటి ఉద్యోగాలు అంటూ 1999లో చెప్పి కనీసం లక్ష ఉద్యోగాలు కూడా ఇవ్వలేదనే విషయాన్ని పోతిన మహేష్ గుర్తు చేశారు. ' 2014లో కూడా 25 లక్షల ఉద్యోగాలు, పది లక్షల కోట్ల పెట్టుబడులు తెస్తానని కథలు వినిపించారు. 2024లో కూడా 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి అంటూ మళ్ళీ మోసం చేశారు. ఇలా ప్రతిసారీ దారుణమైన అబద్దాలు చెప్పి జనాన్ని వంచిస్తూనే ఉన్నారు. కోటి యాభై లక్షల మంది నిరుద్యోగులు రాష్ట్రంలో ఉన్నట్టు చంద్రబాబుకు చెందిన ఎల్లోమీడియానే చెప్పింది. మరి ఎంతమందికి ఉద్యోగాలు కల్పించారు?, ప్రపంచంలో ట్రెండింగులో ఉన్న నాలుగు పదాలను పట్టుకుని అది తానే చేశానంటూ భజన చేయించుకోవటం చంద్రబాబుకు అలవాటు. చంద్రబాబు చెప్పే మాటలు హంబక్కేనని ప్రజలు గుర్తించాలి. జగన్ తెచ్చిన పరిశ్రమలను కూడా తానే తెచ్చినట్టు నిస్సిగ్గుగా చెప్పుకుంటున్నారు. ఎన్టీపీసీ లక్షా పదివేల కోట్ల విలువైన ఎంఓయూని జగన్ ప్రభుత్వంలో చేసుకుంది. అన్ని అనుమతులు, భూకేటాయింపులన్నీ జగనే చేశారు. కానీ చంద్రబాబు చేసినట్టు భజన చేసుకుంటున్నారుఇలా అనేక ప్రాజెక్టులను జగన్ తెస్తే చంద్రబాబు తన ఖాతాలో వేసుకుంటున్నారు. పెట్టుబడులు తెచ్చేది జగన్, ప్రచారం చేసుకునేది చంద్రబాబు. కూటమి నేతల బెదిరింపులు, దాడులకు పారిశ్రామిక వేత్తలు పారిపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అసలు ఎవరైనా పెట్టుబడులు పెట్టటానికి వస్తారా?, బాలాజీగోవిందప్ప లాంటి పెద్దపెద్ద పారిశ్రామిక వేత్తలను అరెస్టులు చేసి జైల్లో పెడితే ఇక ఎవరు పెట్టుబడులు పెడతారు?, జిందాల్ కూడా చంద్రబాబు ప్రభుత్వ వేధింపులు తట్టుకోలేక మహారాష్ట్రకు పారిపోయారు. తాడిపత్రిలో ఆదినారాయణరెడ్డి అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీపై దాడి చేయించారు. పల్నాడులో టీడీపీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సిమెంట్ ఫ్యాక్టరీలపై దాడి చేయించారు. శ్రీకాకుళం, శ్రీకాళహస్తిలలో అక్కడి ఎమ్మెల్యేలు కమిషన్ల కోసం వేధించలేదా?, మైహోం వారి సిమెంట్ ఫ్యాక్టరీపై వేధింపులకు పాల్పడలేదా?, కృష్ణపట్నం పోర్టు నుండి కమీషన్లు ఇవ్వలేదని సోమిరెడ్డి దాడి చేశారు. కమీషన్లు ఇవ్వకపోతే ఎమ్మెల్యేలు సీజ్ ద ఫ్యాక్టరీ అంటున్నారు.

## గుంటూరులో గౌడ ఆత్మీయ సమావేశం విజయవంతంగా చేసిన గౌడ్ లకు గౌడ్ పెద్దలకు కృతజ్ఞతలు



**(నేటి శుభోదయ):** నా గౌడ కుటుంబ సభ్యులందరికీ నమస్కారం. నిన్న అనగా 29- 6- 2025 తేదీ ఆదివారం గుంటూరు నగరం పామర్తి ఫంక్షన్ హాల్ లో జరిగిన గౌడ ఆత్మీయ సమావేశం. ఇందులో రాష్ట్రంలో గల 16 జిల్లాల నుండి గౌడ ,శెట్టిబలిజ, ఈడిగ, శ్రీశైన, యాత సోదరులు 138 మంది హాజరై ఈ సభను దిగ్విజయం చేసినందుకు వారికి పేరుపేరునా కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నాము. తెలియజేసిన వారు చలపాటి. వెంకటేశ్వరరావు గౌడ్, ఈడే అశోక్ కుమార్ గౌడ్, పోసిన చెంచు రామారావు గౌడ్, వీరంకి రామచంద్రరావు గౌడ్

## గుంటూరులో ట్రాఫిక్ డ్రైవ్ నిర్వహించిన ట్రాఫిక్ ఎస్ ఐ కే.మదన్మోహన్







( నేటి శుభోదయ బ్యూరో వంశి గుంటూరు/ కృష్ణ /ప్రకాశం ): గుంటూరులో నిత్యం రద్దీగా ఉండే రైల్వే స్టేషన్ మరియు ప్రభుత్వ గవర్నమెంటు హాస్పిటల్ రోడ్లో విపరీతమైన ఆటో స్టాండ్లు నడిరోడ్డు లో వాహనాలకు అడ్డంగా ఉన్నటువంటి వాహనాలను క్లియర్ చేయడంలో గుంటూరు ట్రాఫిక్ డిఎస్పి ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ట్రాఫిక్ ఎస్సై కి మదన్మోహన్ పలు వాహనములు చెక్ చేయడం జరిగినది. యువతకు డ్రైవింగ్తో పాటు పాలు అంశాలలో జాగ్రత్తలు చెప్పడమే కాకుండా టూ విల్లర్ వెహికల్స్ కి ఉండవలసిన నెంబర్ ప్లేట్స్ విధానం మరియు జాగ్రత్తలు వివరించి సరి చేసుకోవాలని యువతను హెచ్చరించడం జరిగినది.

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు

### అత్యవసరమైతే డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలు పొందండి.

### ఎస్పీ రోహిత్ రాజు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూలై 02,( నేటి శుభోదయ): ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన జిల్లాలోని నదులు, వాగులు, వంకలు, చెరువులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నది.కావున కాలి నడకన మరియు వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. సెల్ఫీల కోసం ఉధృతం గా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు మరియు చెరువులు,వాగులు,నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేసారు. వరదల్లో చిక్కుకుని ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి జిల్లా పోలీస్ శాఖ తరపున 24ఐ7 అందుబాటులో ఉండే విధంగా డిడిఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచడం జరిగిందని తెలిపారు.ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు. ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## అమరావతి ల్యాండ్ పూలింగ్ స్కీం

### - విధివిధానాలు జారీ చేసిన ప్రభుత్వం



(నేటి శుభోదయ బ్యూరో వంశీ ): రాజధాని మలివిడత భూసమీకరణ నిబంధనలు విడుదల - ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత భూసమీకరణ నిబంధనలు-2025గా ప్రభుత్వ ఉత్తర్వులు రాజధాని అమరావతికి అనుబంధంగా విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు, రైల్వే లైన్లు వంటి కీలకమైన మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ మేరకు సీఆర్డీఏ పరిధిలో రాబోయే రోజుల్లో చేయబోయే భూసమీకరణకు సంబంధించిన నిబంధనల్ని సర్కార్ విడుదల చేసింది. ఇందులో భాగంగా 217 చదరపుకిలోమీటర్ల పరిధిలోని రాజధానికి మినహా, మిగతా సీఆర్?డీఏ ప్రాంతం మొత్తానికి వర్తిస్తాయి. 2014లో ప్రకటించిన భూసమీకరణ నిబంధనల్నే దాదాపుగా సీఆర్?డీఏ ప్రాంతానికీ వర్తింపజేస్తున్నారు. 28 గ్రామాల ప్రజలకు అమలు చేసిన ప్యాకేజీనే భవిష్యత్?లో భూసమీకరణలో భూములిచ్చే రైతులకూ దాదాపుగా వర్తింపజేయబోతున్నారు. పట్టా భూములకు మెట్ట భూములైతే అభివృద్ధి చేసిన లేఅవుట్లో ప్రతి ఎకరానికి 1000 గజాల నివాస, 250 చదరపు గజాల వాణిజ్య ప్లాట్ చొప్పున ఇస్తారు. జరీబు భూములకు ప్రతి ఎకరానికి 1000 చదరపు గజాల రెసిడెన్షియల్, 450 చదరపు గజాల కమర్షియల్ స్థలాలు ఇవ్వనున్నారు.

## నిమ్మ వాగుపై బ్రిడ్జిని నిర్మించాలి....

### జన్నారం, ఆరికాయలపాడు, ప్రాంత ప్రజలకు సౌకర్యం కల్పించాలి....

### ప్రభుత్వానికి డిమాండ్ చేసిన సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం



రాథోడ్,**(నేటి శుభోదయ):** ఏన్కూరు, కొణిజర్ల :- మండల పరిధిలోనీ జన్నారం, ఆరికాయలపాడు గ్రామాల మధ్య ప్రవహిస్తున్న నిమ్మ వాగు పై బ్రిడ్జి లేకపోవడం వల్ల వర్షాకాలంలో ప్రజలు రైతులు తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్నారని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసి బ్రిడ్జి నిర్మించాలని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు, వాగు ఇరువైపులా ఏన్కూరు కొణిజర్ల రైతుల వ్యవసాయ భూములు తో పాటు జన్నారం, ఆరికాయలపాడు, గద్దలగూడెం, శ్రీనివాస్ నగర్, ఉప్పల చెలక, విక్రమ్ నగర్ తో పాటు రఘునాథపాలెం మండలం వెళ్ళటానికి వర్షాకాలంలో వాగు నిండుగా ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోతున్నాయని, గత అనేక సంవత్సరాలు నుండి ప్రభుత్వ అధికారులకు ప్రజాప్రతినిధులు విన్నవించిన ఇప్పటివరకు స్పందించకపోవడం బాధాకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బ్రిడ్జి మంజూరు చేయాలని, ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధులు బ్రిడ్జి మంజూరు కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సకాలంలో స్పందించకపోతే ప్రజలను సమీకరించి బ్రిడ్జి సాధన కోసం ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని, బ్రిడ్జి సాధనలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

## దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్

# డాక్టర్లే దేవుళ్ళు

**(నేటి శుభోదయ):** 2 పల్నాడు జిల్లా దుర్గి: 01- 07- 2025 మంగళవారం జాతీయ డాక్టర్ల దినోత్సవం సందర్భంగా బుధవారం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణంలోని పద్మావతి నర్సింగ్ హెూమ్ డాక్టర్ నరసింహామూర్తి హాస్పిటల్ నందు దళిత





బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ ఆధ్వర్యంలో డాక్టర్లను ఘనంగా స సన్మానించటం జరిగింది. ఈ సందర్భంగా దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉత్తమ సేవా అవార్డు గ్రహీత కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ మనకు ప్రాణాలు పోసిన అమ్మానాన్నలు దేవుళ్ళు అయితే ఆ ప్రాణాలు కాపాడటానికి పోరాడే డాక్టర్లు కూడా దేవుళ్లే అని నిస్వార్థంగా పేదలకు వైద్య సేవలు అందిస్తున్న పద్మావతి నర్సింగ్ హెూమ్ డాక్టర్స్ సేవలు అభినందనీయమని అన్నారు. ప్రసాద్ మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలో మాచర్ల కేంద్రంగా మారుముల ప్రాంతాల నుండి పేద ప్రజలకు, రోగులకు మెరుగైన సేవలు అందించి ప్రజలు మన్ననలు పొంది మంచి డాక్టర్ గా పేరు





ప్రఖ్యాతలు పొందిన వ్యక్తి డాక్టర్ నరసింహామూర్తి అని వారి తనయులుగా కోడలుగా డాక్టర్ రమణమూర్తి డాక్టర్ జయప్రకాష్ డాక్టర్ విజయ కుమారి నిస్వార్థంగా నాడు ప్రభుత్వ డాక్టర్లుగా అందించిన సేవలు ఎనలేనివని ,నేడు పేద ప్రజలకు వైద్యసేవలు అందించడంలో వారి కృషి ఆనందనీయమని గతంలో వారు అందించిన సేవలకు గాను ఉత్తమ డాక్టర్లుగా ప్రశంస పత్రములు అందుకున్న ఘనత వారికే దక్కుతుందని గైనకాలజిస్ట్ గా రేడియాలజీగా డాక్టర్ విజయ కుమారి ఈ పల్నాడు ప్రాంతం మహిళలకు ఒక వరం అని భగవంతుడు డాక్టర్స్ అందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారూ దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షుడు పేరుపోగు జార్జి మాట్లాడుతూ డాక్టర్ నరసింహామూర్తి తనయులు,కోడలు డాక్టర్ రమణమూర్తి డాక్టర్ జయప్రకాష్ డాక్టర్ విజయ్ కుమారి లను డాక్టర్ల దినోత్సవ సందర్భంగా సన్మానించడం గర్వంగా ఉందన్నారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు జాతీయ అధ్యక్షులు గురజాల అప్పారావు మాట్లాడుతూ మాచర్ల పట్టణంలో



డాక్టర్ నరసింహామూర్తి తనయులుగా ,కోడలుగా వైద్య పరంగా మంచి సేవలు అందించి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చారని డాక్టర్ సి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం పద్మావతి నరసింహాంలోనీ డాక్టర్ డాక్టర్ జయప్రకాష్ డాక్టర్ విజయ కుమారులను చాలావాను పూలదండలతో వాబొకే అందజేస్తూ ఘనంగా సన్ మానం అభినందనలు తెలియజేస్తూ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు డాక్టర్ రమణమూర్తి మాట్లాడుతూ మా జీవితం ప్రజాసేవకే అంకితమని మా తండ్రి గారికి ఇచ్చిన మాట కోసం ఈలాంటి సేవలు అందించడం గర్వంగా ఉందన్నారు. డాక్టర్ జయప్రకాష్ డాక్టర్ విజయ కుమారి మాట్లాడుతూ డాక్టర్స్ డే సందర్భంగా మమ్ములను మా సేవలను గుర్తించి మమ్ములను సన్మానించిన దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి,శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు గురజాల అప్పారావు ,టిడిపి ఎస్సీ నాయకులు అల్లి అచ్చయ్య లకు కృతజ్ఞతలు తెలియజేశారు

## అధికారుల నిర్లక్ష్యంతో ప్రైవేట్ విద్యాసంస్థలలో పుస్తకాల దందా

### ప్రైవేట్ విద్యా సంస్థల్లో విద్యాహక్కు చట్టాన్ని అమలుపరచాలి

### ఎస్ఎఫ్ఐ యాచారం మండల కార్యదర్శి కంబాలపల్లి విప్లవ్ కుమార్




ఇబ్రహీంపట్నం జూలై 2 (నేటి శుభోదయ): యాచారం మండల కేంద్రంలో ఉన్న పుడమి స్కూల్ పుస్తకాల దందను అరికట్టాలని స్కూలు ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ యాచారం మండలం కార్యదర్శి కంబాలపల్లి విప్లవ్ కుమార్ మాట్లాడుతూ పూడమి స్కూల్లో నిబంధనలు విరుద్ధంగా నోట్ పుస్తకాలు,టెక్స్ట్ బుక్స్, యూనిఫాంలు పాఠశాలల్లోనే బైరుగతంగా విక్రయిస్తున్నారని అన్నారు. తల్లిదండ్రుల నుండి ఎమ్మార్పీ రేటు కంటే ఎక్కువ రేటుకు అమ్ముతూ విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు మోసం చేస్తున్నారు అని అన్నారు. యాచారం ఎంఈఓ పాండురంగారెడ్డి సార్ కి సమాచారం ఇచ్చిన రాకుండా నిర్లక్ష్యం చేశారు. ప్రవేట్ పాఠశాలలో ఇష్టాసారంగా విద్యార్థుల దగ్గర అధిక ఫీజులు వసూలు చేస్తూ మరోవైపు పుస్తకాల దంద వ్యాపారం చేస్తున్నారు అన్నారు. పలుసార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయిన చూసి చూడనట్లు నిమ్మకు నిరెట్టినట్లుగా వివరిస్తున్నారు లిఇక్కడున్న విద్య అధికారి సరైన పద్ధతిలో పరిరక్షణ లేదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బుక్స్ అమ్ముతున్న విద్యాసంస్థలపైన చర్యలు తీసుకోవాలి రూల్స్ పాటించని ప్రైవేటు విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలి అన్నారు లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు




## కొణిజేటి రోశయ్య రేపటి తరాలకు ఆదర్శం

### కండె పాండు రంగయ్య ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు,ఆమనగల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్



ఆమనగల్లు,జులై 02(నేటి శుభోదయ): ప్రతీ సంవత్సరం జూలై 4న కొణిజేటి రోశయ్య జయంతిని అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేయడం గర్వించదగ్గ విషయమని ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు కండె పాండు రంగయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఇంకా వారు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ప్రకటించినట్లుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా మరియు తమిళనాడు గవర్నర్ గా విశేష సేవలు అందించిన కొణిజేటి రోశయ్యకి అరుదైన అద్భుతమైన గౌరవాన్ని కల్పించారు.తెలంగాణలో ఇప్పటి నుండి ప్రతీ యేటా అధికారికంగా జూలై 4న రోశయ్య జయంతిని నిర్వహించాలని మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించి తెలంగాణ పర్యాటక సాంస్కృతిక శాఖకు ఈ బాధ్యతలను అప్పగించింది.అన్ని జిల్లా కేంద్రాల్లో ఆయా కలెక్టర్లు పాల్గొని రోశయ్య జయంతిని అధికారికంగా నిర్వహించాలని,నివాళులు అర్పించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.ఇది నిజంగా తెలంగాణలో అరుదైన గౌరవమని కాంగ్రెస్ ప్రభుత్వంలో 16 సార్లు ఆర్థిక శాఖా మంత్రి హెూదాలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత రోశయ్యకే దక్కుతుందని, హైదరాబాద్ లోని ధరమ్ కరమ్ ఏరియాలో రోశయ్య నివాసం ఉన్నారు. అందుకని ఈ ఏరియాలో ఒక వీధికి రోశయ్య పేరు పెట్టాలని తీర్మానించారు.ఆయన ఇంటికి కూత వేటు దూరంలో వున్న నేచర్ క్యూర్ ఆసుపత్రికి రోశయ్య పేరును ప్రభుత్వం ప్రతిపాదించిందన్నారు.లక్డిక పూల్ చౌరస్తాలో రోశయ్య విగ్రహం నెలకొల్పాలని ప్రభుత్వం నిర్ణయించటం హర్షించదగ్గ విషయమన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ ఆర్య వైశ్య కమ్యూనిటీ ముక్త కంఠం తో హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

## తాడేపల్లిలో పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి ని కలుసుకున్న జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు కొమ్ము. చంద్రశేఖర్



**(నేటి శుభోదయ):** 2 జులై పల్నాడు జిల్లా కారంపూడి : మరియు కారంపూడి వైసీపీ నాయకులు తాడేపల్లి ఫార్చున్ గ్రాండ్ హెూటల్ లో జరిగిన పల్నాడు, ఉమ్మడి గుంటూరు జిల్లాల వైఎస్ఆర్సీపీ ముఖ్యనేతల సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశానికి మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమనికి కారంపూడి నుండి తరలివెళ్లిన వైసీపీ ముఖ్యనేతలతో పాటు పల్నాడు జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు కొమ్ము. చంద్రశేఖర్ పిన్నెల్లిని ఈ సందర్భంగా కలుసుకోవడం జరిగింది. ఇటీవల పిన్నెల్లి పై జంట హత్య కేసు నమోదు కావడంతో గత కొద్దీ రోజులుగా పిన్నెల్లి పార్టీ కార్యక్రమలకు నియోజకవర్గనికి దూరంగా ఉంటున్నారు. మంగళవారం హైకోర్ట్ పిన్నెల్లి పై ఎటువంటి చర్యలు చేపట్టవద్దని పోలిసు శాఖకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి తాడేపల్లిలో జరిగిన పార్టీ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# వరదలోస్తున్నాయి...

### ప్రజలుతీవ్రఇబ్బందుల్లో ఉన్నారు...

### జనసేనపార్టీకార్యకర్తలు అభిమానులు సహాయకులుగా నిలవాలి...

### జనసేనపార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ...



వి.ఆర్.పురం,జులై2(నేటి శుభోదయ ప్రతినిధి): వరదలోస్తున్నాయి,ప్రజలు తీవ్రఇబ్బందుల్లో ఉన్నారు, జనసేన పార్టీకార్యకర్తలు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,అభిమానులు ప్రజలకు సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని,జన సేన పార్టీ అధ్యక్షు కార్యదర్శులు, వీరమహిళ ములకాల సాయికృష్ణ, బాగుల అంజన్ రావు, బాగులప్రమీలకార్యకర్తలకు పిలుపు నిచ్చారు. బుధవారం, నేటి శుభోదయ ప్రతినిధితో మాట్లాడుతూఏజెన్సీలోని అన్నీ ప్రాంతాల్లో ఎడతెరిపిలేకుండా భారీగావర్షాలు కురుస్తు న్నాయని,ఎవ్వరికైనా అవసరంవస్తే జనసేన పార్టీకార్యకర్తలు సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో వైద్య సేవలుకోసం ఎవరికైనా అవసరంవస్తే వెంటనే స్పందించాలని,వికలాంగులకు వృద్ధులకు అవసరమైతే అన్నీ విధాలుగా ఆదుకోవాలని కోరారు.ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్,స్ఫూర్తితో పనిచేద్దామని సూచించారు.వరదల సమయంలోవిద్యుత్ సరఫరాలేని గ్రామాల్లో కొవ్వత్తులు ఇద్దామని చెప్పారు.వాగుల్లోకి దిగకుండా చూడాలన్నారు.ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న పాస్టర్ శాట్ల మహేష్ పాణి

### మంగళగిరి ఎయిమ్స్ హాస్పిటల్ లో కిడ్నీ దయాలసిస్ తో చికిత్స పొందుతున్న మహేష్ పాలకు హాస్పటల్ కు వెళ్లి 10000 పెన్షన్ అందజేత

### వాళ్ల తల్లి అయినా చాట్ల సులోచనకు వితంతు పెన్షన్ 4000 అందజేత







**(నేటి శుభోదయ):** పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలో కిడ్నీ దయాలసిస్ వ్యాధితో మంగళగిరి ఏంస్ హాస్పిటల్ చికిత్స పొందుతున్న పాస్టర్ మహేష్ పాణి కు హాస్పిటల్ కి వెళ్లి పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వడం జరిగింది. అలాగే వారి తల్లిగారు చాట్ల సులోచనకు వితంతు పెన్షన్ 4000 రూపాయలు హాస్పిటల్లోకి వెళ్లి ఇవ్వడం జరిగింది మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే చొరవతో వారికి హాస్పటల్ కి వెళ్లి మహిళా పోలీసును కే సరోజాన్ని తీసుకొని తంబు వేయించి పెన్షన్ ఇచ్చి రావడం జరిగింది మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, పంగులూరి పుల్లయ్య ఆధ్వర్యంలో విజయవాడ వెళ్లి హాస్పటల్లో ఉన్న పేషంట్లకు పెన్షన్ ఇచ్చి రావడం జరిగింది మేము హాస్పటల్లో ఉన్నా కూడా మాకు వచ్చి పెన్షన్ అందించినందుకు మన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి గారికి పంగులూరు పుల్లయ్య గారికి ధన్యవాదాలు తెలిపారు

## లక్ష్మీగూడ రాజీవ్ గృహకల్ప సముదాయంలో సమస్యలపై కార్పొరేటర్ పర్యటన



రాజేంద్రనగర్ ప్రతినిధి.2(నేటి శుభోదయ): లక్ష్మీగూడ రాజీవ్ గృహకల్ప పింక్ బిల్డింగ్స్ లో నెలకొన్న సమస్యలన్నిటిని పరిష్కరిస్తానని మైలర్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. స్థానికుల విన్నపం మేరకు అయన డివిజన్ బిజెపి నేతలు,స్థానికులతో కలసి స్థానికంగా నెలకొన్న సమస్యలు తెలుసుకున్నారు. ఎన్నో ఏళ్లుగా సుదీర్ఘంగా ప్రజలకు మంచినీరు అందుబాటులో లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని గ్రహించి, నూతన వాటర్ పైప్ లైన్ కనెక్షన్ మంజూరు చేసి వేయించడం జరిగింది. పైన అపార్ట్మెంట్స్ కి మంచినీరు అందే విధంగా తదితర అంశాల గురించి అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ప్రజలకు మంచినీటి సమస్య పరిష్కరించేంతవరకు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా హౌసింగ్ బోర్డ్ సొసైటీ సంబంధించి ఆఫీసర్లతో చర్చించి మరొకసారి ప్రజలకు పూర్తిస్థాయిలో మంచినీరు అందే విధంగా కృషి చేస్తానని కార్పొరేటర్ తెలియజేయడం జరిగింది. ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకొని ప్రజా సమస్యల పరిష్కరించాలనీ అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ ప్రెసిడెంట్ అడికే జనార్ధన్, తలారి చిన్న, బబ్లూ, మోహన్ రెడ్డి అంజమ్మ, అడికే శివ,, రాజేష్, సచిన్,ఎన్ను శంకర్ రెడ్డి, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అండ్ శివరేజ్ బోర్డ్ డీజీమ్ రేణుక, జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ భాను, బస్తీ వాసులు తదితరులు పాల్గొనడం జరిగింది.



## చీకటి హీరోలు - విద్యుత్ శాఖఉద్యోగులు

వి.ఆర్.పురం,జులై2(నేటి శుభోదయ ప్రతినిధి): నిత్యం ప్రజలతో మమేకమైపనిచేస్తూ చాలీ చాలని జీతాలతో!వానలో తడుస్తూ, ఎలక్ట్రిక్ పోల్స్ఎక్కుతూ! ఒక్కోసెకనూ ప్రాణాల ను పణంగా పెట్టిపనిచేస్తూ ఎన్నో కుటుంబాలకు, వెలుగునిస్తూ వీరుచూపిస్తున్న దృఢ సంకల్పం , నిబద్ధత,అసలైన సేవాభావానికి నిలువెత్తు రూపం,నిదర్శనం. ప్రతిఇంట్లో వెలిగే బల్బువెనుక, విద్యుత్ శాఖఉద్యోగుల అలుపెరగని శ్రమఉంది.అలాంటి సేవాయోధులకి ప్రతీఒక్కరూ కృతజ్ఞతలతో పాటు,గౌరవంకూడా ఇవ్వాలని,కోరుకుందాం.





## తెలంగాణ రాష్ట్రం మున్నూరు కాపు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా బొక్క వేణుగోపాల్ ఎన్నిక

### ప్రత్యేకంగా అభినందించిన పలువురు ప్రముఖ నాయకులు.



శంషాబాద్ ప్రతినిధి.జులై2(నేటి శుభోదయ): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ తెలంగాణ రాష్ట్రంలో కాపు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికయ్యారు. తెలంగాణ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో బొక్క వేణుగోపాల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బొక్క వేణుగోపాల్ ను పలువురు ప్రముఖ నేతలు ఆయనను ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షుడు పుట్టం పురుషోత్తం రావు, రాష్ట్ర కార్యదర్శి పెద్ది పెంటయ్య, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, మాజీ ఎమ్మెల్సీ విహెచ్, హనుమంతరావు ఇంకా అనేక ప్రముఖులు బొక్క వేణుగోపాల్ ను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. అనంతరం వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన బొక్క వేణుగోపాల్ మాట్లాడుతూ త్వరలో మున్నూరు కాపు లందరూ కలిసి సీఎం రేవంత్ రెడ్డిని కల్వనున్నట్లు పేర్కొన్నారు. మున్నూరు కాపులకు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో సమిచిత స్థానం కల్పించాలని కోరనున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపురస్తులకు సముచిత స్థానం ఇచ్చేంతవరకు పోరాడుతామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. తనను రాష్ట్ర మున్నూరు కాపు వర్కింగ్ ప్రెసిడెంట్గా ఎన్నుకున్నందుకుగాను మున్నూరు కాపు ప్రజల అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా మున్నూరుకాపు రస్తులందరికీ అన్ని విధాలుగా అండగా ఉండి ముందుండి పోరాడుతానని ఆయన అన్నారు.





## మణికొండ మున్సిపాలిటీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం బిఆర్ ఎస్ పార్టీ నేతల అలుపెరుగని పోరాటం



మణికొండ ప్రతినిధి.జులై2(నేటి శుభోదయ): మణికొండ మున్సిపాలిటీ ద్వారా ల్యాంకో హిల్స్ మొదలుకొని లక్ష్మీ నగర్, అంజలీ గార్డెన్ వరకు 2022 లో రోడ్డు వేశారు.గత అసెంబ్లీ ఎన్నికల సమయం 2023 లో టీమ్స్ ఫోర్ ప్రాజెక్ట్ వారి స్వలాభం కొరకు మణికొండ మున్సిపాలిటీ ల్యాంకో హిల్స్ దాటిన తరువాత లక్ష్మీ నగర్ మొదలుకొని అంజలీ గార్డెన్ వరకు రహదారి మధ్యలో డ్రైనేజ్ పెద్దలైన్ వేయడం కొరకు వారు రోడ్డును త్రవ్వడం చేసిన నిర్వాకం వలన ప్రజా ధనం దుర్వినియోగం జరిగింది. పై పెచ్చు నాలుగైదు పర్యాయాలు రోడ్డు కృంగి పోవడం ప్రజలు ఇబ్బందుల పాలవడం దరిమిలా మున్సిపాలిటీ అధికారులు అందుకు తగ్గట్టు తూతూ మంత్రంగా నాసిరకంగా మరమ్మత్తులు చేయడం మినహా అందుకు సంబంధించిన టీమ్స్ ఫోర్ ప్రాజెక్ట్ వారి వద్ద నుండి ఎలాంటి నష్ట పరిహారం వసూలు చేయక పోవడం ఘనత వహించిన అప్పటి మున్సిపాలిటీ ప్రజా పరి పాలకుల సభ (కౌన్సిల్) నిర్వాక ఫలితం అని స్థానికులు వాపోయారు.సంఘటితంగా భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు బుధవారం రోజున స్థానిక సమస్యలు తెలుసు కొవడానికి ఆయా ప్రాంతాలలో పర్యటించారు. ఇండ్ల మధ్యలో పర్యా వరణ పరిరక్షణకు విరుద్ధంగా రెడీ మిక్స్ కాంక్రెట్ ప్లాంట్ నడుపుతు అందుకు సంబంధించిన వాహనాలు తిరగడంలో కూడా రోడ్డు ధ్వంస మౌతున్నదని ఇట్టి విషయమై స్థానికులకు భారత రాష్ట్ర సమితి మణికొండ మునిసిపాలిటీ మద్దతుగా ఉంటుందని తెలిపారు. ప్రజా పరిపాలన సమయం ముగిసిన ప్రస్తుత తరుణంలో 60 లక్షల బడ్జెట్ తో రోడ్డును వేయడానికి పూనుకోవడం, ఇందు మూలంగా ప్రజా ధనం దుర్వినియోగం పరచడమని అన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రజల మేలుకోరి చర్యలు తీసుకోవాలని మణికొండ మునిసిపాలిటీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, ముఖ్య కార్యదర్శి గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాధ్ రెడ్డి, అందె లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, యాలల కిరణ్, భానుచందర్, మహమ్మద్ ఆరిఫ్, సుమ నళిని, షేక్ ఆరిఫ్, శ్యామలేట్ రేఖ తదితరులు డిమాండ్ చేస్తున్నారు.



## గ్రూప్2 గ్రూప్3లో జరిగిన అవకతకాలపై చేర్చించేందుకు సబితా రెడ్డిని కలసిన పెద్దపల్లి నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే దాసరి ఉష



రాజేంద్రనగర్ ప్రతినిధి.జులై2(నేటి శుభోదయ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్2 గ్రూప్3 అవకతవకలు జరిగాయని పెద్దపల్లి నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే దాసరి ఉష అన్నారు. ఈమెరకు ఆమె మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి ఆమె తనయుడు ఈ కార్తీక్ రెడ్డిలను కలిశారు.గ్రూప్ 2 మరియు గ్రూప్ 3 మహిళా నియామకాల్లో చోటుచేసుకున్న అవకతవకలపై చర్చించేందుకు వచ్చినట్లు ఉష పేర్కొన్నారు.ఈ సందర్భంగా నియామక ప్రక్రియలో పారదర్శకత లోపించిన అంశాలను మాజీ మంత్రికి వివరించి, మహిళలకు అన్యాయం జరుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మైలర్ దేవ్ పల్లి డివిజన్ పార్టీ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ కురుమ, కొంపల్లి జగదీష్ , యాదగిరి భాస్కర్, మల్లేష్ నేతలు ఇతరులు పాల్గొన్నారు.



## అభినవ అంబేద్కర్,మహాజన నేత "పద్మశ్రీ " మందకృష్ణ మాదిగ గారి ఆదేశాలే మేరకు....

(నేటి శుభోదయ): పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి మండలం, ఒప్పిచర్ల. గ్రామంలో. ఎ. ఈ. ఎల్. సి. చర్చి ఆవరణంలో ఎమ్మార్పీఎస్ పల్నాడు జిల్లా కారంపూడి మండలం ఇంచార్జ్ " కనుమూరి కోటేశ్వరరావు ఎం ఎస్ పి మాదిగ ఎమ్మార్పీఎస్ కారంపూడి మండల అధ్యక్షుడు తాళ్లూరి జీవరత్నం ఆధ్వర్యంలో" గ్రామం లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క సమావేశానికి "ముఖ్యఅతిథిగా " ఎం ఎస్ పి పల్నాడు



జిల్లా అధ్యక్షుడు కనుమూరి కోటేశ్వరరావు మాదిగ ఒప్పిచర్ల గ్రామంలో కమిటీ వేయడం జరిగింది ఎమ్మార్పీఎస్ కారంపూడి మండల అధ్యక్షుడు ముందుగా మాట్లాడుతూ 31 సంవత్సరాల నుంచి ఉద్యమం కోసం అలుపెరగకుండా ఒంటరి పోరాటం చేస్తూ తన జీవితాన్ని మొత్తం ఉద్యమం కోసం దార పోసినటువంటి ఉద్యమకారుడు మందకృష్ణ మాదిగ ఈ 31 సంవత్సరంలో ఉద్యమ చరిత్రలో ఎన్నో బాధలు కష్టాలను అధిగమించుకుంటూ వస్తూ



"రాష్ట్రపతి చేతుల" మీదగా" పద్మశ్రీ అవార్డు" అందుకున్నటువంటి "ఏకైక ఉద్యమకారుడు " మందకృష్ణ మాదిగ అని ఆయన గుర్తు చేయడం జరిగింది. అలాగే మాదిగల చిరకాల కోరిక అయినటువంటి ఎస్సీ వర్గీకరణ కోసం ఎంతో మంది తమ ప్రాణాలను ఉద్యమ పోరాటంలో పోగొట్టుకోవడం జరిగింది. భౌతికంగా వారు మన మధ్య లేకపోయినా వారి ఆశయ సాధన కోసం ప్రతి మాదిగ బిడ్డ పనిచేయాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేస్తూ జులై ఏడో తారీఖున జరిగే ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా చేయాలని ఆయన పిలుపునిచ్చారు.తదుపరి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి ఎం ఎస్ పి పల్నాడు జిల్లా ఇన్చార్జి" కనుమూరి కోటేశ్వరరావు మాదిగ మాట్లాడుతూ గ్రామంలో నూతన యువకులు, విద్యార్థుల కు ఉద్యమ నేపథ్యాన్ని, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి 31 సంవత్సరాల పోరాటలను, సాధించిన ఫలితాలను "పద్మశ్రీ మందకృష్ణ మాదిగ " సిద్ధాంథాలను" ఆలోచనలను జాతి కి మరియు సమాజానికి తెలియ చేసి చైతన్యం చేయడానికై నూతన కమిటీ నిర్మాణలను ఏర్పాటు చేయడం జరిగింది... అదేవిదంగా జూలై 07 న"ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం" ను అత్యంత ఘనంగా పండుగ వాతావరణం లో సమాజం లోని అన్నీ సామాజిక వర్గాల ను కలుపుకొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఎంఎస్పి అధ్యక్షుడు కనుమురి కోటేశ్వరరావు, కారంపూడి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు తాళ్లూరు జీవరత్నం, కారంపూడి మండల ఎం ఎస్ పి అధ్యక్షుడు కడియం మరి దాసు, అధికార ప్రతినిధి కోట



దాసు, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఒప్పిచర్ల నూతన గ్రామ కమిటీ అధ్యక్షుడిగా గుద్దేటి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు కోట బాబు, కార్యదర్శి పల్చూరి రాంబాబు, కార్యదర్శి వన్ రాయనుంత వెంగళరావు, కార్యదర్శి టు కోట దివాకర్ తదితరులు పాల్గొన్నారు ఒప్పిచర్ల గ్రామ పెద్దలు యువకులు పాల్గొనడం జరిగింది.

# కూటమి రాకతో రాష్ట్రం ప్రగతి బాట

### గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఇంటింటికి తిరుగుతూ... ఏడాది పాలనలో ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే

### నియోజకవర్గ వ్యాప్తంగా ప్రాధాన్యత ప్రకారం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి.

### సుపరిపాలనలో తొలి అడుగు' ఇంటింటి ప్రచారంపై నియోజకవర్గ పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే రాము



గుడివాడ జులై 2 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): వైకాపా అయిదేళ్ల పాలనలో అధోగతి పాలైన రాష్ట్రం.. కూటమి పాలనతో తిరిగి ప్రగతి బాట పట్టిందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ పట్టణంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాము బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలతో కలిసి పట్టణంలోని మూడో వార్డులో ఎమ్మెల్యే రాము విస్తృతంగా పర్యటించారు. వార్డులో ఇంటింటికి తిరుగుతూ ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరిస్తూ, ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను ప్రజలకు అందచేశారు. తమ ఇళ్లకు వస్తున్న ఎమ్మెల్యే రాము టిడిపి నేతలకు, వీధి వీధిన మహిళలు, ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు.... నియోజకవర్గ వ్యాప్తంగా నెల రోజులపాటు సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలోనే ప్రజల మన్ననలను చూరగొందని అన్నారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం పింఛన్ల పెంపు, అన్నక్యాంటీన్ల పునరుద్ధరణ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం తదితర పథకాలను అమలు చేసిందన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజలకు ఏమీ చేయలేదన్నారు. ఏడాదికాలంగా నియోజకవర్గంలోని గ్రామాల్లో, వార్డుల్లో డ్రైన్లు, తాగునీటి సమస్యను మెరుగుపర్చేందుకు కృషి చేస్తున్నామన్నారు.ప్రజల నుండి వచ్చిన సమస్యలను ప్రాధాన్యతాక్రమంలో దశల వారీ పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే రాము చెప్పారు. తొలుత టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో నియోజకవర్గంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' ఇంటింటి ప్రచారం నిర్వహణపై పార్టీ నాయకులతో ఎమ్మెల్యే రాము ముఖ్య సమావేశం నిర్వహించి.. దిశా నిర్దేశం చేశారు. ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు చాట్రగడ్డ రవి కుమార్, పొట్లూరి రవి,సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, లింగం ప్రసాద్, చేకూరు జగన్మోహన్రావు, మాజీ కౌన్సిలర్ అడుసుమిల్లి శ్రీనివాసరావు, ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్, పార్టీ నాయకులు పంద్రాజు సాంబయ్య, పోలాసి ఉమ్మయ్య, తెలుగు మహిళా అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి, సిరిపురపు తులసీ రాణి, కొల్లు రమ్య , పలువురు టిడిపి నాయకులు, స్థానిక వార్డు పెద్దలు, తదితరులు ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గుంటూరు ట్రాఫిక్ సిఐ అశోక్ కుమార్ స్పెషల్ డ్రైవ్




నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు /కృష్ణ /ప్రకాశం): ఈరోజు గుంటూరు లోని ఈస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లిమిట్స్ లో సిఐ గారు ఎ .అశోక్ కుమార్ స్కూల్స్ యొక్క ఆటోలు , వ్యాన్లు ,బస్సుల మీద స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఓవర్ లోడ్ ,ఓవర్ స్పీడ్, ఓవర్ టేక్ ,లైసెన్స్ లేకుండ నడుపుతున్న, లేక సరైన డాక్యుమెంట్స్ లేకుండా నడుపుతున్న స్కూల్ వాహనాల పై చలానాలు విధించడం జరిగింది. ఈరోజు నిర్లక్ష్యము గా లేక సరైన పత్రాలు లేకుండా స్కూల్ పిల్లలను తీసుకొని వెళ్తున్న సుమారు పది వాహనాల పై చలానాల విధించి రూ 20 000/బి అపరాధ రుసుము విధించడం జరిగింది. సిఐ గారు మాట్లాడుతూ స్కూల్స్ లేదా కాలేజ్ యొక్క యాజమాన్యం క్రింద నడుపుతున్న వాహనాలకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్స్ సక్రమముగా ఉన్నపుడు మరియు డ్రైవర్ యొక్క లైసెన్స్ , డ్రైవర్ కండిషన్ కోడా చెక్ చేసుకొని అన్ని సక్రమముగా ఉన్నపుడే స్కూల్ పిల్లలను ఎక్కించుకోవడానికి ఆ వాహనాలను, డ్రైవరు లను తీసుకోవాలని తెలియ చేసారు. ఎటువంటి పరిస్థితుల్లో కూడా స్కూల్ వాహనాలలో ఓవర్ లోడ్, ఓవర్ స్పీడ్ ఉండకుండా స్కూల్ యాజమాన్యం జాగ్రత్త వహించాలి, ప్రమాదం జరగకముందే నివారణ చర్యలు పాటించాలి అని తెలియజేసారు. ఎటువంటి పొరపాటు జరిగిన డ్రైవర్ తోపాటు స్కూలు యాజమాన్యం కూడా బాధ్యత వహించాల్సి వస్తుంది అని తెలియ జేశారు. అదేవిధంగా తల్లి దండ్రులు కూడా ఈ విషయాలు తెలుసు కోవలని, వ్యక్తిగతంగా ఏర్పాటు చేసుకున్న ఆటోలకు కూడా పై చెప్పిన విషయాలు పై అవగాహన కలిగి పాటించవలసిన దిగా కోరుతున్నారు.ప్రతిరోజూ స్కూల్ కాలేజ్ వాహనాలపై స్పెషల్ డ్రైవ్ జరుగుతుందని తెలియజేశారు.

## అభ్యుదయ నగర్ కాలనీ లో తడి చెత్త పొడి చెత్త హానికారక చెత్త పై కాలనీ వాసులకు కమిషనర్ శరత్ చంద్ర అవగాహన




బండ్లగూడ ప్రతినిధి.జులై2(నేటి శుభోదయ): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం 100 రోజుల ప్రణాళికలో భాగంగా బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్, డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశముల మేరకు 100 రోజుల ప్రణాళిక "ఒక మార్పు అభివృద్ధికి మలుపు" కార్యక్రమంలో భాగంగా ఉదయం 6.30 నిమిషాలకు బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ పరిధిలో 20వ డివిజన్ లోని అభ్యుదయ నగర్ కాలనీ లో తడి చెత్త పొడి చెత్త,హానికారక చెత్త పై కాలనీ ప్రజలకు కమీషనర్, బి. శరత్ చంద్ర అవగాహన కల్పించారు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. కాళీ మందిర్ జంక్షన్ లో పబ్లిక్ టాయిలెట్స్ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఇట్టి కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్.జీ. యాదయ్య, ఏ.ఈఈ వి. రాజ్ కుమార్, ఐ/సి ఎస్.ఐ జీ. వెంకట్ రెడ్డి, వార్డ్ ఆఫీసర్ బి. మల్లేష్, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, శానిటరీ జవాన్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సత్తెనపల్లిలో గుండెపోటుకు గురై ప్రాణాలు కొల్పోయిన జయవర్ధన్ రెడ్డి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిసిన కుటుంబ సభ్యులు





(నేటి శుభోదయం బ్యూరో వంశి గుంటూరు /కృష్ణ /ప్రకాశం): వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ .జగన్ ను కలిసిన సత్తెనపల్లికి చెందిన పాపసాని వెంకట జయవర్ధన్ రెడ్డి తల్లిదండ్రులు సావిత్రి, భాస్కర్ రెడ్డి, సోదరుడు మణికంఠ రెడ్డి, కుటుంబ సభ్యులు ఇటీవల శ్రీ వైయస్ .జగన్ పల్నాడు జిల్లా రెంటపాళ్ళ పర్యటన సందర్భంగా సత్తెనపల్లిలో గుండెపోటుకు గురై ప్రాణాలు కొల్పోయిన జయవర్ధన్ రెడ్డి జయవర్ధన్ కుటుంబానికి అండగా నిలిచిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, ఇప్పటికే రూ.10 లక్షల ఆర్థిక సాయం అందజేత జయవర్ధన్ కుటుంబానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని శ్రీ వైయస్ జగన్ భరోసా ఈ సందర్భంగా శ్రీ వైయస్ జగన్ను కలిసిన వైఎస్సార్సీపీ సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి

## ఎటువంటి ఒత్తిడిలు లేవు ఐ. ఐ. ఎం. లో బెస్ట్ ఆఫర్ వచ్చింది

### -ఐపీఎస్ అధికారి సిధార్ధ కౌశల్ రాజీనామా..



విజయవాడ, జులై 2 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ): తాను ఐపీఎస్ ఉద్యోగానికి స్వచ్ఛందంగా రాజీనామా చేసినట్లు సిద్దార్థ్ కౌశల్ బుధవారం వెల్లడించారు. తన రాజీనామా లేఖను డీజీపీకి పంపినట్లు ఆయన తెలిపారు. తాను ఐఐఎం (ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్) విద్యార్థినని.. ఈ నేపథ్యంలో తనకు మంచి ఆఫర్ రావడంతో ఈ ఐపిఎస్ ఉద్యోగానికి రాజీనామా చేసినట్లు సిద్దార్థ్ కౌశల్ వివరణ ఇచ్చారు. తాను ఒత్తిళ్ల కారణంగా ఈ ఉద్యోగానికి రాజీనామా చేసినట్లు వస్తున్న వార్తల్లో ఏ మాత్రం వాస్తవం లేదన్నారు. అలా వస్తున్న వార్తలను ఈ సందర్భంగా ఆయన ఖండించారు. కుటుంబ సభ్యులతో చర్చించిన తరువాత ఈ ఉద్యోగానికి రాజీనామా చేయాలని తాను నిర్ణయానికి వచ్చానని కౌశల్ వెల్లడించారు. ఇక ఆంధ్రప్రదేశ్.. తనకు సొంత రాష్ట్రంగా పరిగణిస్తానని ఆయన చెప్పుకొచ్చారు. తనకు సేవ చేసేందుకు అవకాశం ఇచ్చిన ఏపీ ప్రభుత్వానికి, సీనియర్లకు, సహచరులకు ఈ సందర్భంగా సిద్ధార్థ్ కౌశల్ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో సైతం సమాజానికి సేవ చేసేందుకు కృషి చేస్తానని సిద్ధార్థ్ కౌశల్ స్పష్టం చేశారు. ప్రస్తుతం సిద్ధార్థ్ కౌశల్ ఏపీ డీజీపీ కార్యాలయంలో ఎస్పీ (అడ్మిన్)గా విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల ఆయన స్వచ్ఛంద ఉద్యోగ విరమణ (వీఆర్ఎస్) కోసం దరఖాస్తు చేసుకున్నారు. అందులోభాగంగా గత కొద్ది రోజులుగా ఆయన విధులకు సైతం హాజరుకావడం లేదని తెలుస్తోంది. గతంలో ఆయన కృష్ణా, ప్రకాశం, వైఎస్ఆర్ కడప జిల్లా ఎస్పీగా పని చేశారు.

## విజయవాడ సబ్ జైలు నుంచి వల్లభనేని వంశీ విడుదల



విజయవాడ, జులై 2 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ): విజయవాడ సబ్ జైల్ నుంచి వల్లభనేని వంశీ విడుదలయ్యారు 137 రోజులు సబ్‌జైల్‌లో ఉన్న వంశీ. ఫిబ్రవరి 16న హైదరాబాద్‌లో వంశీ అరెస్ట్ అయిన విషయం విధితమే. వంశీపై 11 కేసులు.. అన్ని కేసుల్లోనూ వంశీకి ఊరట లభించింది.

## మహాజన నేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారి ఆదేశాలు మేరకుజులై 7 నా ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం



(నేటి శుభోదయ): గ్రామ గ్రామ నా ఘనంగా నిర్వహించాలనే లక్ష్యం లో భాగంగా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి గ్రామములో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఆదిరాల జకరయ్య మాదిగ అధ్యక్షతన ముఖ్య అతిధిగా ఎం ఎస్ పి ఇన్చార్జి మల్లయ్య మాదిగ, మల్లయ్య మాదిగ, హాజరయ్యారు వెల్దుర్తి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో డప్పులతో స్వాగతం పలికి ఎమ్మార్పీఎస్అధ్యక్షుడు మాట్లాడుతూ గత ముప్పై



సం, రాలుగా మాదిగలకు ఆత్మగౌరవం హక్కులు సాధించడం కోసం తోపాటు సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సమస్యలపై పోరాడి సాధించిన ఘనత ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి మంద కృష్ణ మాదిగ కి దక్కుతుంది అని, జకరయ్య అన్నారు ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ గుండెజబ్బులు పిల్లలకోసం పోరాడితే ఆరోగ్యశ్రీ కార్డు వచ్చింది, దివ్యంగుల పెన్షన్ కోసం పోరాడితే నేడు 6000 నుండి 15000 వరకు



సాధించడం, 200 ఉన్న పెన్షన్ ఉన్న వృద్దులు వితంతువులు నేడు 4000సాధించడం, మహిళల పై జరుగుచున్న దాడులపై పోరాటం చేస్తే ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ను నిర్వీర్యం చేయాలనీ చుస్తే పోరాటం చేసి తిరిగి మరల సాధించడం జరిగింది అని ఇలా అనేక ఉద్యమాలు సమాజంలోని అన్ని వర్గాల సహకారం తో సాధించడం జరిగింది, రాబోయే రోజుల్లో సమాజం కోసం మరిన్ని ఉద్యమాలు నిర్మించాలని అందుకోసం చదువుకున్న విద్యార్థులు యువకులు ఎమ్మార్పీఎస్ భాద్యతలు తీసుకోవాలని కోరారు ఈ సమావేశం లో వెల్దుర్తి మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు ఆదిరాల చక్రయ ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీ వేయడం జరిగింది గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఆదిరాల జ్యోతి బాబు, ఉపాధ్యక్షుడిగా అల్లి ఇమాన్యుల్ మాదిగ , కార్యదర్శి అల్లి గురవయ్య, సహాయక కార్యదర్శి అల్లి వెంకటరావు, అధికార ప్రతినిధి, రాయినంతల శేఖర్ నియమించడం జరిగింది ఈ గ్రామ కమిటీకి. పెద్దలు మాదిగ మహిళలు పాల్గొన్నారు

## జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**డి.కిషన్ జిల్లా కార్యదర్శి, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ -సిఐటియు**



ఇబ్రహీంపట్నం జూలై 2 (నేటి శుభోదయ): తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్స్, అసోసియేషన్ ల జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ పిలుపుమేరకు 2025 జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని సిఐటియు ఆధ్వర్యంలో తుర్కయంజాల్ మున్సిపల్ కార్మికులకు సమ్మె కరపత్రాలు పంచుతూ అనంతరం మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి గారికి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి డి కిషన్ మాట్లాడుతూ శతాబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక త్యాగాలు పోరాటాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలలోని 24 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ లేబర్ కోడ్ లు గనుక అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరం అవుతుందని కార్మికుల సమిష్టి భేరసారాల శక్తి నిర్వీర్యం చేయబడుతుందని ఉద్యోగ భద్రత



ఉపాధి అవకాశాలు కార్మికులు కోల్పోవాల్సి వస్తుందని అంతేకాకుండా కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయబడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు చట్ట వ్యతిరేకమైన 4 లేబర్ కోడ్లను అమలను తక్షణమే రద్దు చేయాలని స్థానిక సంస్థలకు కేటాయించిన మున్సిపాలిటీలను బలోపేతం చేయాలని మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టర్లకు ఔట్సోర్సింగ్ కార్మికుల అందరిని వెంటనే పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలుగా నిర్ణయించాలని మున్సిపాలిటీ శాఖలో వివిధ విభాగాల్లో పని చేస్తున్న వారిని వారు చదువును బట్టి మరియు వృత్తి నైపుణ్యతను గుర్తించి డ్రైవర్లుగా సానిటైజర్లుగా ఇనిస్పెక్టర్లుగా కంప్యూటర్ ఆపరేటర్లుగా మొదటి ప్రాధాన్యత ఇచ్చి ప్రమోషన్లు కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కార్మికులు ఈ మహేష్ ఏ రవి ఎం సుధాకర్ ఎన్ వెంకటేష్ సిహెచ్ అంజయ్య జె సరిత ఎస్ నరేష్ కే మంజుల తదితరులు పాల్గొన్నారు

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు, అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూలై 02, (నేటి శుభోదయ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా నదులు, వాగులు, చెరువులు పొంగిపొర్లే అవకాశం ఉంది. రోడ్లపైకి నీరు చేరే పరిస్థితులు ఏర్పడవచ్చు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, బయటకు రావాల్సి వస్తే అప్రమత్తంగా ఉండాలని, అదేవిధంగా అధికారులు మరియు సిబ్బంది కూడా అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. సెల్ఫీలు తీసుకోవడానికి పొంగిపొర్లుతున్న వాగులు, చెరువులు, నదుల వద్దకు వెళ్లి ప్రమాదాలకు లోనుకావద్దని ఆయన సూచించారు. విపత్కర పరిస్థితులు తలెత్తినప్పుడు ప్రజలు తక్షణమే జిల్లా కలెక్టరేట్‌లో....... లేదా ఆర్డీవో కార్యాలయాల్లో ......ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నంబర్లకు, లేదా తమ మండల తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలకు కాల్ చేసి సమాచారం అందించి సహాయం పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులు, డివిజన్ స్థాయి అధికారులు మరియు అన్ని మండల అధికారులు అప్రమత్తంగా ఉండి, వర్షాల కారణంగా ఏర్పడే పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు అందుబాటు లో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఏర్పడిన సందర్భంలో సంబంధిత రెవెన్యూ, పోలీసు, రోడ్లు, మున్సిపల్ మరియు పంచాయతీ శాఖలతో సమన్వయం చేసుకుని తక్షణమే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం పడుతున్న వర్షాల సందర్భంలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండటాన్ని అలవాటుగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమయంలో వర్షాలకు తీసుకునే ముందు జాగ్రత్తలు, అప్రమత్తత చర్యలు రాబోయే గోదావరి వరదల సమయంలో కూడా ఉపయోగ పడతాయని, ఎప్పుడైనా వచ్చే వరదలకు సకాలంలో స్పందించడానికి అధికారులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండే విధంగా ప్రణాళికాబద్ధంగా పని చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రమాదాలను నివారించడానికి అధికారులు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## కత్తి మీద సాములా మారిన "జర్నలిజం" తప్పుని తప్పు అంటే తప్పుడు కేసులు ఖద్దర్ మాయల ముందు మరుగునపడుతున్న కలం

# కలానికి సంకెళ్ళు

ఖమ్మం, తల్లాడ,(నేటి శుభోదయ): జర్నలిస్ట్ అంటే కలాన్నే గన్నులా మార్చి అక్షరాలనే తూటాలుగా చేసి ఎంతోమంది అక్రమార్కుల ఆగడాలను అంతం చేసే అక్షర సైనికుడు. జర్నలిస్టుల రాతలు రక్తం చూడనీ కత్తి లాంటివి,నేలను చదును చేసే నాగలి వంటివి.జర్నలిస్ట్ రాసే ప్రతి అక్షరం వాస్తవానికి దర్పణం లాంటివి. సూర్యోదయం కంటే ముందే మేల్కొని ఊరూరు తిరుగుతూ సమాచారాన్ని సేకరించి దాన్ని వార్తలా రూపుదిద్ది గల్లి వార్తలు ఢిల్లీకి,ఢిల్లీ వార్తలు గల్లీకి చేర్చిన పర్మినెంట్ లేని కొలువును బాధ్యతగా భావించి, చేసే వృత్తిలో ఎదురయ్యే సత్కారాలు,ఛీత్కారాలను సమానంగా స్వీకరిస్తూ బ్రతుకు పోరులో ప్రతినిత్యం పరువు కోసం పాకులాడుతూ చావలేక,బ్రతకలేక కలమ్మను మాత్రమే నమ్ముకుని బ్రతుకు బండిని నడుపుతూ ముందుకు సాగే వాడే జర్నలిస్ట్. వ్యవస్థలో వ్యక్తుల,సంస్థల వైఫల్యాలను, ప్రజాస్వామ్యం పట్ల బలమైన,సామాజిక బాధ్యతతో కూడి వాస్తవికతను వీలైనంత స్పష్టంగా,కచ్చితంగా ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన సమస్యలను అనునిత్యం అన్వేషిస్తూ నిర్ణయ అధికారాలకు జవాబుదారీగా ఉంచడమే జర్నలిజం.తమ జీవితాలను సైతం ఫణంగా పెడుతూ,ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ జీవనం సాగిస్తున్న జర్నలిస్ట్ జీవితాలు కొన్ని సందర్భాలలో ఖద్దర్,ఖాకీ ల నడుమ నలిగి జీవశ్చవంలా మారుతుంది.నిజాన్ని నిర్భయంగా రాయండి అంటున్న ప్రభుత్వ పెద్దల మాటలు స్టేజిలకే పరిమితమవుతున్నాయి.ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిజం అంటే కత్తి మీద సాములా తయారయింది.ఏ ఒక్క జర్నలిస్ట్ అయినా ధైర్యం చేసి అవినీతి,అక్రమార్కుల ఆగడాలను అడ్డుకోవటానికి తన వంతు బాధ్యతగా వార్తలు రాస్తే,చేయకూడని నేరం ఏదో చేసినట్టు,తిరిగి తప్పుడు కేసులు,దాడులు చేస్తున్నారు.ఇది ఎక్కడి న్యాయం అంటూ పోలీసులను ఆశ్రయించిన ఖద్దర్ నాయకుల మాయమాటలకు ఉన్న విలువ,సాక్షాదారాలతో కలం రాసే రాతలకు గాని,వీడియోలకు గాని లేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది.కొన్ని సందర్భాలలో జర్నలిస్టులు ఏదైనా అవినీతి,అక్రమాలను వెలికి తీసే క్రమంలో లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా వార్తను ప్రచురించేవారు.వార్త ప్రచురితమైన తర్వాత దాన్ని పూర్తిస్థాయిలో చేదించడానికి అధికారులు ప్రయత్నించేవారు.కానీ ప్రస్తుత పరిస్థితుల్లో అధికారుల తీరు ఎలా ఉందంటే తప్పు చేస్తే చేశాడు,మీరు వార్త ఎందుకు రాశారు.ఇకముందు రాయకండి అని చెప్పే స్థితి ఏర్పడిందంటే లా అండ్ ఆర్డర్ పరిస్థితి ఏ విధంగా తయారయిందో అర్థం చేసుకోవచ్చు రాజకీయ మేధావులు అంటున్నారు అంటున్నారు.ఒకవైపు ప్రభుత్వ పెద్దలు జర్నలిస్ట్ లు ఎవరికి భయపడవద్దు,నిజాలు నిర్భయంగా రాయండి అంటారు.మరోవైపు అదే ప్రభుత్వాలలో పనిచేసే అధికారులు మాత్రం అక్రమార్కుల ఆగడాల గురించి వార్తలు రాసి సమస్యలు కొని తెచ్చుకోవడం అవసరమా అని ఎదురు ప్రశ్నిస్తున్నారు.ఎవరైనా ధైర్యం చేసి అవినీతి పరుల ఆగడాల గురించి వార్తలు ప్రచురిస్తే తిరిగి తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారు.ఇలా ఖద్దర్,కాకి ల మధ్యలో కలం చిన్నబోతుంది.ప్రస్తుత ప్రభుత్వ పెద్దలైన ఈ విషయాన్ని గమనించి వ్యవస్థలో అవినీతి అక్రమాలను వెలికి తీసే క్రమంలో జర్నలిస్టులకు కూడా స్వేచ్ఛతో పాటు రక్షణ కల్పించాలని మేధావి వర్గ ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## మీడియా ముసుగులో రెచ్చిపోతే బరాబర్ పదింతలు దాడి చేస్తాం

బ్లీచింగ్ కూడ డబ్బులు ఇవ్వలేని దుస్థితిలో రేవంత్రెడ్డి సర్కార్ ఉంది
మంత్రులంతా దుకాణాలు తెరిచి... కమీషన్లు దండుకుంటున్నారు
కాంగ్రెస్ పై ప్రజలకు పూర్తిగా నమ్మకం పోయింది
బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూధన్




నేలకొండపల్లి,(నేటి శుభోదయ): మీడియా ముసుగు లో ఇష్టం వచ్చినట్లు గా రెచ్చిపోయి వ్యక్తి స్వేచ్ఛ ను హరిస్తే...చూస్తు ఊరుకోమని... బరాబర్ గా పదింతలు దాడి చేస్తామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూధన్' హెచ్చరించారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బుధవారం విలేకర్ల సమావేశం ను నిర్వహించారు. రాష్ట్రంలో కొంత మంది మీడియా ముసుగులో తెలంగాణ ఆత్మగౌరవం ను దెబ్బతీసేలా -రేటింగ్ కోసం తప్పడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. మీడియా విష ప్రచారం వెనక సీఎం రేవంత్రెడ్డి కుట్ర ఉందని అన్నారు.కొంత మంది మీడియా ముసుగులో తెలంగాణ ఆత్మగౌరవం ను దెబ్బతీసేలా రేటింగ్ కోసం తప్పడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. మీడియా విష ప్రచారం వెనక సీఎం రేవంత్రెడ్డి కుట్ర ఉందని అన్నారు. తీరు మారకపోతే మరింత దాడులు చేయకతప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలకు నమ్మకం పోయిందని అన్నారు. కనీసం పంచాయతీలలో బ్లీచింగ్ చల్లేందుకు డబ్బులు లేక కార్యదర్శులు అప్పులు తీసుకరాలేక.. సెలవులు పెట్టి వెళ్తున్నారని అన్నారు. ట్రాక్టర్ కు డిజీల్ కూడ పోయించలేని దుస్థితిలో రేవంత్రెడ్డి ప్రభుత్వం ఉందని అన్నారు. అధికారం కోసం ఇష్టం వచ్చినట్లు హామీలు ఇచ్చి అమలు చేయలేక ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. మంత్రులు తోపాటు వారి కుటుంబ సభ్యులు మాత్రం కమీషన్ల కోసం దుకాణాలు తెరిచారని అన్నారు. పరిపాలన పూర్తిగా గాడి తప్పిందని అన్నారు. కాగ్ నివేదిక చూస్తే వీరి పాలన అర్థమవుతుందని అన్నారు. కేసీఆర్ నిర్మించిన ప్రాజెక్టు తప్ప... వీరు కొత్తగా తెచ్చిన ప్రాజెక్టు ఏమీ లేవన్నారు. కనీసం కాలువలలో తట్ట మట్టి కూడ తీయలేదని అన్నారు. రేవంత్రెడ్డి దివాలాకోరు మాటలతో తెలంగాణ పరువుపోతుందని అన్నారు. వ ర్షాకాలం సీజన్ కాబట్టి పారిశుధ్యం కు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరారు. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చినప్పటీ నుంచి బీఆర్ఎస్ ను విమర్శించటానికే తప్ప... అభివృద్ధి వైపు మళ్లలేదని అన్నారు. తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్ను సీఎం గా చేయాలని సిద్ధంగా ఉన్నారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ విలేకర్ల .సమావేశంలో మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య, కోటి సైదారెడ్డి, నంబూరి సత్యనారాయణ, మరికంటి రేణుబాబు,తన్నీరు సత్యనారాయణ, కమదన ప్రవీణ్, మాదాసు ఆదాం, సొడేపొంగు ప్రశాంత్, అనగాని నరసింహారావు, యలమంద, ఉదయ్, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## విత్తన స్వయం సమృద్ధే లక్ష్యంగా రైతులకు నాణ్యమైన విత్తనాల పంపిణీ

చేవెళ్ల ఎమ్మెల్యే "కాలే యాదయ్య



చేవేళ్ల నియోజకవర్గం(నేటి శుభోదయ): శంకర్ పల్లి పట్టణంలోని బుధవారం నాడు ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని, జాతీయ ఆహార భద్రతా మిషన్) పథకంలి కింద రైతులకు ఉచితంగా కంది విత్తనాలు (మినీ కిట్స్ – చిరు సంచులు)లి ను పంపిణీ చేసిన చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు "కాలే యాదయ్య ?ఈ కార్యక్రమంలో మాజీప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం





(నేటి శుభోదయ): గౌరవ మాచర్ల శాసనసభ్యులు శ్రీ జూలకంటి బ్రహ్మానంద రెడ్డి గారి ఆధ్వర్యంలో ఈరోజు మాచర్ల నియోజకవర్గం శిరిగిరిపాడు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఏపీ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్ మరియు వివిధ హోదాలలో ఉన్న కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఇంతేరులో ఇంటింటికి కూటమి ప్రభుత్వం

పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్



పెడన, జులై 2 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ): కృత్తివెన్ను మండలం ఇంతేరు గ్రామంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేసిన పెడన ఎమ్మెల్యే కాగిత ప్రసాద్ మాట్లాడుతూ గ్రామం లో సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది అదేవిదంగా ఆర్థిక పరంగా ఎన్ని సవాళ్లు ఎదురైనప్పటికీ హామీలను అమలు చేస్తూ ప్రజల ఆశీర్వాదాలను పొందుతుంది మన కూటమి ప్రభుత్వం. సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు, ప్రజల జీవితాల్లో భద్రత, రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు, అమరావతి – పోలవరం, అభివృద్ధి కార్యక్రమాలు,ఇవ్వని కూటమి ప్రభుత్వం పాలన విజయానికి నిదర్శనం అని అన్నారు. అలాగే 204 అన్నా క్యాంటీన్లు, ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ 4000, ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి ఫస్ట్ క్లాస్ నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు తల్లికి వందనం, రోడ్లు గుంతలు పూడిక, భవిష్యత్తు ప్రణాళికలు, భర్త చనిపోయిన వారికి భాగస్వామి భార్యకు 4000, మెగా డీఎస్సీ, నాణ్యమైన కంపెనీల ద్వారా యువతకు భవిష్యత్తు అని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెడన నియోజకవర్గ పరిశీలకులు గొట్టిముక్కల రఘురామరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూనిట్, బూత్ ఇన్చార్జిలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కవి వీరబాబు కు ఘన సన్మానం




నేలకొండపల్లి,(నేటి శుభోదయ): మండలం లోని అనాసాగారం గ్రామానికి చెందిన కవి చిలకబత్తిన వీరబాబు ను మండల కాంగ్రెస్ కమిటి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఇటీవల కవి సామ్రాట్ అవార్డు అందుకున్న సందర్భంగా స్థానిక మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం లో సన్మానం చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడారు... గ్రామీణ ప్రాంతంలో పుట్టిన వీరబాబు అనేక అవార్డులు అందుకోవటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఎదిగి ఈ ప్రాంతం కు మంచి పేరు ప్రతిష్టలు తీసుకరావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొర్లకుంట్లఎ నాగేశ్వరరావు, నాయకులు శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, –జెర్రిపోతుల అంజిని, సూరేపల్లి రవి, బచ్చలకూరి నాగరాజు, భద్రయ్య, మదార్, కడియాల నరేష్. కెలాసపు వెంకటేష్. మేకల వెంకటేశ్వరు., గరిడేపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఆరాచక పాలన సాగుతుంది

ప్రజలంతా కేసీఆర్ ను గుర్తు చేసుకుంటున్నారు

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**



నేలకొండపల్లి,(నేటి శుభోదయ): తెలంగాణ రాష్ట్రంలో ఆరాచక పాలన సాగుతుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. మండలం లోని అప్పలనరసింహాపురం లో తెలంగాణ జాగృతి నాయకురాలు అనిత తండ్రి నల్లబోతు నరసింహారావు ఇటీవల మృతి చెందాడు. కుటుంబాన్ని బుధవారం పరామర్శించారు. ఆయన చిత్ర పటంకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాడసానుభూతి ని తెలియచేశారు. ఈ సందర్భంగా ఆమె విలేకర్ల తో మాట్లాడారు...తెలంగాణ లో కాంగ్రెస్ హామీలు అమలు చేయటంతో విఫలం కావటంతో ప్రభుత్వం పై వ్యతిరేకత కనిపిస్తుందని అన్నారు. –అందుకే ప్రతీ గ్రామంలో మాజీ సీఎం కేసీఆర్ ను గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన విఫలం కావటంతో ప్రభుత్వం పై వ్యతిరేకత కనిపిస్తుందని అన్నారు. అందుకే ప్రతీ గ్రామంలో మాజీ సీఎం కేసీఆర్ ను గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 90 మంది కి పైగా విద్యార్థులు చనిపోయారని అన్నారు. కేసీఆర్ పెట్టిన గురుకులాలను చూసుకోలేని నిస్సహాయ స్థితిలో ప్రభుత్వం ఉందని ఆమె విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో మహిళలకు, చిన్నారులకు రక్షణ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన లో విఫలమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ కోటయ్య జన్మదిన వేడుకలు



నేలకొండపల్లి,(నేటి శుభోదయ): సీనియర్ జర్నలిస్ట్ పెంటమళ్ల కోటయ్య జన్మదిన వేడుకలు బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అభిమానుల మధ్య కేక్ కట్ చేసి వేడుకలను అంగరంగ వైభవంగా జరిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘం నాయకులు వడ్లమూడి వెంకటేశ్వర్లు, రేఖా బద్రి, వివిధ పార్టీల నాయకులు బచ్చలకూరి నాగరాజు, మేకల వెంకటేశ్వర్లు, యడవల్లి నాగరాజు, మారగాని అంజయ్య, కడియాల నరేష్, కె.నాగరాజు, మారగాని నాగయ్య. యడవల్లి అనిల్, తోళ్ల సురేష్, గురుస్వామి తదీతరులు పాల్గొన్నారు.

## 4వ తేదీన ఎల్బీ స్టేడియంలో జరిగే సభకు పెద్ద ఎత్తున తరలిరావాలి



చేవేళ్ల నియోజకవర్గం శాసనసభ్యులు **(నేటి శుభోదయ):** కాలే యాదయ్య చేవేళ్ల పట్టణ పరిధిలో బుధవారం నాడు పద్మావతి కన్వెన్షన్ హాల్ లో పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, గ్రామ స్థాయి కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, చేవేళ్ల పార్లమెంట్ ఇంచార్జి బొంతు



రామ్మోహన్, నారాయణ పేట శాసనసభ్యులు పర్ణిక రెడ్డి మరియు చేవేళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య" జై బాపు, జై భీం, జై సంవిదాన్‌లి కార్యక్రమంలో భాగంగా శుక్రనాడు నాడు హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో జరిగే సభకు ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే హాజరవుతున్న సందర్భంగా పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, గ్రామ కమీటీల సభ్యులు, పార్టీ ముఖ్యనాయకులు పెద్ద ఎత్తున తరలి వచ్చి, సభను విజయవంతం చేయాలన్నాని పిలుపు ఇచ్చారుఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

### 50 మందికి రూ. 11.24లక్షల మేరకు లబ్ధి



ఖమ్మం,**(నేటి శుభోదయ):** ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు తన సిఫారసుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి(సీ ఎంఆర్ ఎఫ్) చెక్కులను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం గట్టయ్య సెంటర్ లో గల



క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తో కలిసి పంపిణీ చేశారు. ఖమ్మం, పాలేరు, మధిర, వైరా, సత్తుపల్లి నియోజకవర్గాలకు సంబంధించి మొత్తం 50 మందికి రూ.11.24 లక్షల మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి భరోసానిస్తూ.. వేగంగా చెక్కులు మంజూరు చేస్తోందని చెప్పారు. అర్హులందరికీ లబ్ధి చేకూరేలా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు. ఇప్పటివరకు తన సిఫారసుతో అర్హులైన 1100మంది పేదలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, పదుల సంఖ్యలో ఎల్ఓసీ పత్రాలు మంజూరైనట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో.. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 40 మంది ఖమ్మం కళాకారుచే అద్భుతంగా ప్రదర్శించిన శకుని 2.0 నాటకం



ఖమ్మం,**(నేటి శుభోదయ):** ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రం లో , తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ మరియు యూనిట్ థియేటర్ సంయుక్త నిర్వహణలో ఖమ్మం జిల్లా, కల్లూరు మండలం, చెన్నూరు గ్రామానికి చెందిన డైరెక్టర్, రైటర్ ,యాక్టింగ్ ట్రైనర్ చిన్న గంతోటి ఆధ్వర్యంలో గత రెండు నెలలుగా ఆరు సంవత్సరాల నుండి 65 సంవత్సరాల వారి వరకు 40 మంది విద్యార్థులు ఉచిత శిక్షణ పొంది మొట్టమొదటి ప్రదర్శన గా , శకుని 2.0 అనే





అద్భుతమైన నాటకం , సినిమాటిక్ లెవెల్ లో ప్రదర్శించడం జరిగింది , భయానక దృశ్యాలు, యమధర్మరాజు ప్రవేశం, బోనాల జాతర, అమ్మవారి ఆగమనం, ముఖ్యంగా కథ ప్రతినాయకుడు పాత్ర, మరియు చిన్నపిల్లల ఆహార్య హావాభావాల సన్నివేశాలు, ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసినవి, చివరి దశలో కళాక్షేత్రంలో పవర్ కట్ అయినా సరే ప్రేక్షకులు మొబైల్ ఫోన్ లైట్లు వేసి , ఆ వెలుగులో లాస్ట్ సీన్ వరకు నిలబడి వీక్షించి, నటులను అభినందించటం గొప్ప విశేషం, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ మామిడి హరికృష్ణ ని ఆహ్వానించగా , స్థానిక కళాసంస్థల ప్రముఖులు, కళాపోషకులు , అధిక సంఖ్యలో ప్రేక్షకులు విచ్చేసి విజయవంతం చేయడం జరిగింది.



## మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్ లు పంపిణీ




ఆమనగల్లు,జులై 02(నేటి శుభోదయ): కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు పట్టణంలోని రైతు వేదిక వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ద్వారా మైనారిటీలకు ఇందిరమ్మ మైనారిటీ మహిళ శక్తి పథకం ద్వారా వివిధ మండలాలకు చెందిన 6 మంది ముస్లిం మైనార్టీ మహిళలకు మంజూరైన కుట్టు మిషన్ ల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి నవీన్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ ఎంపిపి అనితవిజయ్, ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర కార్యదర్శి ఫరీద్ మరియు కాంగ్రెస్ నాయకులతో కలిసి కెఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్ లను పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖాదర్ ఖాద్రి,మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కొండల్ రెడ్డి,కె.ఎన్.ఆర్ నాయకులు సలీం,కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తాజా మరియు మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన గ్రామ సెక్రటరీ



ఏన్కూర్, **(నేటి శుభోదయ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని శర వేగంగా పూర్తి చేయాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం వేగాన్ని పెంచింది. ఇందులో భాగంగా ఏన్కూరు మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు కట్టుకుంటున్న ఇళ్లను ఏన్కూరు గ్రామపంచాయతీ సెక్రటరీ బానోత్ రామ్ కి లబ్ధిదారుల ఇళ్లకు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఇంటి నిర్మాణాలను పరిశీలించారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయటం జరుగుతుందని ఆయన అన్నారు. పేదల కళ్ళల్లో ఆనందం పేదల కోసం ప్రతి అధికారి పనిచేస్తున్నారని అందుకు పేదవారికి మంచి చేయాలన్న తపనతో ఇందిరమ్మ ఇల్లు ను పూర్తి చేసి వారి కళ్ళల్లో ఆనందాన్ని చూడాలని ప్రతి ఒక్క అధికారి నిర్విరామంగా పని చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది కాటయ్య, తదితరులు పాల్గొన్నారు





## మైన్ డైమండ్ షో , నువా బై మైన్ డైమండ్స్ కలెక్షన్ ఆవిష్కరించిన 42వ డివిజన్ కార్పొరేటర్ పాకాల పాటి విజయ నిర్మల, డాక్టర్ రాధిక,డాక్టర్ శ్రావ్య , రజిత

ఖమ్మం**(నేటి శుభోదయ):** ప్రపంచంలో అతి పెద్ద జ్యూవెలరీ సంస్థ ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఖమ్మం షోరూంలో" మైన్ డైమండ్స్" షోని ప్రారంభించింది . మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అతి వేగంగా పెరుగుతున్న నమ్మకమైన జ్యూవెలరీ బ్రాండ్ మలబార్ గ్రూప్ సంబందించిన మూలమైన సంస్థ . ఈ సంస్థ తమ ఖమ్మం షోరూంలో ప్రత్యేక వజ్రాభరణాల ప్రదర్శనను ప్రారంభించింది . ఈ డైమండ్ షోని ముఖ్య అతిధులు శ్రేయోభిలాషులు , మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు . వినియోగదారులు ఈ డైమండ్ షోలో రోజూ ధరించే నగలు , వివాహ ఆభరణాలు , లైట్ వెయిట్ ఆభరణాలు , పురుషుల ఆభరణాల సముదాయాన్ని అందిస్తున్నారు . మీకు నచ్చి సొంతం చేసుకొనే విధంగా కేవలం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఖమ్మం షోరూంలో 01 జూలై నుండి 07 జూలై 2025 వరకు ఈ డైమండ్ షో కొనసాగుతుందన్నారు . వినియోగదారులు కొనుగోలు చేయాలనుకున్న బంగారం విలువలో 10 శాతం ముందుగా చెల్లించి అడ్వాన్స్ బుకింగ్ సదుపాయాన్ని పొందవచ్చునని తద్వారా







భవిష్యత్తులో పెరిగే బంగారం ధరల నుండి లబ్ది పొందవచ్చు అని తెలిపారు . ఈ ఆఫరు ద్వారా నగలు కొనుగోలు చేసిన వారు బుక్ చేసిన రోజు ధర లేదా కొనుగోలు చేసిన రోజు ధర , ఏ ధర తక్కువ ఉంటే ఆధర చెల్లించే సదవకాశం ఉందన్నారు . ఈ " డైమండ్ షో సందర్భంగా ప్రతి కొనుగోలు పై ప్రత్యేక ఆఫర్లను పొందండి . బంగారు ఆభరణాల , రత్నాభరణాల తరుగు చార్జీలపై ఫ్లాట్ 30 శాతం తగ్గింపు కలదు . వజ్రాభరణాల వజ్రాల విలువపై 30 శాతం వరకు తగ్గింపు పొందవచ్చునని తెలిపారు . మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా , తమ వినియోగదారులకు 11 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది . ఖచ్చితమైన తయారీ ధర , రాళ్ల బరువు , నికర బరువు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ , పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారం వజ్రాలపై 100 శాతం విలువ , నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన హెచ్.యు. ఐ.డి.బంగారం , అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28-పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐ.జీ.ఐ , జీ. ఐ.ఏ ధృవీకరించిన వజ్రాభరణాలు , బైబ్యాక్ గ్యారెంటీ , నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్ , జీవితకాల నిర్వహణ బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుందన్నారు . విభిన్న వ్యాపార సమ్మేళనాలతో స్థాపించబడిన ప్రముఖ భారతీయ వ్యాపార సంస్థ మలబార్ గ్రూపు ఫ్లాగ్షిప్ కంపెనీ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అని 42వ డివిజన్ కార్పొరేటర్ పాకాల పాటి విజయ నిర్మల, డాక్టర్ రాధిక, డాక్టర్ శ్రావ్య , రజిత లు తెలిపారు . ఈ సందర్భంగా షో రూమ్ హెడ్ ఎం విష్ణు , అసిస్టెంట్ షో రూమ్ హెడ్ నిహాద్ , షోరూమ్ మేనేజర్ రామారావు లు మాట్లాడుతూ భారతదేశంలోని కేరళ రాష్ట్రంలో 1993 సంవత్సరంలో స్థాపించబడిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ , నేడు 400కి పైగా షోరూములు , 14 హోల్ సేల్ యూనిట్లు , కార్యాలయాలు , డిజైన్ కేంద్రాలు ఫ్యాక్టరీలతో భారతదేశం , ఆస్ట్రేలియా , కెనడా , యూకే , యూఎస్ఏ , మిడిల్ ఈస్ట్ ఫార్ ఈస్ట్ వంటి 13 దేశాల్లో బలమైన రిటైల్ నెట్ వర్క్ కలిగి ఉన్నదని , ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అతిపెద్ద జ్యూవెలరీ రిటైలర్లలో 6వ స్థానంలో నిలిచిందని , డెలాయిట్ గ్లోబల్ పవర్స్ ఆఫ్ లగ్జరీ గూడ్స్ 2023 ర్యాంకింగ్ లో 19వ స్థానం కైవసం చేసుకుందని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం మలబార్ హెచ్ ఎన్ ఐ కస్టమర్లు మరియు స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు .

# ప్రతి నాయకునికి క్రమశిక్షణ ఎంతో ముఖ్యం

### తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### ఖర్గే పర్యటన విజయవంతం పై కాంగ్రెస్ శ్రేణులకు దిశా నిర్దేశం

ఖమ్మం,**(నేటి శుభోదయ):** రాజకీయాల్లో ఉండాలనుకున్న ప్రతి నాయకునికి, ప్రతి కార్యకర్త కు క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్





అధ్యక్షతన పట్టణ,మండల,గ్రామ బూత్ స్థాయి అధ్యక్షులతో మల్లిఖార్జున ఖర్గే హైదరాబాద్ పర్యటన విజయవంతం పై దిశా నిర్దేశ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



తో పాటు పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామి రెడ్డి, ఖమ్మం జిల్లా ఇన్చార్జులు టిపిసిసి మాజీ అధ్యక్షులు డాక్టర్ శ్రవణ్ కుమార్ రెడ్డి, చక్కిలం రాజేశ్వర్ రావు, దైద రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ ఏ స్థాయి నాయకుడైన ప్రజాభిమానం పొందాలంటే ముందుగా క్రమశిక్షణ అలవర్చు కోవాలని క్రమశిక్షణ లేకుండా ఏ వ్యవస్థలోనైనా రాణించడం కష్టమని తెలిపారు. జై భీం, జై బాపు, జై సంవిధాన్



కార్యక్రమంలో భాగంగా అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఈ నెల 4వ తేదీన హైదరాబాద్ రానున్నారని తెలియజేశారు.ఖమ్మం జిల్లా నుండి అన్ని నియోజక వర్గాల్లో పట్టణ స్థాయి నుండి బూత్ స్థాయి అధ్యక్షులు వరకూ ఒకరికి ఒకరు సమన్వయ పరచుకొని జిల్లా నుండి భారీగా తరలి ఖర్గే పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. రాజ్యాంగ ఆవశ్యకతను మారుమూల గ్రామాల్లోకి చేరవేయడమే లక్ష్యంగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ జై భీమ్, జై బాపు జై సంవిధాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ఇందులో భాగంగానే పార్టీలో కొత్తగా కార్యవర్గ కమిటీలను కూడా నిర్ణయించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా నుండి బస్సులను ఏర్పాటు చేస్తున్నామని అత్యధిక మంది కార్యకర్తలు హాజరయ్యే విధంగా డివిజన్ బూత్ స్థాయి అధ్యక్షులు కృషి చేయాలని తెలిపారు. అంతేకాకుండా నేడు రాష్ట్రంలో బీఆర్ఎస్ తన మనుగడను కాపాడుకునే ప్రయత్నం చేస్తుందని అందుకు కోసం కాంగ్రెస్ పై తప్పుడు ఆరోపణలు దిగిందని విమర్శించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పోలవరం బనకచర్ల ప్రాజెక్ట్ లపై బీఆర్ఎస్ చేసే ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని సెంటిమెంట్ తో మరో మారు రాష్ట్రంలో అలజడి సృష్టించాలని చూస్తున్నారని విమర్శించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా నేడు తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని అన్నారు. అనంతరం ఎంపీ రఘురామిరెడ్డి, టీపీసీసి మాజీ అధ్యక్షులు శ్రావణ్ కుమార్ రెడ్డి, చక్కిలం రాజేశ్వర్ రావు, దైద రవీందర్ లు మాట్లాడుతూ ఖమ్మం అంటేనే కాంగ్రెస్ అని రాష్ట్రంలో ఏ జిల్లా లో రాని మెజారిటీ ఖమ్మం జిల్లా నుండే వచ్చిందని అదే ఉత్సాహంతో 4వ తేదీన హైదరాబాద్ లో జరిగే ఖర్గే



పర్యటన విజయవంతం చేయాలని కోరారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ లు మాట్లాడుతూ జై బాపు జై భీమ్ జై సంవీధాన్ అనే కార్యక్రమం ద్వారా ఈ దేశానికి ఒక గొప్ప సందేశాన్ని ఇవ్వబోతున్నామని దాన్లో భాగంగానే అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హైదరాబాదులో పర్యటించనున్నారని అన్నారు. పట్టణ,డివిజన్, మండల, గ్రామ బూతు స్థాయి అధ్యక్షులు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు మాజి శాసనమండలి సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుమ్మూరు దయాకర్ రెడ్డి, ఖమ్మం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్,మిక్కిలినేని నరేంద్ర, సాధు రమేష్ రెడ్డి,నగర ఓబీసీ, ఐ యన్ టి యు సి, మైనారిటీ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నరాల నరేష్,షేక్ అబ్బాస్, జిల్లా లోని అన్ని మండలాల నుండి విచ్చేసిన బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఏసీపీ సమీక్షంలో నజిక్ సింగారంలో సీసీ కెమెరాలు డొనేషన్

### యాచారం మండల పోలీసుల సమీక్షంలో సీఐ నందీశ్వర్ రెడ్డి ఎస్ ఐ మధు పోలీస్ స్టేషన్ అధికారులు ఆదిరెడ్డి హరీష్ రెడ్డి గ్రామస్తులు 10 సీసీ కెమెరాలు తమ ఊరి కోసం దొంగతనాలని అరికట్టే మార్గంలో సీసీ కెమెరాలు తోడు పడతాయి




ఇబ్రహీంపట్నం జూలై 2 (నేటి శుభోదయ): యాచారం మండల పరిధిలోని నజిక్ సింగారం గ్రామంలో ఉన్నటువంటి గ్రామస్తులు మధ్యకాలంలో తమ ఊర్లో జరుగుతున్నటువంటి దొంగతనాలకు అసాంఘిక కార్యకలాపాలు ఎక్కువయ్యాయని గ్రామస్తులు అయోమయంలో ఉన్నటువంటి సందర్భం కనుక గ్రామస్తులంతా కూడా హాయిగా ఉండాలని ఊర్లో ఎలాంటి అసంఘటిత శక్తులకి దొంగలకి తాగుబోతులకి తావివ్వకూడదని చెప్పేసి అదే విధంగా గ్రామంలో ఉన్నటువంటి దేవాలయాలన్నిటికి రక్షణగా ఉంటుందని గ్రామస్తులు ఆలోచన చేసి 10 సీసీ కెమెరాలు ఏసీబీ సమీక్షంలో అందజేశారు ఈ కార్యక్రమంలో నజిక్ సింగారం గ్రామస్తులు ఆదిరెడ్డి హరీష్ రెడ్డి కడారి శ్రీశైలం ఎండి అరిషద్ మార్ట్ శివ తదితరులు పాల్గొన్నారు




## పాఠశాల విద్యార్థులకు కావాల్సిన సామాగ్రీని అందించిన




### మోర్ల సోదరులు అభినందనీయులు

తెనాలి, జులై 2 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ): తాము చదువుకున్న పాఠశాలకు తమ వంతు సహకారం అందించేదుకు ముందుంటామని మోర్ల. సోదరులు అన్నారు. బుధవారం గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం శేకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు "మోర్ల చిన్న వెంకటేశ్వర్లు" జ్ఞాపకార్థం వారి కుమారులు మోర్ల కామేశ్వరరావు, ఏడుకొండలు , నాగరాజు, శివరామ్ లు 10,000 వేల రూపాయలు విలువ చేసే మార్చి ఫాస్ట్ - మాస్ డ్రిల్ కు ఉపయోగించే డ్రమ్ములు మరియు సంబంధిత పరికరాలు అందజేశారు. పాఠశాలలోని విద్యార్థులకు క్రీడలకు సంబంధిన పరికరాలను, పాఠశాలకు కావాల్సిన వాటిని సమాకూర్చేందుకు తాము ముందుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. విజయలక్ష్మి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ గోపయ్య ,పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జీవనజ్యోతి 2 లక్షల రూపాయలు బీమా అందజేత

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి



ఇబ్రహీంపట్నం జూలై 2 (నేటి శుభోదయ): మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామానికి చెందిన దుగ్యాల చంద్రయ్య అకాల మరణం చెందిన దృష్ట్యా వారి కుటుంబానికి జీవనజ్యోతి పథకం కింద రెండు లక్షల రూపాయలు ఇప్పించి తల్లి సీతమ్మ పేరు మీద ఫిక్స్ డిపాజిట్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల యాదగిరి. స్వామి. వినోద్. నరసింహ. బన్నీ తదితరులు పాల్గొన్నారు

# జగన్‌ను కలిసిన చీలి సింగయ్య

## భార్య లూర్దు మేరి, కుమారులు, కుటుంబ సభ్యులు





(నేటి శుభోదయం బ్యూరో వంశీ గుంటూరు/ కృష్ణ /ప్రకాశం): వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్.జగన్‌ను కలిసిన చీలి సింగయ్య భార్య లూర్దు మేరి, కుమారులు, కుటుంబ సభ్యులు ఇటీవల శ్రీ వైఎస్.జగన్ పల్నాడు జిల్లా రెంటపాళ్ళ పర్యటన సందర్భంగా జరిగిన ప్రమాదంలో ప్రాణాలు కొల్పోయిన చీలి సింగయ్య సింగయ్య కుటుంబానికి అండగా నిలిచిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, ఇప్పటికే రూ.10 లక్షల ఆర్థిక సాయం అందజేత సింగయ్య కుటుంబానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని శ్రీ వైఎస్.జగన్ భరోసా ఈ సందర్భంగా శ్రీ వైఎస్.జగన్ ను కలిసిన వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, ప్రత్తిపాడు నియోజకవర్గ సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్

# గృహనిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయాలి

## పెదపారుపూడి ఎండిఓ విమాదేవి



గుడివాడ, జులై 2 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): రూఫ్ లెవెల్ వరకు గృహనిర్మాణములు చేసుకున్న గృహ నిర్మాణ లబ్ధిదారులు మిగిలిన నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని పెదపారుపూడి ఎంపీడీఓ విమాదేవి కోరారు. బుధవారం వెంట్ర ప్రగడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో లబ్ధి దారులతో ఆమె సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో గతంలో ఇళ్ల నిర్మాణాలు మంజూరైన లబ్ధిదారులలో 45 మంది రూఫ్ లెవెల్ వరకు నిర్మాణాలు జరుపుకుని ఆగిపోయారని.. మిగిలిన నిర్మాణాలు కూడా పూర్తి చేసుకుంటే ప్రభుత్వం రావలసిన మిగిలిన సొమ్ము విడుదల చేస్తుందని అన్నారు.లబ్ధిదారుల కుటుంబ ఆర్థిక స్థితిగతులు ఆరా తీశారు. ప్రభుత్వం ఇచ్చిన అవకాశం సద్వినియోగం చేసుకుని ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ వంగా శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సాగరరాణి, హౌసింగ్ ఇంచార్జి ఏఈ ఫణికుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ మహేష్, సృజన మరియు గృహ నిర్మాణ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర స్థాయి స్మాల్ బోర్

## ఈవెంట్ లో బ్రాంజ్ మెడల్ సాధించిన కప్పపహాడ్ మాజీ ఉపసర్పంచ్ మహ్మద్ మునీర్

## ఘనంగా సన్మానం చేసిన బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి



ఇబ్రహీంపట్నం జూలై 02( నేటి శుభోదయ): ఇబ్రహీంపట్నం మండలం కప్పపహాడ్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ మహ్మద్ మునీర్ తెలంగాణ రాష్ట్ర షూటింగ్ పోటీల్లో స్మాల్ బోర్ ఈవెంట్ లో బ్రాంజ్ మెడల్ సాధించిన సందర్భంగా వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి(బంటి) బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్నికి మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురాలని అన్నారు. ఇంక విజయాలు సాధించాలని ఆయన సూచించారు. ఈ సన్మాన కార్యక్రమం లో కప్పపహాడ్ మాజీ ఎంపిటిసి ఎనుగు భరత్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మాజీ కౌన్సిలర్ రవింధర్, బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ఇన్ఫార్మర్ నెపం తో వ్యక్తి హత్య



ఖమ్మం, చింతూరు,(**నేటి శుభోదయ**): ఛత్తీస్గడ్ రాష్ట్రంలో మంగళవారం రాత్రి ఒక వ్యక్తిని మావోయిస్టులు ఇన్ ఫార్మర్ నెపంతో హత్య చేశారు. వివరాలు లోకి వెళితే బీజాపూర్ జిల్లా ఉసూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పేరంపల్లి గ్రామం కురసంపార గిరిజన గ్రామాల్లో నివసిస్తున్న కొవ్వాసి. హుంగా రామ్ అనే వ్యక్తిని మంగళవారం అర్ధరాత్రి సాయుదు లైన మావోయిస్టులు ఇంట్లో నిద్రిస్తుండగానే గొడ్డళ్ల తో మెడపై నరికి హత్యగావించారు. హుంగా రామ్ హత్య తో గ్రామ మంతా భయాందోళన తో వణికి పోయారు. బుధవారం పోలీస్ లకు గ్రామస్తులు సమాచారం ఇచ్చారు.

# పామర్రు లో వివాహిత అదృశ్యంపై ఫిర్యాదు



పామర్రు, జులై 2 (అజయ్ నారగాని - నేటి శుభోదయ): పామర్రు గ్రామానికి చెందిన యలమంచిలి నాగ వెంకట లక్ష్మీ ప్రసన్న (29) అనే వివాహిత కనిపించడం లేదంటూ ఆమె మామ వాసిరెడ్డి వెంకటేశ్వరరావు బుధవారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పామర్రు గ్రామానికి చెందిన వాసిరెడ్డి హర్షవర్ధన్ తో నాగ వెంకట లక్ష్మీ ప్రసన్నతో రెండేళ్ల క్రితం వివాహమైంది. దంపతులు ఇరువురికి ఏడాదిన్నర వయసుగల చిన్నారి ఉన్నాడు. భర్త అత్తమామలతో కలిసిమెలిసి ఉంటుంది లక్ష్మీప్రసన్న. నేపథ్యంలో గత నెల 30వ తేదీన పామర్రు లోని తన భర్త నివాసం నుండి లక్ష్మీ ప్రసన్న బయటకు అని వెళ్లి తిరిగిరాలేదని ఆమె మామ వెంకటేశ్వరరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఫోటోలోని మహిళ ఆచూకీ తెలిస్తే పామర్రు పోలీసులకు లేదా డయల్ 100 కు సమాచారం అందజేయాలని కోరారు.

# ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

## టిడిపి శ్రేణులకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పిలుపు

## ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం లక్ష్మీపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన "సుపరిపాలనలో తొలి అడుగు" సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ పుట్టా మహేష్ కుమార్



పెదవేగి, ఏలూరు ,(**నేటి శుభోదయ**): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ



కార్యక్రమాలను విస్తృత ప్రచారం ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం లక్ష్మీపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన "సుపరిపాలనలో తొలి అడుగు" సమీక్ష సమావేశానికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. "సుపరిపాలనలో తొలిఅడుగు" కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచించారు. బీసీ సంక్షేమానికి పెద్దపీట వేసిన ప్రభుత్వం బడ్జెట్లో రూ.47,456 కోట్లు కేటాయించిందని, నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం, చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించిందని ఎంపీ తెలిపారు. మహిళా సంక్షేమాన్ని దృష్టిలో



పెట్టుకొని డ్వాక్రా మహిళలకు రూ.28 వేల కోట్లు బ్యాంకు లింకేజీ రుణాలు, 13 నుంచి 11 శాతానికి వడ్డీ తగ్గించి స్త్రీనిధి ద్వారా రూ. 4,500 కోట్లు రుణాలు మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు దక్కుతుందని ఎంపీ స్పష్టం చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో రూ.9.34 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయని, తద్వారా 8.5 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఎంపీ తెలిపారు. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి దెందులూరు నియోజకవర్గం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నట్లు ఎంపీ పేర్కొన్నారు. ఎంపీగా చట్టసభలో అడిగిపెట్టిన తరువాత ఇప్పటి వరకు దెందులూరు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఎంపీ వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని ప్రభుత్వం సుదీర్ఘకాలం అధికారంలో ఉంటే రాష్ట్ర అభివృద్ధికి డోకా లేకుండా ఉంటుందని ఎంపీ వెల్లడించారు.



కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గారపాటి రామసీత, యాదవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మహేష్ యాదవ్, నాయకులు ప్రజాప్రతినిధులు, నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలివచ్చి పాల్గొన్నారు.

# అమరావతి 2దఫా ల్యాండ్ పూలింగ్ ఉపసంహరించకోవాలి

## సి.పి.యం పార్టీ




(తేది: 2%-07-%2025 నేటి శుభోదయం బ్యూరో వంశీ గుంటూరు కృష్ణ /ప్రకాశం ):రాష్ట్ర ప్రభుత్వం మరో దఫా ల్యాండ్ పూలింగ్ కోసం ఇచ్చిన నోటిఫికేషన్ ఉపసంహరించుకోవాలని సిపియం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సి.హెచ్.బాబురావు డిమాండ్ చేశారు. నేడు 2/7 బ్రాడీపేటలోని సిపియం జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యదర్శి వర్గ సమావేశంలో సి.హెచ్.బాబురావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాజధాని కోసం మరో దఫా 44వేల ఎకరాలు భూమిని సమీకరిస్తున్నట్లు నోటిఫికేషన్ విడుదల చేశారు. దాని మీదు నిబంధనలు కూడా విడుదల చేశారు. 11 సం?రాల క్రితం తీసుకున్న 34వేల ఎకరాలు, దానికి తోడు ప్రభుత్వ భూమిలతో కలిపి 54వేల ఎకరాల భూమి ప్రభుత్వానికి అందుబాటులో వుంది. 11 సం?రాలు గడిచినా ఇప్పటికీ ఒక కొలిక్కిరాలేదన్నారు. రైతుల ప్లాట్లు అభివృద్ధి చేయలేదని, అక్కడ ఉన్న కూలీలు, పేదల జీవితాలు మెరుగుపడలేదన్నారు. గతంలో అనేక అంటకాలు వచ్చాయి. కేంద్ర ప్రభుత్వం ఎటువంటి సహాయం అందించటం లేదు. ఇటువంటి తరుణంలో రాజధాని అభివృద్ధి మీద కేంద్రీకరించి దానిని పూర్తి చేయడం అనేది ప్రజలందరూ కోరుకుంటున్నారు. దాన్ని పూర్తి చేయకుండా మరో 44 వేల ఎకరాలు తీసుకోవడం అంటే అది అమరావతి రైతుల ప్రయోజనాలకు కూడా ఉపయోగపడేది కాదు. గతంతో ల్యాండ్‌పూలింగ్‌లో ఇచ్చిన హామీలు ఇప్పటికీ నోచుకోలేదు. దానిలో ఉచిత విద్య, వైద్యం అన్నారు. అందరికీ ఉపాధి చూపిస్తామన్నారు. సంవత్సరం పొడుగునా ఉపాధి హామీ పనులిస్తామన్నారు. ఊరూర అన్నా క్యాంటీలు ఏర్పాటు చేస్తామన్నారు. పేదవారందరికీ ఇళ్ళు ఇస్తామన్నారు. ఈ హామీలేమి అమలు జరగలేదు. గతంలో ఇచ్చిన హామీలు అమలు జరగకుండా మళ్ళీ అదనంగా భూములు తీసుకుని ప్రభుత్వం ఏమి చేస్తుంది. రాజధాని నిర్మాణం బాధ్యత కేంద్ర ప్రభుత్వానిది. కేంద్ర ప్రభుత్వం 1500 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకుంది. ఇప్పుడు కూడా అప్పుల పేరుతో ప్రపంచబ్యాంక్, ఏషియన్ డెవలఫ్ బ్యాంక్, ఇతర ఆర్థిక సంస్థల నుండి అప్పులు తీసుకువచ్చి రాజధాని నిర్మాణం చేస్తున్నారు తప్పా, కేంద్ర ప్రభుత్వం నిధులివ్వట్లేదు. ఇటువంటి సమయంలో వీటికే నిధులు లేకపోతే ఇంకా మిగిలిని భూములు తీసుకు ఏమి చేస్తారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచణ చేయడం మంచిది.ఈ ల్యాండ్ పూలింగ్ దశని ఉపసంహరించుకోవాలి. రైల్వేకు, ఓటర్ రింగ్ రోడ్డుకు భూములు అవసరమైతే దాని కోసం ఏమి చేయాలి, రైతులకు ఎలా న్యాయం చేయాలనేది అలోచించవచ్చును అన్నారు. అంతర్జాతీయ విమానాశ్రయం అంటున్నారు, సమీపంలో గన్నవరం విమానాశ్రయంవుంది. ఆ గన్నవర విమానాశ్రయం విస్తరణ కోసం భూములు తీసుకున్నారు. అది ఇప్పటికీ కొలిక్కి రాలేదు. రాజధాని కొలిక్కి రాకుండా అంతర్జాతీయ విమానాశ్రయం పేరుతో ఇప్పుడు వేల ఎకరాల భూములు సమీకరించడం అంత అవసరముందా అన్నారు. అందుకే అనేక వర్గాలు, అనేక తరగతులు ముందు రాజధాని నిర్మాణాన్ని పూర్తిచేయండి దీని మీద దృష్టి పెట్టండి, అమరావతి రైతుల, పేదల మీద దృష్టి పెట్టకుండా మరో దశ భూ సేకరణ చేయడం సరికాదన్నారు. ప్రభుత్వం పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు. మరో వైపున రాష్ట్రంలో విద్యుత్ భారాలు పెరిగిపోయాయి. జనమందరూ గగ్గోలు పెడుతున్నారు బిల్లులు పెరిగిపోయాయని, అదాని కంపెనీ స్మార్ట్ మీటర్లు బిగిస్తావున్నారు. బిగించిన చోట బిల్లులు ఎక్కువ వస్తున్నాయి. అందుకే దీనికి వ్యతిరేకంగా కూడా సిపియం రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ భారాలు, స్మార్ట్ మీటర్లుకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్నాము. రాబోయి కాలంలో గుంటూరు జిల్లాలో కూడా వీటికి వ్యతిరేకంగా క్షేత్ర స్థాయి వరకు తీసుకొని పోయి ఆందోళన ఉదృతం చేస్తామన్నారు. ఈ సమావేశం లో సిపియం జిల్లా కార్యదర్శి వై.నేతాజి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.భావన్నారాయణ, ఈమని అప్పారావు, కె.నళినికాంత్, బి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షోభంలో ఉన్న సంక్షేమం ఆగదు

## ఒకటి వెంట ఒకటి అమలు కానున్న సూపర్ సిక్స్ పథకాలు

## 4000 పెన్షన్ తో అవ్వ తాతల ఆనందానికి అవధులు లేవు

## గ్రామాలలో నీరాజనాల పలుకుతున్న మహిళలు

## సుపరిపాలనలో తొలి అడుగు విజయవంతం

## డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

## కోటపాటి జనార్దన్ రావు -యారవ శ్రీనివాసులు

## కొప్పల్లి సురేష్-చుంచు కొండయ్య

## - గుర్రం వెంకటేశ్వర్లు



నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): గత వైసిపి అవగాహన లేని పాలనతో రాష్ట్ర ఆర్థిక స్థితి అట్టడుగు స్థాయికి చేరిన అనుభవజ్ఞుడైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు



నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కూటమి నాయకుల ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్థిక స్థితిని మెరుగుపరుస్తూ, రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ఒకటి వెంట ఒకటి అమలుపరుస్తూ సంవత్సర కాలంలో ఎంతో అభివృద్ధి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు, కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, సీనియర్ టిడిపి నాయకులు కొప్పల్లి సురేష్, మోపాడు రిజర్వాయర్ చైర్మన్ చుంచు కొండయ్య, టిడిపి సీనియర్ నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పామూరు మండలం బొట్లగూడూరు గ్రామంలో వారు ఇంటింటికి తిరిగి తొలి ఏడాది రాష్ట్ర ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ వారి నుంచి ప్రభుత్వ పనితీరును



అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ, బీసీ సంక్షేమం, నామినేటెడ్ పోస్టుల్లో 33% రిజర్వేషన్, మత్స్యకారులకు వేట నిషేధం లో భృతి కల్పించడం, రాష్ట్రవ్యాప్తంగా గుంతలు లేని రోడ్లను నిర్మించడం, రైతులకు ఉచితంగా 9 గంటలు విద్యుత్ అందించడం, చేనేతలకు 200 యూనిట్లు ఉచితంగా విద్యుత్తును అందించడం, శాంతి భద్రతలను అదుపులో ఉంచడం, మహిళా సంక్షేమానికి పెద్దపీట వేయడం, ల్యాండ్ టైటిల్ యాక్టర్ రద్దు చేయడం, మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందించడం, 3000 పెన్షన్ ని 4000 చేయడం, లాంటి కార్యక్రమాలతో పాటు రానున్న రోజుల్లో మహిళలకు ఉచిత బస్సు, మహిళలకు నెలకు 1500 రూపాయలు భృతి అమలు చేయడం జరుగుతుందని వారు అన్నారు. సంక్షేమం అభివృద్ధి రాష్ట్రంలో సమపాళ్లలో జరుగుతుందని అన్నారు. గ్రామాలలో మౌలిక వసతులు అయిన విద్య వైద్యం విద్యుత్తు సంక్షేమ పథకాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో అడుసు మల్లి ప్రభాకర్ చౌదరి, పామూరు టిడిపి పట్టణ అధ్యక్షులు సయ్యద్ అమీర్ బాబు, కోటపాటి నరసింహారావు, కోటపాటి రాజా, నవీన్ చౌదరి, నొస్సం నాగేంద్ర చారి, సరాబు చంద్ర తదితరులు పాల్గొన్నారు



## రాజధాని అమరావతి పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేసిన ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ బృందం



విజయవాడ, జులై 2 (అజయ్ నారగాని - నేటి శుభోదయ): ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ బృందం విజయవాడలోని ఏపీ సిఆర్డిఏ కార్యాలయంలో వరుసగా 3వ రోజు అధికారులతో సమావేశమైంది. ఏపీ సిఆర్డిఏ కమిషనర్ కె.కన్నబాబు ఐఏఎస్, అడిషనల్ కమిషనర్లు జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్ ఐఏఎస్, మల్లారపు నవీన్ ఐఏఎస్‌లు "అర్బన్ గవర్నెన్స్" అంశంపై వర్క్ షాప్ నిర్వహించారు. వివిధ దేశాలలో "అర్బన్ గవర్నెన్స్" ప్రక్రియలో అమలవుతున్న అత్యుత్తమ విధానాల గురించి, ఆయా ప్రాంతాలలో పర్యావరణ పరిరక్షణకు పాటిస్తున్న చర్యల గురించి డబ్ల్యూ బి, ఎ. డి. సి.బృంద సభ్యులు సి.ఆర్. డి. ఎ, ఎ. డి. సి. ఎల్ అధికారులతో చర్చించారు. అమరావతి నిర్మాణంలో ఆయా ప్రాజెక్టుల పురోగతి గురించి డబ్ల్యూ బి, ఎ. డి. బి.బృందానికి అడిషనల్ కమిషనర్లు జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్ ఐఏఎస్, మల్లారపు నవీన్ ఐఏఎస్, ఇతర ముఖ్య అధికారులు వివరించారు. అలాగే రాజధానిలో ల్యాండ్ మోనిటైజేషన్ అంశాల గురించి వర్క్ షాప్‌లో భాగంగా చర్చించారు. రాజధాని అమరావతి నిర్మాణంలో ముఖ్యంశాలతో పాటు ఆర్థికాభివృద్ధి, రవాణా సదుపాయాల కల్పన, హౌసింగ్ ప్రాజెక్టులు, ప్రైవేట్ సెక్టార్ భాగస్వామ్యం, పౌరసేవల కల్పన తదితర అంశాలలో ఏపీ సిఆర్డిఏ ప్రాతినిధ్యం, అలాగే విపత్తు నివారణ కార్యకలాపాలు, సమగ్ర సదుపాయాలతో కూడిన రాజధాని నగర నిర్మాణం గురించి అడిషనల్ కమిషనర్లు జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్ ఐఏఎస్, మల్లారపు నవీన్ ఐఏఎస్‌లు. డబ్ల్యూ బి, ఎ. డి. బి బృందానికి వివరించారు.డబ్ల్యూ బి, ఎ. డి. బి బృంద సభ్యులు ఆయా ప్రాజెక్టులకు సంబంధించి అడిగిన పలు ప్రశ్నలకు సంతృప్తికర రీతిలో సమాధానాలు ఇచ్చారు. వర్క్ షాప్‌లో అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ సి. ఎం. డి. లక్ష్మి పార్ధసారథి, సిఆర్డిఏ, ఏడీసీఎల్‌లోని వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. డబ్ల్యూ బి, ఎ. డి. బి బృంద సభ్యుల మూడు రోజుల అమరావతి పర్యటన నేటితో ముగియడంతో బృందంలోని సభ్యులు రాజధాని అమరావతి పనుల పురోగతిపై చర్చించారు. రాజధానిలో నిర్మిస్తున్న భవనాల పనులలో పురోగతి, రాజధాని ప్రాంత నివాసితులకు అమలవుతున్న సామాజిక సంక్షేమ కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ, విపత్తు నిర్వహణకై చేపట్టిన కార్యకలాపాలు, కార్మికులు, మహిళల భద్రతకై అమలవుతున్న చర్యల పట్ల పూర్తి స్థాయిలో సంతృప్తి వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ రంగా రెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి అధ్యక్షతన జిల్లా సమావేశం. పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్ ప్రతినిధి.జులై2(నేటి శుభోదయ): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి అధ్యక్షతన జిల్లా సమావేశం నిర్వహించారు.ఈనెల జూలై 4న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ పర్యటన సందర్భంగా లాల్ బహదూర్ స్టేడియంలో గ్రామ స్థాయి అధ్యక్షుల సమ్మేళనం నిర్వహించనున్నట్లు చర్చించారు. "జై బాపు, జై భీమ్, జై సంవిధానం" కార్యక్రమంలో భాగంగా ఈ సమ్మేళనం ఎంతో ప్రాధాన్యత కలిగినదిగా పేర్కొన్నారు.రాజ్యాంగ పరిరక్షణకు సమర్పితంగా సాగుతున్న "జై సంవిధాన్" కార్యక్రమం తెలంగాణలో విజయం వైపు కొనసాగుతోందని వివరించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం ముఖ్య నాయకులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు చల్లా నర్సింహారెడ్డి.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి తోపాటు,చేవెళ్ల పార్లమెంటు ఇంచార్జ్ ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి,చేవెళ్ల పార్లమెంటు ఇంచార్జ్, టిపిసిసి ఉపాధ్యక్షులు బొంతు రామ్మోహన్.తదితరులు పాల్గొన్నారు.

## మంథని గ్రంథాలయాన్ని సందర్శించిన

### పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ - అంతటి అన్నయ్య గౌడ్



మంథని, జూలై - 02 (నేటి శుభోదయ) : పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి బుధవారం గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....తెలంగాణ రాష్ట్ర ఐటీ , పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో వాటర్ బోర్వెల్, మోటార్స్, రేకల్ షెడ్, సుమారు పది లక్షల నిధులతో నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. మంథని గ్రంథాలయ భవనాన్ని జిల్లాలోని అతి సున్నితమైన భవన నిర్మాణం చేస్తానని , గ్రంథాలయాన్ని నిరుద్యోగుల ఉద్యోగ నిలయాలుగా మారుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ నియంత్రణ మండలి మెంబర్ శశిభూషణ్ కాచే, ఫాక్స్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, జిల్లా ఆర్టీఏ మెంబర్ మంథని సురేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, సీనియర్ నాయకుడు అజీమ్ ఖాన్, కుడుదుల వెంకన్న,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, సోషల్ మీడియా జిల్లా ఇంచార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంథని రాకేష్, ఆరెల్లి వరుణ్ గౌడ్, బెజ్జంకి డిగంబర్, గడ్డం సత్యనారాయణ, బూడిద రమేష్, చంద్రు విజయ్, ఎరుకల సురేష్, తదితరులు పాల్గొన్నారు.



## నిమ్మ వాగుపై రాకపోకల బంద్



ఏన్కూర్,(నేటి శుభోదయ): గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జన్నారం -ఆరికాయలపాడు గ్రామాల మధ్య ఉన్న నిమ్మ వాగు పొంగిపొర్లుతుంది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. అటు, ఇటు ట్రాక్టర్లను అడ్డుపెట్టి మండల అధికారులు రాకపోకలను బంద్ చేయించారు. ముఖ్యంగా చేపల వేటకు ఎవరు వెళ్ళవద్దని కోరారు. వాగు దాటుకుంటూ ఎవరు వెళ్లే ప్రయత్నం చేయవద్దని తెలిపారు. మండల తాహసిల్దారు సిహెచ్ శేషగిరిరావు, ఎంపీడీవో జీవీఎస్ నారాయణ, ఏన్కూర్ ఎస్సై రఫీ ,నిమ్మ వాగును పరిశీలించారు.



## మహిళా పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్



ఖమ్మం, (నేటి శుభోదయ): పోలీసు స్టేషన్ ఆశ్రయించే మహిళల ఫిర్యాదుల పట్ల తక్షణమే చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. బుధవారం మహిళా పోలీస్ స్టేషన్‌ను పోలీస్ కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ నిర్వహణ, పెండింగ్‌లో ఉన్న కేసులు, దర్యాప్తు, చార్జిషిట్ రికార్డులు, సీడీ ఫైళ్లను పరిశీలించి అధికారులు పలు సూచనలు చేశారు. ఆనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మహిళల భద్రతకు మరింత ప్రాధాన్యత కల్పించాలని, వారు ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, వారి రక్షణకై చర్యలు చేపట్టాలని అన్నారు. మహిళల సమస్య పరిష్కారంలో భాగంగా మహిళా పోలీసు స్టేషన్ ఆశ్రయించే మహిళలు, వారు చేసే ఫిర్యాదులపై తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. పోలీసు స్టేషన్లకు వచ్చే మహిళలతో మర్యాదగా మాట్లాడాలని, వారు చెప్పే విషయాలను శ్రద్ధగా వినాలని, ఫిర్యాదులవట్ల సానుకూలంగా స్పందించి, చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా విధిగా కళాశాలలు, పాఠశాలలను, మహిళలు ఎక్కువగా ఉండే ప్రాంతాలను మహిళా పోలీసు సిబ్బంది సందర్శించి, వారికి రక్షణగా నిలిచే చట్టాలు పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఆపద సమయంలో పోలీసుల సహాయం పొందే విధానం పట్ల అవగాహన కల్పించాలని అన్నారు.



# పిడిఎస్ యు బంద్ విజయవంతం

### పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ ,స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలి. 72 గంటల డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, ప్రొఫెషనల్ కళాశాలల బంద్. పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బంద్




**చేవెళ్లనియోజకవర్గం(నేటి శుభోదయ):** పిడిఎస్ యు(ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం) విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ, పీజీ,ఇంజనీరింగ్, ప్రొఫెషనల్ కళాశాల 72 గంటల బంద్ ప్రారంభ సందర్భంగా స్థానిక చేవెళ్ల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద పిడిఎస్ యు విద్యార్థి సంఘం నాయకులు కళాశాల ని బంద్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి.శ్రీనివాస్, కార్యదర్శి కే. రాజేష్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2024 - 25 అకాడమిక్ ఇయర్ కు సుమారుగా 7,200 కోట్ల రూపాయల స్కాలర్షిప్ మరియు ఫీజు నెంబర్స్మెంట్ పెండింగ్లో ఉన్నాయని వీటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసే దిశగా కుట్రలు చేస్తుందని దీనికి వ్యతిరేకంగా విద్యార్థులందరూ పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని తెలియజేయడం జరిగింది. డొనేషన్లు తీసుకుంటున్న ఇంజనీరింగ్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఒకపక్క ఫీజు రియంబర్స్మెంట్ రాలేక విద్యార్థులందరూ చదువులకు దూరం అవుతూ ఉంటే మరోపక్క రియంబర్స్మెంట్ పైనే ఆధారపడి ఉన్న బడ్జెట్ కళాశాలలు మూసివేత దిశగా వెళు తున్నాయని ఇది విద్యార్థిని ,విద్యార్థులకు తీవ్ర నష్టాన్ని చేసే అవకాశం ఉందని దానితోపాటు ఏస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ పేద విద్యార్థులందరూ చదువులకు దూరమయ్యే అవకాశం ఉందని తెలియజేయడం జరిగింది. పిడిఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జరిగే నేటినుండి మూడు రోజులపాటు కొనసాగే (2,3,4 వ తేదీలలో) 72 గంటల బంద్ ను జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క డిగ్రీ కళాశాల విద్యార్థులు స్వచ్ఛందంగా ఉద్యమంలో పాల్గొని, నిరసన తెలియజేయవలసిందిగా పేర్కొనడం జరిగింది. ఒకవేళ ప్రభుత్వం సమస్యను పరిష్కారం చేయకపోతే రాబోయే రోజుల్లో ఉద్యమాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బొజ్జి శ్రీకాంత్, విద్యార్థి సంఘ నాయకులు మేతరి అశోక్, ప్రభాస్, లోకేష్, జెశ్వంత్, నందిశ్వర్, టీంకుల్, కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

### - రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

### రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి తుమ్మల





**ఖమ్మం,(నేటి శుభోదయ):** నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రివర్యులు బుధవారం రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో పర్యటించి ఎస్సీ కాలని నందు 80 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు, 4 కోట్ల 95 లక్షలతో చిమ్మపూడి నుండి పండితాపురం సంత వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, కోటి 50 లక్షలతో చిమ్మపూడి నుండి మంచుకొండ వరకు నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గ్రామంలో గుడిసెల్లో ఉండే నిరుపేదలను మొదటి విడత క్రింద ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, ఎదుగుదలను నిరంతరం మానిటరింగ్ చేయాలని, పెండింగ్ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. దశల వారీగా ఊరిలో పూరి గుడిసె లేకుండా అర్హులందరికీ ఇండ్లు అందించాలని, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాలని అన్నారు. 12 వేల కోట్ల రూపాయలతో సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, 25 వేల కోట్లతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, 9 వేల కోట్ల రైతు భరోసా, 33 కోట్లతో చేనేత రుణమాఫీ చేశామని అన్నారు. గతంలో చిమ్మపూడి గ్రామానికి రోడ్డు లేదని, ప్రస్తుతం అటువంటి మౌళిక వసతుల కల్పన పనులు పూర్తి చేశానని అన్నారు. ప్రజల పిల్లలు చదువుకునేందుకు రఘునాథపాలెం మండలంలో స్వామి నారాయణ స్కూల్, సమీకృత గురుకుల పాఠశాలలు ఏర్పాటు అవుతున్నాయని, విద్య ద్వారానే పేదరికం దూరం అవుతుందని, పిల్లలకు తప్పనిసరిగా చదువు చెప్పించాలని అన్నారు. బుగ్గ వాగు ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేలా కార్యాచరణ చేపట్టామని అన్నారు. గ్రామాలు పచ్చగా, పరిశుభ్రంగా ఉండాలని, అందరూ సంతోషంగా, ఆనందంగా వుండాలని మంత్రి అన్నారు. సమస్యలు ఒక్కొక్కటిగా అన్నిటినీ పూర్తి చేస్తామన్నారు. పేదలకు, రైతులకు, భవిష్యత్తులో పిల్లలకు ఏం కావాలి ఆలోచించుకొని మంచి కార్యక్రమాలు చేపట్టి, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలన్నారు. కుల, మత, రాజకీయలకతీతంగా అందరూ సామరస్యంగా వుండాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, ఆర్డీఓ నరసింహా రావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఇఇ పవార్, రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, ఎంపిడివో అశోక్ కుమార్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య సమాజాన్ని కించపరిచేల మాట్లాడినందుకు తక్షణమే క్షమాపణ చెప్పాలి

### ధన్ పాల్ శ్రీనివాస్ గుప్తా




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 02(నేటి శుభోదయ): ఆర్యవైశ్య సమాజాన్ని కించపరిచేలా మాట్లాడిన అర్వపల్లి పురుషోత్తం గుప్తా తక్షణమే క్షమాపణలు చెప్పాలని ఆర్యవైశ్య పట్టణ సంఘం అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న ధన్ పాల్ శ్రీనివాస్ గుప్తా మండిపడ్డారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్య పట్టణ సంఘనికి ఒక ఘనమైన చరిత్ర ఉందని,ఆర్యవైశ్య కుటుంబాల అభివృద్దే లక్ష్యంగా,సేవే పరమవధిగా నిర్ణయం తీసుకొని తమ ఫ్యానల్ సభ్యులు పట్టణ సంఘం ఎలక్షన్స్ లో పోటీ చేయడం జరుగుతుందని అన్నారు.తమ ఫ్యానల్ సంఘ బాధ్యతలు స్వీకరిస్తే ప్రధానంగా పెట్టుకున్న లక్ష్యాలు అర్హులైన పేద వైశ్యులకు 10 లక్షల యాక్సిడెంట్ బీమా - ఉచిత మెడికల్ క్యాంపుల నిర్వహణ, ప్రస్తుతం 50 మందికి ఇస్తున్న 500 రూపాయల పెన్షన్ను అర్హులైన పేద ఆర్యవైశ్యులందరికీ అందెల కృషి చేస్తాం. ప్రతి సంవత్సరము అర్హులైన పేద ఆర్యవైశ్య కుటుంబాలలో నుండి 50 మంది విద్యార్థులను చదివించడం.పేద ఆర్యవైశ్యుల కుటుంబాలలో ఎవరైనా స్వర్గస్తులైనప్పుడు అంత్యక్రియలను నిర్వహించుటకు ఆర్థిక సహాయాన్ని అందించడం.సొంత స్థలం కలిగి ఉన్నటువంటి అర్హులైన పేద ఆర్యవైశ్యులకు ఇంటి నిర్మాణ నిమిత్తం కొరకై ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తాం.ధన్ పాల్ అంటేనే నిజామాబాదు జిల్లాలో ఒక బ్రాండ్ ఉందని సేవకు మారు పేరుగా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే చరిత్ర ఉన్న ఫ్యామిలీ నుండి వచ్చిన తను గతంలో నూతన వైశ్య ఉన్నత పాఠశాల అధ్యక్షునిగ,శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయ సంయుక్త కార్యదర్శిగా,రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ నందు పలు రకాల పదవులు నిర్వహించడమే కాకుండా 100 సంవత్సరాల చరిత్ర గల గోషాలా కోశాధికారిపని చేసిన నయ రూపాయి కరప్షన్ లేకుండా ఎన్నో సేవ కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు.ఆర్యవైశ్య కుటుంబాలకు,సమాజానికి మరింత సేవచేసే అవకాశం కల్పించాలని జులై 6 తారీఖున జరిగే పట్టణ ఆర్యవైశ్య సంఘ ఎన్నికల్లో తమ ఫ్యానల్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని వేడుకున్నారు. తన ప్రత్యర్థిగా పట్టణ సంఘ అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న అర్వపల్లి పురుషోత్తం గుప్త రెండు రోజుల క్రితం ప్రెస్ మీట్ నిర్వహించి ఓడిపోతున్నా అనే ఆవేశంలో నోటికొచ్చిన మాటలు మాట్లాడుతూ ఆర్యవైశ్య సమాజాన్ని అపహాస్యం చేసిందని మండిపడ్డారు. పురుషోత్తం గెలిస్తే ఆర్యవైశ్య సమాజానికి ఏమి చేస్తారో చెప్పే క్లారిటీ లేక సంఘ ఎన్నికలకు రాజకీయ రంగు పులమాలని చూస్తున్నాడని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు.రాజకీయ నాయకులు సంఘం ఎలక్షన్లలోకి ఎందుకు వస్తున్నారు? వారికి ఎందుకు గులగుల?వారికి ఫ్యూచర్ ఉండదు అనే అనవసరమైన ప్రసంగం చేయడం చుస్తే ఆయనకు ఓటమి భయం పట్టుకొని మతి తప్పి గతి లేని మాటలు మాట్లాడుతున్నట్లు అర్థం ఐతుంది అన్నారు.పురుషోత్తం గుప్తాకి సూటిగా ప్రశ్నిస్తున్న అంటు రాష్ట్రవ్యాప్తంగా మన వైశ్య కమ్యూనిటీలో రాజకీయాలలో ఉన్నది ఇద్దరే ఇద్దరు డైనమిక్ లీడర్స్ ఒకరు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా,మరొకరు బిగాల గణేష్ గుప్తా వీరిలో ఎవరిని ఉద్దేశించి మాట్లాడుతున్నారో స్పష్టం చేయాలన్నారు. ఆర్యవైశ్య సమాజం ఇప్పుడిప్పుడే రాజకీయంగా చైతన్యం అవుతుంటే అది చూసి ఓర్వలేక యావత్ మన ఆర్యవైశ్య సమాజాన్ని కించపరిచే మాటలు మాట్లాడటం తాము తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు.తక్షణమే పురుషోత్తమ్ గుప్తా ఈ మాటలను వెనక్కి తీసుకోవడమే కాకుండా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. లేకపోతె రానున్న ఎలక్షన్ లో ఆర్యావైశ్య సోదరసోదరీమణులు ఓటుతో తగిన బుద్ధి చెప్పడం ఖాయం అని హెచ్చరించారు.గతంలో మీరు జిల్లా అధ్యక్షులుగా ఉన్నప్పుడు చేసిన వాగ్దానాలలో భాగంగా జిల్లా స్థాయిలో ఒక కోటి రూపాయల విద్యానిధిని సమకూర్చలేని మీరు ఇప్పుడు పట్టణ స్థాయిలో రెండు కోట్ల రూపాయల అభయ నిధిని ఎలా సమకూరుస్తారు అని అందరూ చాలా అయోమయంలో ఉన్నారు దానికి ముందు క్లారిటీ ఇవ్వాలని డిమాండ్ చేసారు.కాబట్టి ఆర్యవైశ్య సోదర సోదరీమణులందరూ వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని,మా ఫ్యానల్ కి ఒక అవకాశం ఇచ్చి ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్ష పదవికి ఎన్నుకున్నట్లయితే ఇలా మాటలలో కాకుండా చేతలలో తన వంతు సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందుల ప్రభాకర్ గుప్తా,లాబిశెట్టి శ్రీనివాస గుప్తా,పెద్ది జగదీశ్వర్ గుప్తా,పబ్బ రాజగుప్త, బరుడువార్ అనిల్ గుప్తా, వీరమల్లి రమేష్ గుప్తా, దొంతుల రాజా ప్రతాప్ గుప్తా ప్యానల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మంత్రి దుర్గేష్



రాజమండ్రి, జులై 2 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): గాయలతో రోడ్డుపై పడిఉన్న క్షతగాత్రుడిని చూసిన రాష్ట్ర మంత్రి దుర్గేష్ మానవత్వంతో తన కారులో ఆసుపత్రికి తరలించారు. రాజమండ్రి హైవే పై జరిగిన రోడ్డు ప్రమాదాన్ని అటుగా వెళుతున్న మంత్రి దుర్గేష్ చూసి వెంటనే స్పందించి, తన సెక్యూరిటీ సిబ్బంది తో కలిసి క్షతగాత్రుడిని తానే స్వయంగా తన వాహనంలో ఆసుపత్రికి తరలించి,అత్యవసర వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారు. క్షతగాత్రుడిని మానవత్వంతో తన కారులో ఆసుపత్రికి తరలించడంతో అక్కడున్న ప్రజలు మంత్రి దుర్గేష్ ను అభినందించారు.





## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

### డాక్టర్ ఉగ్ర కు ధన్యవాదాలు తెలిపిన బాధితురాలి కుటుంబ సభ్యులు



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి /పామూరు): కనిగిరి నియోజకవర్గం పిసిపల్లి మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం లో పాల్గొని కనిగిరి వెళు తున్న డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి అలవలపాడు వద్ద మోటార్ బైక్ ప్రమాదం జరగడం గమనించిన ఆయన వెంటనే బాధితురాలని తన వాహనంలో ఎక్కించి చికిత్స కోసం వైద్యశాలకు పంపడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు మాట్లాడుతూ సుపరిపాలనలో తొలుగడుగు కార్యక్రమంతో ఎంతో బిజీగా ఉన్నా బాధితురాలని వైద్యశాలకు తరలించాలని ఆదేశాలు ఇవ్వడం డాక్టర్ ఉగ్ర గొప్ప మనసుకు తార్కానమని వారన్నారు



## ఖమ్మం రూరల్ ఏసీపి కార్యాలయం,రూరల్ పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభించిన మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి







ఖమ్మం, **(నేటి శుభోదయ):** ఖమ్మం రూరల్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ నూతన కార్యాలయం, ఆధునీకరించిన ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ భవనాన్ని పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి తో కలిసి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. బాధితులు నిర్భయంగా పోలీసు స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసే అనువైన పరిస్థితులు కల్పించేలా అధునాతన వసతులు కల్పించిన పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అడిషనల్ డిసిపి ప్రసాద్ రావు, ఏసీపిలు తిరుపతిరెడ్డి, రమణమూర్తి పాల్గొన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.

## పారిశుధ్య పనుల్లో మెరుగుదల ఉండాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు



నగర పాలక సంస్థ, గుంటూరు (తేది: 2-7-2025 నేటి శుభోదయం బ్యూరో వంశి గుంటూరు/ కృష్ణ/ ప్రకాశం ): డంపర్ బిన్ ఫ్రీ నగరంగా గుంటూరుని తీర్చిదిద్దేలా పారిశుధ్య పనుల్లో మెరుగుదల ఉండాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. బుధవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని ప్రత్తిపాడు నియోజకవర్గ డివిజన్లలో పారిశుధ్య సమస్యలపై శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులుతో కలిసి, కార్పొరేటర్లు, ప్రజారోగ్య కార్యదర్శులు, ఇన్స్పెక్టర్లతో పారిశుధ్యం మెరుగు కోసం ప్రత్యేక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గుంటూరు నగరాన్ని డంపర్ బిన్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దుకోవడమే లక్ష్యంగా పారిశుధ్య విభాగంలో సమూల మార్పులు చేపడున్నామన్నారు. ఇప్పటికే 23 గా ఉన్న శానిటరీ డివిజన్లను తొలుత 32, ప్రస్తుతం ఎన్నికల వార్డ్ కి ఒకటి చొప్పున 57 డివిజన్లగా పెంపుదల చేశామన్నారు. నూతనంగా ప్రజారోగ్య విభాగ అవసరాల రీత్యా పుష్ కాట్స్, చెత్త తరలింపు వాహనాలను డివిజన్ ఇన్స్పెక్టర్ పరిధిలో ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. కార్మికులు అనవసరపు డెప్యుటేషన్లు, ఆబ్సేంట్ లను ప్రోత్సహించవద్దని, తమ ఆకస్మిక తనిఖీల్లో గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్లకు స్పష్టం చేశారు. ప్రత్తిపాడు శాసన సభ్యులు రామాంజనేయులు గుంటూరు నగరం రోజు రోజుకి విస్తరిస్తుందని,అ అందుకు తగిన విధంగా ఆయా ప్రాంతాల్లో ప్రజలకు పారిశుధ్య పనులతో పాటు మెరుగైన మౌలిక వసతుల కల్పనకు నగరపాలక సంస్థ భాధ్యత తీసుకోవాలన్నారు. నగరంతో పోలిస్తే కార్మికుల, వాహనాల సంఖ్య విలీన గ్రామాలకు, శివారు ప్రాంతాలకు అవసరమని పేర్కొన్నారు. కార్పొరేటర్లు కూడా ప్రజల ఇబ్బందులను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. సమావేశంలో సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, ఎంహెచ్‌ఓలు(ఇంచార్జి) రామారావు, సోమశేఖర్, ఎస్ఎస్ ఐజాక్, కార్పోరేటర్లు, ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు విజయవంతం

### కనిగిరి నియోజకవర్గం లో ఉగ్ర మార్కు అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తుంది

### చుంచు కొండయ్య (మోపాడు రిజర్వాయర్ చైర్మన్)



నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు) : రాష్ట్ర ఆర్థిక స్థితి సంక్షోభంలో ఉన్న సంక్షేమ విషయంలో కూటమి ప్రభుత్వం రాజీ పడకుండా హామీ ఇచ్చిన ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని మోపాడు రిజర్వాయర్ చైర్మన్ చుంచు కొండయ్య అన్నారు. మంగళవారం బొట్ల గూడూరులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తెలుగుదేశం పార్టీ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి మరియు కూటమినేతలు ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరును, ప్రభుత్వ పనితీరును ప్రజల నుంచి అడిగి తెలుసుకున్నారు. రానున్న రోజుల్లో మరింత సంక్షేమం మరింత అభివృద్ధి చూడబోతున్నామని చుంచు కొండయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు



## చేలో ఎల్బీ స్టేడియంలో 4వ తేదీన జరిగే ఖర్గే సభను విజయవంతం చేయండి

### చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భీమ్ భరత్

### 4న హైదరాబాద్‌కు ఖర్గే రాక.. ఎల్బీ స్టేడియంలో బహిరంగ సభ.



**(నేటి శుభోదయ):** హైదరాబాద్ నడిబొడ్డున ఎల్బీ స్టేడియంలో జులై 24 నాలుగో తారీఖున జరుగు ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని బుధవారం నాడు మయినపల్లి మండల పరిధిలో అజిత్ నగర్ మున్సిపాలిటీలో చేవెళ్ల నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామేనా భీమ్భరత్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నారాయణపేట్ ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ,జిల్లా అధ్యక్షులు టియుఫ్ఐడిసి చైర్మన్ చల్ల నరసింహ రెడ్డి,జనరల్ సెక్రటరీ సుబ్బారావు జై బాపు, జై భీం, జై సంవిదాన్ కార్యక్రమంలో భాగంగా జూలై 4వ తేదీన హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో జరిగే సభకు ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే రానున్న సందర్భంగా పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ కమిటీల సభ్యులు సభకు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మొయినాబాద్ మండల అధ్యక్షులు మానయ్య గారు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జైపాల్ రెడ్డి,ఎంపీటీసీ గణేష్ , కేబుల్ రాజు , ఫిషర్ మెన్ అధ్యక్షులు బిక్షపతి కుమార్ యాదవ్, బాకారం మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి , తోల్కట్ట సత్య నారాయణ , దిశ్యంత్ , విఠల్ యాదవ్ ,నిరంజన్ గౌడ్ , నియజుద్దీన్ , షాబాద్ మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింలు చెన్నయ్య, చిలుకూరు మాజీ సర్పంచ్ బద్రప్పా, కనగాల రాజు , శ్రీనాథ్ గౌడ్ , బద్దం కృష్ణ రెడ్డి , ఎం డి అజాజ్ , నవాబ్ పెట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ , తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను సరి చేస్తూ పేదలకు ఇచ్చిన ఒక్కో హామీ అమలు

### - రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### 9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ

### ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో పర్యటించిన మంత్రివర్యులు పొంగులేటి



ఖమ్మం,**(నేటి శుభోదయ):** రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను సరి చేస్తూ, పేదలకు ఇచ్చిన ఒక్కో హామీ అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల



మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రివర్యులు, బుధవారం సాయంత్రం ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మునిసిపల్ ప్రాంతంలో పర్యటించారు. ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్లు గ్రామంలో పొన్నెకల్లు నుండి నర్సింహాపురం వయా పొన్నేకల్ చెరువు వరకు 2 కోట్ల 53 లక్షల రూపాయలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, పొన్నేకల్ గ్రామంలో (18) మంది డబల్ బెడ్రూం లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. ఆధునీకరించిన ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ ను స్థానిక ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏదులాపురం నుండి గొల్లగూడెం రోడ్డు వయా ఆదిత్య నగర్ లింకు రోడ్డు వరకు 88 లక్షలతో నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు, ఏదులాపురం నుండి గొల్లగూడెం- ముత్తగూడెం జెడ్పీ రోడ్డు వరకు 83 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో ఇందిరమ్మ ప్రభుత్వ పాలన వచ్చిందని, పేదలకు అండగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. గత పాలకులు అమలు చేసిన సంక్షేమం కొనసాగిస్తూ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ హాస్టల్స్ లలో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్స్ చార్జిలను 200 శాతం పెంచామని అన్నారు. గత ప్రభుత్వం రైతుకు పెట్టుబడి సహాయం ఎకరానికి 10 వేల రూపాయలు అందిస్తే, ప్రజా ప్రభుత్వం రైతులకు అందించే సహాయం 12 వేలకు పెంచి, 9 రోజుల వ్యవధిలో దాదాపు 9 వేల కోట్ల రూపాయలను 70 లక్షల రైతులకు సంబంధించి సుమారు కోటి 49 లక్షల ఎకరాలకు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేసామని అన్నారు. గత ప్రభుత్వ హయంలో పేదలకు ఇల్లు నిర్మించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని, ప్రతి గ్రామంలో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ప్రస్తుత ప్రభుత్వం పూర్తి స్థాయిలో అందిస్తుందని అన్నారు. రాబోయే మూడున్నర సంవత్సరాలలో మరో 3 విడతల్లో అర్హులైన పేదలను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు. కేబుల్ బ్రిడ్జి నిర్మాణంలో భూములు కోల్పోయిన (42) మంది భూ నిర్వాసితులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశామని, ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే వారికి కూడా ప్రభుత్వం తప్పనిసరిగా ఇంటి పట్టాలు మంజూరు చేస్తుందని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీలో కోటి 46 లక్షల రూపాయలతో అనేక సీసీ రోడ్లు పూర్తి చేసుకున్నామని, 45 కోట్ల రూపాయలతో తరుణి హాట్ లో సమీకృత కార్యాలయాల కాంప్లెక్స్ నిర్మాణం చేస్తామని అన్నారు. విద్యుత్ సమస్య పరిష్కరించేందుకు ఏదులాపురంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ త్వరలో పూర్తి చేసుకోనున్నామని అన్నారు. ఏదులాపురం ప్రాంతంలో అర్హులైన పేదలను గుర్తించి ఇంటి స్థలాలు అందిస్తామని అన్నారు. ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ మున్నేరు వాగులో డ్యామేజ్ జరిగిన ఇండ్లకు బదులుగా పేదలకు ఇంటి పట్టాలు అందిస్తున్నామని అన్నారు. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. 12 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తూ పేదలకు నాణ్యమైన సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, రైతు భరోసా కింద 9 వేల కోట్ల రూపాయలు సహాయం అందించామని, 50 లక్షల ఇళ్లకు నెలకు 200 యూనిట్ల వరకు జీరో బిల్ తో విద్యుత్తు అందిస్తున్నామని, మహిళలకు సంవత్సరానికి 3 వేల 700 కోట్లు ఖర్చు చేసి ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్లను పూర్తి స్థాయిలో వేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లను దశల వారీగా పూర్తి స్థాయిలో అర్హులకు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర



గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ రామ్ ప్రసాద్, మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పాఠశాల వార్షిక ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### మంథని మండలంలోని ప్రభుత్వ పాఠశాల నిర్వహణ పై హెడ్ మాస్టర్ లతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



మంథని రూరల్ , జూలై -02 (నేటిశుభోదయ): ప్రతి పాఠశాల వార్షిక ప్రణాళికను సిద్ధం చేసుకోని, వాటి సాధన దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మంథని మండలంలోని ప్రభుత్వ పాఠశాల నిర్వహణ పై హెడ్ మాస్టర్ లతో పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్



కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ...మంథని మండలంలో 59 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, ప్రతి రోజు పాఠశాలలో ఫేషియల్ రికగ్నైంట్ సిస్టం ద్వారా ఉపాధ్యాయుల హాజరు నమోదు చేయాలని అన్నారు. టీచర్లకు సెలవులు మంజూరు విషయంలో నిబంధనలు పాటించాలని, ఒకేసారి టీచర్లు అంతా సెలవులు పెట్టకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్య నిర్వహణ కోసం స్కావెంజర్స్ నిధులను ప్రభుత్వం ముందుగానే విడుదల చేస్తుందని, పాఠశాల ప్రాంగణం, పరిసరాలను క్లీన్ గా మెయింటైన్ చేయాలని అన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను ప్రతిరోజు పరిశీలించాలని కలెక్టర్ హెడ్ మాస్టర్ లకు సూచించారు. పాఠశాలలోనే త్రాగునీటి సరఫరా పైప్ లైన్ సరిగ్గా ఉందో లేదో పరిశీలించాలని అన్నారు.టీచర్లు సమయపాలన తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాల సంబంధించి వివరాలను ఎప్పటికప్పుడు యూ.డి.ఐ.ఎస్.ఈ లో అప్ డేట్ చేయాలని అన్నారు. ప్రతి పాఠశాల వార్షిక ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పిల్లలకు కనీస విద్యా ప్రమాణాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాబోయే 10 నెలల పాటు సాధించాల్సిన లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు ఉపాధ్యాయులు ప్రణళికాబద్ధంగా పనిచేసేలా చూడాలని అన్నారు. ప్రతి నెలా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు బోధన ఎలా ఉంటుంది, విద్యా ప్రమాణాలు పెంచడానికి ఇంకా ఏ చర్యలు తీసుకోవాలి ఇలాంటి అంశాల పై రివ్యూ సమావేశాలు నిర్వహించుకోవాలని కలెక్టర్ తెలిపారు. హెడ్ మాస్టర్లు, ఉపాధ్యాయులు సంయుక్తంగా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.కాంప్లెక్స్ పరిధిలో ఉన్న సమస్యలను అక్కడే పరిష్కరించుకోవాలని అన్నారు. హై స్కూల్ విద్యార్థులకు పాఠ్యాంశాల అర్థమయ్యేలా బోధించాలని అన్నారు. పేరెంట్ టీచర్స్ మీటింగ్ సమావేశాలు ప్రతి నెలా జరగాలని, వీటికి కనీసం 60 శాతం తల్లిదండ్రులు హాజరు అయ్యేలా చూడాలని అన్నారు. కాంప్లెక్స్ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన మౌలిక వస్తువులు కల్పనకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ సూచించారు. వన మహోత్సవం క్రింద మొక్కల పెంపకం లక్ష్యాలు సాధించాలని, పెట్టిన మొక్కల జియో ట్యాగింగ్ వేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ ఆదేశాలతో సుపరిపాలన తొలి అడుగుపై ఇంటింటి ప్రచారం..!

### వింజమూరులో టిడిపి నాయకుల ఇంటింటి ప్రచారానికి విశేష స్పందన..!

### బాబు పాలన బాగుంది.. సురేష్ అన్న సేవకుడు, ఆడపడుచుల ఆశీర్వాదాలు..!

నేటి శుభోదయం )ఏపీ బ్యూరో చంద్ర) (వింజమూరు/ ఉదయగిరి): టిడిపి అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా బుధవారం సుపరిపాలన తొలి అడుగుపై టిడిపి నాయకత్వం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సూచనల మేరకు ఉదయగిరి నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలలో తొలి అడుగు కార్యక్రమాన్ని మండల కన్వీనర్ల ఆధ్వర్యంలో టిడిపి నాయకుల సహకారంతో నాయకులు కార్యకర్తలు అభిమానులు ఇంటింటికి తిరిగి సుపరిపాలన తొలి అడుగు కరపత్రాలను పంపిణీ చేస్తూ తెలుగుదేశం ప్రభుత్వం ఏడాది కాలంలో







తలపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ, కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా వింజమూరు మండలం తెలుగుదేశం పార్టీ నాయకత్వంలో ఉదయగిరి టిడిపి పరిశీలకులు వికాస్ హరికృష్ణ సారథ్యంలో వింజమూరు లోని కొత్త బస్టాండ్ పరిసర ప్రాంతాలలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్, ఉచిత గ్యాస్ పంపిణీ, తల్లికి వందనం, తదితర పథకాలపై వివరించారు. ఆడపడుచులు, వృద్ధులు, వికలాంగులు, యువత, బాబు పాలన బాగుంది, సురేష్ అన్న సేవకుడు అంటూ కొనియాడుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని, ప్రతి ఒక్కరు ఆనందంగా ఆశీర్వదిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం విధివిధానాలతో విసిగి పోయిన ప్రజానీకం ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు పాలనలో ఆనందంగా ఉన్నారన్నారు. ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ ప్రజాసేవకుడని, సొంత నిధులతోనే అనేక కార్యక్రమాలు నిర్వహించారని, ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత ప్రతినిత్యం ప్రజలతో ఉంటూ వారి సమస్యలను తీరుస్తున్న ప్రజాసేవకుడు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అని కొనియాడుతున్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, వనిపెంట సుబ్బారెడ్డి, జూపల్లి రాజారావు, మంచాల శ్రీనివాసులు నాయుడు, అంకినపల్లి ఓబుల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి, గురజాల వాసు నాయుడు, గురజాల గోపి, పాములపాటి మాల్యాద్రి, ఆరుకొండ శ్రీనివాసులు, జనసేన మండల అధ్యక్షులు బందారు సత్యనారాయణ, ఏగినేని శ్రీనివాసులు నాయుడు, కొండపల్లి వెంకటేశ్వర్లు, కే ఎస్ నాయుడు, ఎం పవన్, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని పీజీ ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్స్ బ్యాక్ లాగ్ పరిక్షల ఫీజు తేదీ ప్రకటన

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై02(నేటి శుభోదయ): తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని పీజీ మొదటి, మూడవ,ఐదవ,ఏడవ, తొమ్మిదవ సెమిస్టర్స్ రెగ్యులర్ (థియరీ,ప్రాక్టికల్) బ్యాక్ లాగ్ పరీక్షలు ఎం ఏ./ఎమ్మెస్సీ./ఎమ్మెస్ డబ్ల్యూ./ఎం. కాం./ ఎంబీఏ./ఎంసీఏ./ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్స్(ఏపీ ఈ./ఐ ఎం బి ఏ./ ఐపిసిహెచ్.)ఎల్ ఎల్ బి, రెండవ,ఆరవ సెమిస్టర్ ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్స్( ఐ ఎం బి ఏ) ఎనిమిదవ మరియు పదవ సెమిస్టర్ మరియు బి.ఎల్ఐ.ఎస్సి. మొదటి సెమిస్టర్ బ్యాక్లాగ్ పరీక్షల ఫీజు అపరాధ రుసుము లేకుండా ఈ నెల 15 వరకు 100 రూపాయల అపరాధ రుసుముతో తేదీ 18 వరకు చెల్లించాలని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కే.సంపత్ కుమార్ తెలిపారు.పూర్తి వివరాలు తెలంగాణ వర్సిటీ వెబ్సైట్లో పొందుపరచడం జరిగిందని కంట్రోలర్ తెలిపారు.

## కస్తూర్బా బాలికల పాఠశాలలో హెడ్ కుక్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై02(నేటి శుభోదయ): సిరికొండ మండలంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో హెడ్ కుక్ గా పని చేయుటకు అర్హులైన వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ షేక్ పర్వీన్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన వారు పదవ తరగతి ఉత్తీర్ణులైన సర్టిఫికెట్ అదేవిధంగా అనుభవం కలిగిన ఏదైనా సర్టిఫికెట్ ఉన్నట్లయితే ఆధార్ కార్డు తో పాటు జతచేసి ఈనెల 5వ తేదీ లోపు పాఠశాలలో సమర్పించాలని తెలిపారు.

## రైతుల్ని నమ్మించి మోసం చేసిన కేంద్ర ప్రభుత్వం

**వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించడానికే మోడీ కుట్రలు**

**అఖిలభారత ఐక్య రైతుసంఘ(ఏ.ఐ.యు.కే.ఎస్.) రాష్ట్ర కార్యదర్శిబి.దేవారం**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై02(నేటి శుభోదయ): రైతుల్ని కేంద్ర ప్రభుత్వం నమ్మించి మోసం చేసిందని,వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించడానికే మోడీ కుట్రలు చేస్తున్నారని, అఖిలభారత ఐక్య రైతుసంఘ(ఏ.ఐ.యు.కే.ఎస్.) రాష్ట్ర కార్యదర్శిబి. దేవారం అన్నారు.సిరికొండ మండలంలోని రావుట్ల గ్రామంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏ.ఐ.యు.కే.ఎస్ ) మండల అధ్యక్షులు ఎం.నారగౌడ్ అధ్యక్షాతన మండలాల సయుక్త ప్రథమ మహాసభను జరుపున్నారు.సభకు ముందు సంఘం జెండాను అధ్యక్షులు ఎం.నారగౌడ్ ఎగురావేశారు. అమరవీరులను స్మరిస్తూ రెండు నిముషాలు మౌనం పాటించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు:దేశంలో రైతుల పరిస్థితి చాలా దారుణంగా ఉంది అన్నారు.కేంద్ర ప్రభుత్వం లక్షల కోట్ల కోటీశ్వరుల అప్పులు రద్దుచేయారు కానీ రైతుల అప్పుల్ని మాత్రం రద్దు చేయలేదు అన్నారు.రామచంద్ర నాటకం దుస్థితి ఏర్పడిందన్నారు.గిట్టుబాటు ధరలు లేక,చేసిన అప్పులు తీరగా రైతాంగం తీవ్రమైన అప్పుల్లో కూరుకు పోయారన్నారు.ఆరుగాలం కష్టపడ్డ చేతికి చిల్లి గవ్వరాక రైతులు ఆందోళన చెందుతున్నారు అన్నారు.స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయకుండా అడ్డుకుంటున్నారని తీవ్రంగా ఆరోపించారు.ఎం ఎస్ పి చట్టం చేసి రైతాంగానికి పంటల విషయంలో మినిమం గ్యారంటీగా ఉండేటట్లు చూడాలని ఆయన డిమాండ్ చేశారు.ఢిల్లీలో రైతాంగం చాలా రోజులుగా ఆందోళన చేస్తే వారి డిమాండ్స్ ను అమలు చేస్తామని రాతపూర్వక హామీ ఇచ్చినా కేంద్ర ప్రభుత్వం పాలరమైన సాక్షిగా అబద్ధాలు చెబుతూ ఆ హామీ తుంగలతో కరన్నారు.రైతు సంఘం ఐక్యంగా ముందుకు వచ్చి పోరాడితేనే తమ సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు.రైతులు మూటి కట్టకపోతే రైతులను నిండా ముంచుతారని అన్నారు ఇప్పటికైనా ఐక్యంగా రైతులంతా పోరాటాల సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ(ఎం. ఎల్)మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి.రామకృష్ణ, జిల్లా నాయకులు కార్యదర్శి ఆర్.రమేష్,అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏ.ఐ.యు.కే.ఎస్ ) జిల్లా అధ్యక్షులు ఎస్. సురేష్, జిల్లా కార్యదర్శి బి. బాబన్న,అఖిలభారత వ్యవసాయ కార్మికసంఘం (ఏఐఏపికేఎంఎస్) జిల్లా ప్రధానకార్యదర్శి ఇ.రమేష్ ప్రసంగించగ అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏ.ఐ.యు.కే.ఎస్ ) జిల్లా నాయకులు ఆర్ దామోదర్,ఎం.లింబన్న,వి.భూమాగౌడ్, బి.బాలకిషన్,జి.కిరణ్,ఎం. మోహన్,ఏ.ఆశిస్,బి.సర్పంచ్ సాయిలు,జి. సాయరెడ్డి,బి.కిశోర్,ఎం.అనిస్,ఎస్.కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేసిన క్రాంతి కుమార్






మంథని, జూలై -02 (నేటిశు భోదయ) : మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ కు తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా నియమించకపోవడం వల్ల మనస్థాపనతో భారతీయ జనతా పార్టీ పెద్దపెల్లి జిల్లా అధికార ప్రతినిధి, మంథని మండల ఇన్చార్జి పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు పోతర వేన క్రాంతి కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## మదార్ వలి దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన ఈవో జీవి అరవిందారెడ్డి, వార్డు మెంబర్ జమీలా నాయబ్ రసూల్



నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి /పామూరు): 41 సంవత్సరాల పాటు విధి నిర్వహణలో మచ్చ లేకుండా పనిచేసిన షేక్ మదార్ వలి పామూరు ఎంపీడీవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ మంగళవారం పదవీ విరమణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పామూరు గ్రామపంచాయతీ కార్యదర్శి జివి అరవిందరెడ్డి, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు షేక్ జమీల నాయబ్ రసూల్ లు మదార్ వలి దంపతులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. శేష జీవితం సంతోషకర వాతావరణంలో కుటుంబ సభ్యులతో గడపాలని వారు సూచించారు

## జులై 9న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

**ఎం.శివ కుమార్**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకు మార్:జులై 2(నేటి శుభోదయ): జూలై 9న సార్వత్రిక సమ్మెలో భాగం అవుతున్నందున, ఆరోజు సమ్మెకు సంబంధించిన నోటీసును శ్రద్ధ నంద్ గంజిలో గల కూరగాయల హమాలి వర్కర్స్ యూనియన్,నైట్ వాచ్మెన్ వర్కర్స్ యూనియన్, మల్లె హమాలీ సంఘం వెజిటబుల్ ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ ల ఆధ్వర్యంలో సమ్మె నోటీసు మార్కెట్ కమిటీ సెక్రటరీకి ఇవ్వడమైనది.ఇందులో పాల్గొన్న వారిలో తెలంగాణ ప్రగతిశీల హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.శివకుమార్, కూరగాయల హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రాజు లతో పాటు నాయకులు రయీస్,షేక్ అహ్మద్ తదితరులు ఉన్నారు. అనంతరం ఎం.శివకుమార్ మాట్లాడుతూ మోడీ నాయకత్వంలో గల కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నదని,అందులో భాగంగానే నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చిందని, 44 చట్టాలను నాలుగు కోడులుగా మార్చడం వల్ల కార్మికుల ప్రయోజనాలను విస్మరించినట్లు అయిందని తెలిపారు.కార్మిక సంఘాలు పెట్టుకునే హక్కును,సమ్మె చేసే హక్కు,ఇతర కార్మిక సంక్షేమ హక్కులు నిర్వీర్యం చేయబడ్డాయని, కార్మిక శాఖ ను యాజమాన్యాల అనుకూలంగా కార్మికులను వేధించే విధంగా ఈ నాలుగు లేబర్ కోడులు రూపొందించాలని విమర్శించారు. ఈ నేపథ్యంలో కార్మిక సంఘాలు జాతీయస్థాయిలో సమ్మెకు పిలుపునివ్వడం జరిగింది. ఆ పిలుపులో భాగంగా జులై 9 నాడు జరిగే సమ్మెలో పాల్గొంటామని అందుకోసమే మార్కెట్ కమిటీ కి సమ్మె నోటీసు ఇచ్చామని తెలిపారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎం శివకుమార్ డిమాండ్ చేశారు.

# ఉపాధి సంబంధిత ప్రోత్సాహక పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**వరంగల్ ప్రాంతీయ పీఎఫ్ కమీషనర్ శ్రీనివాస్**

**99 వేల 446 కోట్ల వ్యయంతో 2 ఏండ్ల వ్యవధిలో 3.5 కోట్లకు పైగా ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యం**

**2025 ఆగస్టు 1 నుంచి 2027 జూలై 31 మధ్య సృష్టించబడిన ఉద్యోగాలకు పథకం వర్తింపు**

ఖమ్మం,(నేటి శుభోదయ): ఉపాధి సంబంధిత ప్రోత్సాహక (ఈ.ఎల్.ఐ.) పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ ప్రాంతీయ పీ.ఎఫ్. కమీషనర్ వై.డి. శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 99 వేల 446 కోట్ల ఆర్థిక వ్యయంతో 2 ఏండ్ల వ్యవధిలో 3.5 కోట్లకు పైగా ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఉపాధి సంబంధిత ప్రోత్సాహక పథకాన్ని ఆమోదించిందని, ఇందులో కోటి 92 లక్షల మంది తొలిసారిగా ఉద్యోగంలో ప్రవేశించే లబ్ధిదారులు ఉంటారని అన్నారు. ఉపాధి సంబంధిత ప్రోత్సాహక పథకంలో తొలిసారి ఉద్యోగంలోకి వచ్చేవారికి ప్రోత్సాహకం, యజమానులకు మద్దతు రెండు భాగాలు ఉంటాయని అన్నారు. తయారీ రంగంపై ప్రత్యేక దృష్టి సారించి ఈ పథకం అమలు చేస్తామని అన్నారు. ఈ పథకం ప్రయోజనాలు 2025 ఆగస్టు 1 నుంచి 2027 జూలై 31 మధ్య సృష్టించబడిన ఉద్యోగాలకు వర్తిస్తాయని అన్నారు. వ్యవస్థీకృత రంగాలలో కొత్తగా ఉద్యోగం లోకి వచ్చే వారికి ఒక నెల జీతం (గరిష్టంగా 15 వేల రూపాయల) రెండు విడతలుగా బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని, మొదటి విడత 6 నెలల సేవా అనంతరం, రెండవ విడత 12 నెలల సేవ, ఆర్థిక సాక్షరత కార్యక్రమం పూర్తి చేసిన తర్వాత అందిస్తామని, నెలకు లక్ష రూపాయల లోపు జీతం ఉన్నవారికి ఈ పథకం అమలు అవుతుందని, కోటి 92 లక్షల మంది లబ్ధిదారులకు ఈ పథకం అమలు చేస్తామని అన్నారు. యజమానులకు మద్దతు క్రింద అన్ని రంగాలలో ఉద్యోగాల సృష్టికి ప్రోత్సాహకాలు అందిస్తామని, ముఖ్యంగా తయారీ రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. ప్రతి కొత్త ఉద్యోగికి యజమానులకు నెలకు 3000 రూపాయల ప్రోత్సాహం రెండు సంవత్సరాల పాటు అందిస్తామని, తయారీ రంగానికి ఈ ప్రోత్సాహకాలు మూడు, నాలుగు సంవత్సరాలకు పొడిగించబడతాయని అన్నారు. 50 మందికి తక్కువ ఉద్యోగులు ఉన్న సంస్థలు కనీసం 2 కొత్త ఉద్యోగులను, 50 కంటే ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్న సంస్థలు కనీసం 5 మంది కొత్త ఉద్యోగుల నియమించి ఆరు నెలల పాటు నిరంతర సేవ చేస్తే ఈ పథకం అమలుకు అర్హులు అవుతారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి సంబంధిత ప్రోత్సాహక పథకం అర్హులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని మరింత సమాచారం కోసం వరంగల్ పిఎఫ్ కార్యాలయాన్ని సంప్రదించాలని వరంగల్ ప్రాంతీయ పీ.ఎఫ్ కమీషనర్ వై.డి. శ్రీనివాస్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జోన్ 2 బాసర లెవల్ పోలీస్ డ్యూటీ మీట్

**2025 కార్యక్రమంను ప్రారంభించిన పోలీస్ కమీషనర్ పాల్గొన్న నిజామాబాద్,జగిత్యాల్,నిర్మల్, అదిలాబాద్ పోలీస్ సిబ్బంది**






నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై02(నేటి శుభోదయ): పోలీస్ విధినిర్వహణలో సామర్థ్యం పెంచడానికి తెలంగాణా రాష్ట్రంలో రెండవ పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహణలో భాగంగా ఈ రోజు నిజామాబాద్ పోలీస్ కమిషనరేటులో కార్యాలయంలో జోన్ 2 బాసర లెవల్ పోలీస్ డ్యూటీ మీట్ - 2025 కార్యాక్రమం ( నిజామాబాద్,జగిత్యాల్, నిర్మల్, అదిలాబాద్ జిల్లాలు) పోలీస్ డిపార్ట్మెంట్ లో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల ద్వారా పోలీస్ విభాగంలో కానిస్టేబుల్ స్థాయి నుండి సి.ఐ స్థాయి వరకు పనిపద్దతులు మెరుగుపడి ఇన్వెస్టిగేషన్ స్థాయిలు పెరుగుతాయి, పనిలో పోటీతత్వం అలవాటుపడు తుంది. సైంటిఫిక్ ఇన్వెస్టిగేషన్, ఫారసిక్,ఫింగర్ ప్రింట్ ఇన్వెస్టిగేషన్ కోసం ఎంపికలో భాగంగా నేడు నిజామాబాద్ పోలీస్ కమీషనరేటులో నేరాలు జరిగినపుడు అట్టి నేరస్థలంలో సేకరించవలసిన నేర సమాచారం కోసం " పోలీస్ క్లూస్ " ఏ విధంగా సేకరించాల అనేదాని కోసం ఎంపిక పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా పోలీస్ హెడ్క్వార్టర్స్ గ్రౌండ్,పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యలయం, పోలీస్ కార్యాలయం యందు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సమక్షంలో సి.ఐలు,ఎస్.ఐలు సిబ్బందికి ఎంపిక పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఇందులో సైంటి ఫిక్ ఎయిడ్స్ టూ ఇన్వెస్టిగేషన్,కంప్యూటర్స్,డాగ్ స్క్వాడ్,ప్రొఫెషనల్ ఫోటోగ్రఫీ,ఎక్స్ ప్లోజింగ్,నార్కోటిక్,ఫింగర్ ప్రింట్స్,ఫోరెన్సిక్ మెడిసిన్,తదితర అంశాల కోసం ఎంపికలు నిర్వహించడం జరిగిందిలి.ఈ ఎంపికలు మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుంది.ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా చట్టాలను,సైన్సు ఇన్వెస్టిగేషన్ టూల్ గా మార్చుకోవడం కోసం తమను తాము మెరుగుపరుచుకుని ఉత్తమ ప్రతిభ కనబరచడం కోసం తద్వారా కన్వెన్షన్ పెంచడం కోసం ఈ పోటీలు ఉపయోగపడతాయని తెలిపారు.ఇందులో మంచి ప్రతిభ కనబర్చిన వారిని రాష్ట్ర స్థాయిలో జరిగే డ్యూటీ మీట్ కార్యాక్రమానికి పంపడం జరుగుతుంది అని తెలియజేయడం జరిగింది.ఈ కార్యాక్రమంలో నిజామాబాద్ అదనపు డి.సి.పి (అడ్మిన్) బస్వారెడ్డి,అదనపు డి.సి.పి (ఎ .ఆర్)రామ్ చందర్ రావ్, సి.సి.ఎస్. ఎ.సి.పి నాగవేంద్ర చారీ,జగిత్యాల్ , నిజామాబాద్,నిర్మల్, అదిలాబాద్ సి.ఐ.లు,ఎ.ఎస్.ఐలు తదితరులు పాల్గొన్నారు.



## పి డి ఎస్ యు ఆధ్వర్యంలో మొదటి రోజు డిగ్రీ - పీజీ కళాశాలల బంద్ విజయవంతం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై02(నేటి శుభోదయ): పెండింగ్ లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ నిధులు 7500 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్త డిగ్రీ,పీజీ ఇంజనీరింగ్ కళాశాలల మూడు రోజుల బంద్ పిలుపులో భాగంగా మొదటి రోజు నిజామాబాద్ నగరంలో గిరిరాజ్ కాలేజ్ , నిశిత,నలంద,ఎస్ ఎస్ ఆర్, గౌతమి,కేర్ కళాశాలలు బంద్ చేయటం జరిగింది మరి కొన్ని కళాశాలలు స్వచ్ఛందంగా బంద్ చేశారు.ఈ సందర్భంగా పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్ నిధులు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకపోవడం వలన పేద విద్యార్థుల సర్టిఫికెట్స్ కళాశాలలలో ఉంటున్నాయని, ఉన్నత చదువులకు పేద విద్యార్థులు దూరం అవుతున్నారని,ఫీజు రియంబర్స్మెంట్ పథకన్నీ ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వమే నేడు రీయంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసే ఆలోచనలో ఉందని,ఇంజనీరింగ్ కళాశాలల బి కేటగిరి సీట్లను కన్వీనర్ కోటాలో భర్తీ చేయాలని డోనేషన్స్ తీసుకునే కళాశాలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్, జిల్లా నాయకులు మనోజ్,హుస్సేన్, నగర నాయకులు సాయికిరణ్, దుర్గాప్రసాద్, కృష్ణ ,రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

**భూమి సునీల్ ను కలిసిన సిరికొండ వాసులు**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: జులై02(నేటి శుభోదయ): ప్రభుత్వ భూమిలో కబ్జాలో ఉండి నేటి వరకు పట్టాలు పొందని ఎంతోమంది గిరిజనులకు గత ప్రభుత్వం పోడుపట్టాలు ఇచ్చిందని కానీ ఇంకా లబ్ధి చేకూరని రైతులు గిరిజనులు చాలామంది ఉన్నారని వారందరికీ పోడు పట్టాలు ఇవ్వాలని ఎస్టీ కార్పొరేషన్ కార్యాలయం హైదరాబాద్ భూమి సునీల్ ని కోరగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చలు జరుగుతున్నాయని భూభారతిలో భాగంగా పూడు పట్టాలు లేని వారు దరఖాస్తులు చేసుకున్నారని 2014 కి ముందు ప్రభుత్వ భూమిలో కబ్జాలో ఉన్న వారికి తప్పక పోడు పట్టాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారని సిరికొండ మండలం జంగిలోడి తండా గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బుక్య గంగాధర్ తెలిపారు.

## నిజామాబాద్ డిస్టిక్ కిక్ బాక్సింగ్ అసోసియేషన్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: జులై02(నేటి శుభోదయ): తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన పోటీలో నిజామాబాద్ జిల్లా వాసులు అద్భుతంగా ప్రదర్శించారు.డిస్టిక్ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మాస్టర్ పొన్నూరు శ్రీనివాస్ మాట్లాడుతూ.మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పసుల కిష్టారెడ్డి గార్డెన్ లో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలు ఆదివారం అట్టహాసంగా ముగిశాయి. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి 500కుపైగా విద్యార్థులు హాజరయ్యారు. రెండోరోజు బాల,బాలి కలకు వేర్వేరుగా కిక్ బాక్సింగ్ పోటీలు జరిగాయి. నాలుగు సింథెటిక్ కోర్టుల్లో క్రీడాకారులు హెూరాహెూరీగా తలపడ్డారు.గెలుపొందిన వారికి తెలంగాణ ఉద్యోగుల సంఘం చైర్మన్ ఎ.పద్మాచారి పోటీలను ప్రారంభించి గెలుపొందిన విద్యార్థులకు పథకాలు అందజేశారు.కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ శ్రీని వాసులు,సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామాంజనేలు, నిజామాబాద్ జిల్లా డిస్టిక్ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ జిల్లా,ప్రధాన కార్యదర్శి పొన్నూరి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఫలితాల వివరాలు పాయింట్ ఫైట్- 74కేజీల విభాగంలో పన్నీరు సాయి సిద్ధార్థ ప్రథమ,-70 కేజీల విభాగంలో లావణ్య ప్రథమ, -50 కేజీల విభాగంలో సాయి సిద్ధ రెడ్డి ద్వితీయ,-47 కేజీల విభాగంలో కూన కేదార్ ద్వితీయ, 5 తృతీయ స్థానంలో అలాగే మరికొన్ని విభాగాల్లో విద్యార్థులు ప్రతిభచాటి ప్రథమ,ద్వితీయ,తృతీయ, స్థానాల్లో నిలిచి పతకాలు సాధించారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు



**రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో కలెక్టర్, సీపీ వెల్లడి**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 2(నేటి శుభోదయ): రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి,పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సంబంధిత అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం కలెక్టర్ అధ్యక్షతన రోడ్డు భద్రతా జిల్లా కమిటీ సమావేశం జరిగింది.పోలీస్, రవాణా,ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్,జాతీయ రహదారుల సంస్థ,జిల్లా వైద్యారోగ్య శాఖ,ఆర్టీసీ,రెడ్ క్రాస్ ప్రతినిధులు పాల్గొని రోడ్డు ప్రమాదాలను నిలువరించేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. జిల్లా మీదుగా ప్రధాన ఎన్ హెచ్ 44, ఎన్ హెచ్ 63 జాతీయ రహదారులు వెళ్తుండడం వల్ల తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటికి ఆస్కారం లేకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రదేశాలను ఇప్పటికే బ్లాక్ స్పాట్లుగా పరిగణిస్తూ,చేపట్టాల్సిన చర్యలపై ఇదివరకటి సమావేశాల్లో తీసుకున్న అన్ని నిర్ణయాలు అమలు అయ్యేలా.చూడాలన్నారు. ప్రమాదాలకు దారి తీస్తున్న కారణాలను గుర్తించి,వాటికి పరిష్కారం,ప్రత్యామ్నాయాలు అమలు చేస్తే చాలా వరకు ప్రమాదాలకు అడ్డుకట్ట పడుతుందని అన్నారు.ఈ దిశగా పోలీస్,ఆర్ అండ్ బీ, రోడ్ ట్రాన్స్పోర్ట్ తదితర శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు.ఇప్పటికే కొన్ని బ్లాక్ స్పాట్ల వద్ద చర్యలు చేపట్టిన ఫలితంగా 2023 సంవత్సరం నుండి పోలిస్తే రోడ్డు ప్రమాదాలు తగ్గుతూ వస్తున్నాయని అన్నారు. అయితే మరింత మెరుగైన చర్యలు తీసుకోవాలని, తద్వారా విలువైన నిండు ప్రాణాలు కాపాడినట్లు అవుతుందని సూచించారు. మూల మలుపులు, కల్వర్టులు, ఎత్తుపల్లాలు, రోడ్డు నిర్మాణం సరిగా లేకపోవడం వంటి వాటిని సరిచేసేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో వాహనదారులను అప్రమత్తం చేసేలా సైన్ బోర్డులు,లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా చర్యలు విధిగా పాటించేలా నిబంధనల పట్ల స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విస్తృత చర్యలు చేపట్టాలన్నారు. నిజామాబాద్,ఆర్మూర్,బోధన్ పట్టణాల్లోని ముఖ్య కూడళ్లు, ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా, ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. రోడ్లను ఆక్రమించుకుని బోర్డులు వంటి వాటిని ఏర్పాటు చేసిన దుకాణ యజమానులకు నోటీసులు జారీ చేసి వాటిని తొలగించాలని,రోడ్లపై వాహనాలు పార్కింగ్ చేయకుండా చూడాలన్నారు. ప్రధాన రహదారులపై ధాన్యం, మొక్కజొన్న వంటి వ్యవసాయ పంటలను ఆరబెడుతుండడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నందున రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు.జాతీయ రహదారులు,ప్రధాన మార్గాలలో ఎక్కడబడితే అక్కడ వాహనాలు నిలుపకుండా పర్యవేక్షణ జరపాలని అన్నారు.ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు,రెడ్ క్రాస్ ప్రతినిధి బుస్సా ఆంజనేయులు పాల్గొన్నారు.

## మట్టి తరలింపు ద్వారా ప్రభుత్వానికి 2 కోట్ల 47 లక్షల 99 వేల 500 ఆదాయం సమకూరింది

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి, జూలై -02 (నేటి శుభోదయ) : పెద్దపల్లి జిల్లాలోని చెరువులలో నుంచి ఇప్పటి వరకు 9 వేల 185 లారీ టిప్పర్ ట్రిప్పుల మట్టి తరలింపు ద్వారా 2 కోట్ల 47 లక్షల 99 వేల 500 రూపాయల ఆదాయం సమకూరిందని జిల్లాకలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఆదాయం ద్వారా సంబంధిత మండలాల్లో రోడ్లు పాఠశాలల అభివృద్ధికి ఖర్చు చేయడం జరుగుతుందని తెలిపారు. పెద్దపల్లి మండలంలోని చేతికుంట చెరువు, కల్వా చెరువు ద్వారా 330 లారీ టిప్పర్ ట్రిప్పులు, సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ గ్రామం షాంగై కుంట ద్వారా 71 లారీ టిప్పర్ ట్రిప్పులు, శ్రీరాంపూర్ మండలంలోని పందిళ్ళ గ్రామ చెరువు ద్వారా 1575 లారీ టిప్పర్ ట్రిప్పులు, ఓదెల మండలం లోని కొలనూరు గ్రామంలోని అప్పమాయ చెరువు ద్వారా 2125 లారీ టిప్పర్ ట్రిప్పులు, అలిమయ చెరువు ద్వారా 3713 లారీ టిప్పర్ ట్రిప్పులు, పెందుర్తి గ్రామంలోని ఊర చెరువు ద్వారా 1191 లారీ టిప్పర్ ట్రిప్పులు, మంథని మండలం సూరయ్యపల్లి గ్రామంలోని రెడ్డి చెరువు ద్వారా 180 లారీ టిప్పర్

## సంపాదకీయం

# ఘోర విషాదం

ఆసియాలోనే అతి పెద్ద పారిశ్రామికవాడ పాశమైలారంలో ఊహకందని ఘోర విషాద ఘటన చోటు చేసుకుంది. సోమవారం అక్కడి సిగాచి ఫార్మాస్యూటికల్ పరిశ్రమలోని రియాక్టర్ పేలి, క్షణాల్లో మంటలు వ్యాపించి పెద్ద సంఖ్యలో కార్మికులూ, ఉద్యోగులూ మరణించటం అందరినీ కలచివేసింది. పేలుడు సమయంలో వంద మందికి పైగా పనిచేస్తుండటం, కొద్దిమంది మాత్రమే సురక్షితంగా తప్పించుకోగలగటం, పలువురి ఆచూకీ లేకపోవటం గమనిస్తే కీడు శంకించాల్సి వస్తోంది. మొదట్లో 13 మంది మరణించినట్టు వెల్లడైనా గంటలు గడుస్తున్నకొద్దీ మృతుల సంఖ్య పెరుగుతోంది. పేలుడు ధాటికి సెకన్ల వ్యవధిలో కుప్పకూలిన రెండు మూడంతస్తుల భవనాలకు సంబంధించిన శిథిలాల తొలగింపు ప్రక్రియ కొనసాగుతుండటంతో ఇంతవరకూ 45 మంది మరణించారని ప్రకటించినా ఈ సంఖ్య మరింత పెరగవచ్చన్నది సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్నవారి అంచనా. శిథిలాల కింద కొందరైనా సజీవంగా ఉండొచ్చని చెబుతున్నారు. శరీరాలు ఛిద్రమై చాలా మృతదేహాలు గుర్తుపట్టడానికి వీల్లేనంతగా మారటం ప్రమాద తీవ్రతను తెలియజేస్తోంది. డీఎన్ఏ పరీక్షలు జరిగితే తప్ప మరణించినవారిని నిర్ధారించటం సాధ్యం కాదంటున్నారు. ఈ ఫ్యాక్టరీలో రెండు తెలుగు రాష్ట్రాల వారితో పాటు బెంగాల్, ఒడిశా, జార్ఖండ్, బిహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలవారు కూడా పనిచేస్తున్నారు. భారీ యెత్తున పరిశ్రమలు రావాలని, యువతకు ముమ్మరంగా ఉద్యోగావకాశాలు లభించాలని పాలకులు ఉవ్విళ్లూరుతున్నారు. మాకు ఏ రాష్ట్రమూ పోటీకాదు... ప్రపంచ దేశాలతోనే మా పోటీ అంటూ ఉత్సాహం ప్రదర్శిస్తున్నారు. మంచిదే. పరిశ్రమలు వస్తే, ఉత్పాదకత పెరిగితే, వేలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తే కొనుగోలు శక్తి పెరుగుతుంది. వృద్ధి రేటు పైపైకి ఎగబాకుతుంది. రాష్ట్రం సంపద్వంతం అవుతుంది. కానీ ఇదే స్థాయిలో భద్రతా ప్రమాణాలపై దృష్టి పెడుతున్నారా? ఆ అంశంలో దృష్టి కేంద్రీకరించే విభాగాలు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాయా? వాటిపై సరైన పర్యవేక్షణ ఉంటున్నదా? అసలు ఆ విభాగాల్లో తగినంత మంది సిబ్బంది ఉంటున్నారా? వీటన్నిటికీ లేదన్న సమాధానమే వస్తోంది. ఒక్క హైదరాబాద్, సంగారెడ్డి, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో ఉన్న పరిశ్రమల్లోనే గత అయిదేళ్లలో వేయికి పైగా ప్రమాదాలు సంభవించాయని గణాంకాలు చెబుతున్నాయి. అంటే ఏటా సగటున 200 ప్రమాదాలు! ఈ ప్రమాదాల్లో 1,500 మంది ప్రాణాలు కోల్పోయారని అంటున్నారు. గత 30 నెలల్లోనే 10 భారీ ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. వీటిల్లో అధిక భాగం పాశమైలారం, పటాన్‌చెరు ప్రాంతాల్లో జరగటం గమనించదగ్గ అంశం. ఈ ప్రమాదాల్లో ఆస్తి నష్టం గురించి చెప్పనవసరం లేదు. అధునాతన సాంకేతికతలు అభివృద్ధి చెందుతున్నాయి. వంద మంది చేసే పనిని అంతకన్నా చాలా తక్కువ వ్యవధిలో పది మంది సునాయాసంగా చేయగలిగేంతగా యాంత్రీకరణ జరిగింది. యాజమాన్యాలకు లాభాలు కూడా ఆ స్థాయిలోనే వస్తున్నాయి. కానీ సగటు కార్మికుడి భద్రత మాత్రం గాల్లో దీపంగా మారుతోంది. అయినా ఈ ఫ్యాక్టరీల్లో భద్రత భేషుగ్గా ఉందంటూ ధ్రువీకరణ పత్రాలు వస్తున్నాయి. సిగాచికి భద్రతా ప్రమాణాల్లో, వృత్తిగత ఆరోగ్య అంశాల్లో ఐఎస్ఓ సర్టిఫికెట్ కూడా వచ్చింది. అలాంటి చోట ప్రమాదం జరిగిందంటే ఎవర్ని నిందించాలి?

విఖ్యాత శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ మనిషి తన పట్లా, తన భద్రత పట్లా పట్టింపుతో ఉండటమే సకల సాంకేతికతల పరమార్థం కావాలని ఆకాంక్షించారు. కానీ లాభాల వేటలో ఇవేమీ పట్టడం లేదని ప్రమాదాల పరంపర చెబుతోంది. తరచుగా చోటు చేసుకుంటున్న చాలా పేలుళ్లు డ్రయ్యర్లు, రియాక్టర్లకు సంబంధించినవే కావటం గమనించదగ్గది. ఇప్పుడు ప్రమాదం జరిగిన సిగాచిలో గత డిసెంబర్‌లో తనిఖీలు నిర్వహించి, భద్రతా ప్రమాణాలు బాగున్నాయని అధికార గణం తేల్చింది. అదే చోట ఇప్పుడు ఇంత పెద్ద ప్రమాదం చోటుచేసుకున్నదంటే ఆ తనిఖీలు ప్రామాణికంగా లేవన్న సందేహం కలుగుతుంది. జరిగే ప్రమాదాలపై వెంటవెంటనే దర్యాప్తు, నిపుణుల ద్వారా అందుకు దారితీసిన లోటుపాట్ల నిర్ధారణ, బాధ్యుల్ని త్వరగా శిక్షించటం వంటివి జరిగితే తప్ప ఈ ప్రమాదాలు ఆగేలా కనబడటం లేదు. ఫ్యాక్టరీ యాజమాన్యాలతో మాట్లాడతారు సరే... అక్కడి కార్మికులనడిగి ప్రాణాంతక సమస్యలేమిటో తెలుసుకోవద్దా? తనిఖీలకెళ్లే అధికారుల జవాబుదారీతనాన్ని తేల్చి, ప్రమాదం జరిగిన పక్షంలో యాజమాన్యాలతోపాటు వారిని కూడా బాధ్యుల్ని చేసేలా చట్ట సవరణ జరిగితేనే, భారీ జరిమానాలు విధిస్తేనే పరిస్థితులు మెరుగుపడతాయి.

తెలంగాణలో దాదాపు 22,000 ఫ్యాక్టరీలుండగా వీటిల్లో 8 లక్షల మందికి పైగా పని చేస్తున్నారు. ఈ ఫ్యాక్టరీల్లో అత్యంత ప్రమాదకరమైనవి చాలానే ఉన్నాయి. వీటన్నిటిలో సగటు కార్మికుడి శ్రేయస్సుపై యాజమాన్యాలు దృష్టి పెట్టడం లేదని తరచు ఆరోపణలొస్తున్నాయి. ఈ ఏడాది ఇప్పటికే 163 ప్రమాదాలు జరిగాయని గణాంకాలు చెబుతున్నాయి.

ప్రమాదకరమైన ప్రక్రియల్లో పాలుపంచుకుంటున్న వారికి ఎక్కడెక్కడ ఎలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయో, ఏం చేస్తే వాటి నివారణ సాధ్యమయ్యేదో చెప్పే నిరంతర శిక్షణ జరుగుతోందా? ఆ రంగంలో జరిగే మార్పులపై కార్మికులకు అవగాహన కల్పిస్తున్నారా? భద్రత ఆడిట్ మాటేమిటి? లాభార్జన తప్ప దేనిపైనా శ్రద్ధలేని యాజమాన్యాలు కార్మికుల ప్రాణాలతో, ఆ ప్రాంత ప్రజల ప్రాణాలతో, పర్యావరణంతో చెలగాటం ఆడుతున్నట్టే. కఠిన చర్యలకు ఉపక్రమిస్తే తప్ప ఇలాంటివారు దారికి రారు.

# 12 శాతం శ్లాబ్‌ను ఎత్తివేసే యోచనలో జీఎస్టీ?

వస్తు సేవల పన్ను(జీఎస్టీ) శ్లాబులను హేతుబద్ధీకరించాలనే వాదనలను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తోందని విశ్వసనీయ వర్గాలు సమాచారం. కొన్ని నిత్యావసర వస్తువులపై జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించడం లేదా 12 శాతంగా ఉన్న శ్లాబ్‌ను పూర్తిగా తొలగించడం అనే కీలక ప్రతిపాదన చర్చలో ఉందని తెలుస్తుంది. పస్తుతం 12 శాతం జీఎస్టీ విధించే వస్తువుల్లో చాలా వరకు సాధారణ పౌరులు దైనందిన జీవితంలో ఉపయోగించే వస్తువులే కావడం గమనార్హం. మధ్యతరగతి, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు అధికంగా వినియోగించే ఉత్పత్తులు ఈ శ్లాబ్‌లో ఉన్నాయి. కేంద్ర పరిశీలనలో ఉన్న ప్రణాళికలో భాగంగా ఈ వస్తువులను తక్కువగా 5% పన్ను పరిధిలో వర్గీకరించాలని యోచిస్తోంది. తుది వినియోగదారులకు ఆయా వస్తువులను చౌకగా అందించాలనే లక్ష్యంతో ఈమేరకు నిర్ణయం తీసుకోబోతున్నట్లు తెలుస్తుంది.

ప్రభుత్వం 12% శ్లాబ్‌ను పూర్తిగా రద్దు చేసి ఆయా వస్తువుల్లో కొన్నింటిని ప్రస్తుతం దాని కంటే తక్కువగా ఉన్న 5% శ్లాబ్, కొన్నింటిని ఎక్కువగా 18% శ్లాబులోకి తీసుకెళ్లే అవకాశం కూడా ఉన్నట్లు కొందరు అభిప్రాయపడుతున్నారు. దీనిపై త్వరలో జరగనున్న 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ప్రొటోకాల్ ప్రకారం మండలి సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి ముందు 15 రోజుల నోటీసు అవసరం. అయితే ఈ నెలాఖరులో సమావేశాలు జరగవచ్చని విశ్వసనీయ వర్గాలు సూచిస్తున్నాయి. కేంద్ర ఆర్థిక మంత్రి అధ్యక్షతన రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో కూడిన జీఎస్టీ కౌన్సిల్‌కు పన్ను రేట్లలో మార్పులను సిఫారసు చేసే అధికారం ఉంది.




### 12 శాతం జీఎస్టీ శ్లాబ్‌లోని వస్తువుల వివరాలు..

ప్రాసెస్డ్ ఫుడ్: పాలు, జున్ను, వెన్న, నెయ్యి, ఫ్రోజెన్ మీట్.

డ్రైఫ్రుట్స్, గింజలు: బాదం, పిస్తా, అంజీర, ఖర్జూరం

నూనెలు: ఫిష్ ఆయిల్, లానోలిన్, పౌల్ట్రీ కొవ్వు.

టెక్స్‌టైల్, దుస్తులు: రూ.1,000 కంటే ఎక్కువ ధర కలిగిన దుస్తులు, సింథటిక్ నూలు

ఎలక్ట్రానిక్స్: మొబైల్ ఫోన్లు, ప్రింటర్లు, కంప్యూటర్ ఉపకరణాలు

ట్రావెల్ – హాస్పిటాలిటీ: బిజినెస్ క్లాస్ విమాన ప్రయాణం, నాన్ ఏసీ హోటళ్లు

నిర్మాణ సామగ్రి: సిరామిక్ టైల్స్, శానిటరీ వేర్

# తొక్కిసలాట ఘటన.. మరిన్ని చిక్కుల్లో ఆర్సీబీ!




బెంగళూరు: ఐపీఎల్ విజయోత్సవాల వేళ బెంగళూరు లోని చిన్నస్వామి స్టేడియం వద్ద చోటుచేసుకున్న తొక్కిసలాటలో 11 మంది మృతి చెందిన ఘటన తీవ్ర విషాదం నింపిన విషయం తెలిసిందే. ఆర్‌సీబీ జట్టు కప్పు గెలిచిన వెంటనే విజయోత్సవాలు జరపడం, దాదాపు 5 లక్షల మంది ఒక్కసారిగా అక్కడికి చేరుకోవడానికి జట్టు నిర్వాహకులు చేసిన ప్రకటనే కారణమంటూ ఇటీవల కర్ణాటక హైకోర్టు అభిప్రాయడింది. ఈ నేపథ్యంలో తాజాగా బీసీసీఐ అంబుడ్స్‌మెన్ షోకాజ్ నోటీసు జారీ చేయడం ఆర్సీబీని మరోసారి ఇబ్బందుల్లోకి నెట్టినట్లయింది. విజయోత్సవ వేడుకల్లో జట్టు తీవ్ర నిర్లక్ష్యం, మృతులు తదితర అంశాలపై రాతపూర్వక వివరణ ఇవ్వాలని ఫ్రాంఛైజీ, కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ లను బీసీసీఐ అంబుడ్స్‌మెన్ కమ్ ఎథిక్స్ ఆఫీసర్ విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ అరుణ్‌మిశ్రా ఆదేశించారు. ఐపీఎస్ అధికారి వికాస్ కుమార్ జూన్ 12న తమ ముందు దాఖలు చేసిన ఫిర్యాదుపై స్పందించేందుకు ఆర్సీబీ, కేఎస్‌సీఏలకు నాలుగు వారాలు గడువు విధించారు. మరోవైపు, ఈ విషాద ఘటనపై దర్యాప్తు పూర్తయ్యే వరకు ప్రస్తుత యజమానులు ఫ్రాంఛైజీని విక్రయించకుండా నిషేధించాలని ఫిర్యాదుదారు కోరినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనలో తీవ్రత దృష్ట్యా కేఎస్‌సీఏ, ఆర్సీబీలను ఫిర్యాదుదారు రాతపూర్వక సమాధానం కోరడం సముచితంగానే ఉందని బీసీసీఐ అంబుడ్స్‌మెన్ అభిప్రాయపడ్డారు. ఆర్సీబీ తీవ్ర నిర్లక్ష్యం, భద్రతా నిబంధనలను ఉల్లంఘించినట్లు ఫిర్యాదుదారు ఆరోపించారని.. దీనిపై జవాబుదారీతనం కోరారని పేర్కొన్నారు. అంతేకాకుండా ఫ్రాంఛైజీని రద్దు చేయాలని, ప్రస్తుతం కొనసాగుతున్న విక్రయ చర్చలను చెల్లనివిగా ప్రకటించాలని ఫిర్యాదుదారు కోరినట్లు జస్టిస్ మిశ్రా తన ఆదేశాల్లో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదుకు సంబంధించి కేఎస్‌సీఏ, ఆర్సీబీలు తమ లిఖితపూర్వక సమాధానాలను నాలుగు వారాల్లోగా దాఖలు చేయాలని, ఆ కాపీని ఫిర్యాదుదారునికీ సమర్పించాలని సూచించారు. అలాగే, మీకు ఎందుకు ఉపశమనం కలిగించాలో, నిబంధనల ప్రకారం మీ పిటిషన్‌ను ఎందుకు తిరస్కరించకూడదో కారణం చెప్పాలని అంబుడ్స్‌మెన్ అడిగారు. దీనిపై మీరు ఏదైనా వివరణ ఇవ్వాలనుకుంటే పది రోజుల్లోగా దాఖలు చేయాలన్నారు. ఫ్రాంఛైజీ జవాబుదారీతనం నుంచి తప్పించుకొనే అవకాశం ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్న దృష్ట్యా యథాతథ స్థితిని కొనసాగించాలని బీసీసీఐ అంబుడ్స్‌మెన్ ఆదేశించారు.

# పాక్ సరిహద్దుకు 'అపాచీ హెలికాప్టర్లు'..!

పాకిస్తాన్‌తో సరిహద్దుల్లో ఉగ్రవాద గూళ్లపై దాడులకు భారత సైన్యం ముందు నుంచి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. తాజాగా 'ఆపరేషన్ సిందూర్' తర్వాత సరిహద్దుల్లో రక్షణను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో, అత్యాధునిక ఆపాచీ ‌ూ‌ూ-64జు అటాక్ హెలికాప్టర్లను భారత్ మోహరించనుంది.

ఈ మేరకు ఇప్పటికే అమెరికాతో ఒప్పందం కూడా కుదుర్చుకుంది.

అమెరికా తయారీ ఆధునిక యుద్ధ హెలికాప్టర్లు 'అపాచీ ‌ూ‌ూ-64జు' లు ఈ నెలలో భారత్‌కు చేరనున్నాయి. మొదటి విడతగా మూడు హెలికాప్టర్లు జూలై నెలలో భారత్‌కి రానుండగా, మిగిలిన మూడు 2024 చివర్లో అందుబాటులోకి రానున్నాయి. మొత్తం 6 అపాచీల కొరకు భారత్ 2020లో అమెరికాతో 600 మిలియన్ డాలర్లు (అంటే సుమారు రూ. 5000 కోట్లు) విలువైన ఒప్పందాన్ని చేసుకుంది. ప్రారంభంగా 2024 మార్చిలోనే డెలివరీ పూర్తవ్వాల్సి ఉండగా, పలు లాజిస్టిక్ కారణాలతో ఈ ప్రక్రియ ఆలస్యం అయింది. ఇప్పుడు తిరిగి ప్రక్రియ వేగాన్ని పుంజుకుంటోంది.

అపాచీ ‌ూ‌ూ-64జు' ప్రత్యేకతలు ఏమిటంటే?

డబుల్ టర్బైన్ ఇంజిన్ వున్న ఈ హెలికాప్టర్, అధిక ఎత్తుల్లో కూడా ఫుల్ సామర్థ్యంతో పనిచేస్తుంది. %ఎవశ్రీశ్రీటఅతీవ% మిసైల్‌లు, 70ఎంఎం రాకెట్లు, 30ఎంఎం గన్ వంటి శక్తివంతమైన ఆయుధ వ్యవస్థలతో లభిస్తుంది. పగటి , రాత్రి ఆపరేషన్లలో కూడా సమర్థంగా పనిచేయగల సామర్థ్యం ఉంది. రియల్ టైమ్ టార్గెట్ ట్రాకింగ్, హైవిజన్ నైట్ వియన్ టెక్నాలజీ వంటి ఆధునిక ఫీచర్లు ఉన్నాయి. ఇది అత్యంత ఖచ్చితంగా లక్ష్యాలను తాకే సామర్థ్యం కలిగి ఉండటంతో పాటు, శత్రు వాహనాలు, బంకర్లు, ట్యాంకులు వంటి వాటిని ధ్వంసం చేయగలదు.

ఎక్కడ మోహరించనుంది?

ఈ అపాచీలను ప్రత్యేకంగా సైనిక అవసరాల కోసం ఇండియన్ ఆర్మీకి అప్పగిస్తున్నారు. ముఖ్యంగా పాక్ సరిహద్దుల్లో, జమ్ము-కాశ్మీర్ ప్రాంతాల్లో తీవ్రమైన ఉగ్రవాద దాడులు, చొరబాట్ల నేపథ్యంలో ఈ హెలికాప్టర్ల మోహరింపు కీలకంగా మారింది. ఇప్పటికే లడఖ్, పంజాబ్, జమ్మూకాశ్మీర్ తదితర ప్రాంతాల్లో అపాచీ హెలికాప్టర్ల కోసం ప్రత్యేక హ్యాంగర్లు సిద్ధం చేస్తున్నారు.



అమెరికాతో కూటమి బలపడుతోందా?

అవును. ఇటీవల భారత్-అమెరికా సంబంధాలు స్ట్రాటజిక్ పరంగా మరింత బలపడుతున్నాయి. డ్రోన్ ఒప్పందాలు, జెట్ ఇంజిన్ సహకారం, మిలిటరీ టెక్నాలజీ షేరింగ్ వంటి అంశాలతో పాటు, అపాచీల డెలివరీ కూడా రెండువైపుల నమ్మకాన్ని ప్రతిబింబిస్తోంది. పాక్ నుంచి వచ్చే ముప్పు, %‌ూాజ% వద్ద తరచూ జరిగే ఉగ్రదాడులు, డ్రోన్ చొరబాట్లను దృష్టిలో ఉంచుకుని అపాచీల మోహరింపు నిర్ణయాత్మకంగా భావించవచ్చు. అత్యాధునిక ఆయుధాల చేతిలో ఉండటం సైనికుల ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తుంది. ప్రత్యేకించి పహాడీ ప్రాంతాల్లో, అపాచీల ప్రభావం శత్రువులపై మరింత భయాందోళనను కలిగించేలా ఉంటుంది.

### ఆకస్మిక మరణాలకు, కొవిడ్ వ్యాక్సిన్‌లతో
# సంబంధం లేదు : కేంద్రం




న్యూఢిల్లీ : ఆకస్మిక మరణాలకు, కొవిడ్ వ్యాక్సిన్‌లతో ఎటువంటి సంబంధం లేదని కేంద్రం ప్రభుత్వం స్పష్టం చేసింది. దేశంలో ఇటీవల భారీగా సంభవిస్తున్న ఆస్మిక మరణాలపై ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసిఎంఆర్), నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (ఎన్‌సిడిసి), ఎయిమ్స్ అధ్యయనం నిర్వహించాయి. ఈ మరణాలకు కొవిడ్ వ్యాక్సిన్‌లతో ఎటువంటి సంబంధంలేదని అధ్యయనంలో తేలినట్లు స్పష్టం చేశాయి. ఈ అధ్యయనాల నివేదికలను కేంద్ర ఆరోగ్య శాఖ బుధవారం విడుదల చేసింది. దేశంలోని పలు అనేక ఏజన్సీల ద్వారా ఆకస్మిక మరణాల విషయాన్ని పరిశోధించామని తెలిపింది. భారతదేశంలో కొవిడ్ వ్యాక్సిన్లు సురక్షితమైనవి, ప్రభావవంతమైనవని ఐసిఎంఆర్, ఎన్‌సిడిసి = అధ్యయనాలు పేర్కొన్నాయి. అరుదుగా మాత్రమే తీవ్రమైన దుష్ప్రభావాలను కలిగి ఉన్నాయని ధృవీకరించాయి. జన్యుశాస్త్రం, జీవనశైలి, ముందుగా ఉన్న ఆరోగ్య పరిస్థితులు, కొవిడ్ -19 అనంతర సమస్యలు సహా అనేక రకాల కారణాల వల్ల ఆకస్మిక గుండె మరణాలు సంభవించవచ్చని పేర్కొంది. ముఖ్యంగా 18-45 సంవత్సరాల మధ్య వయస్సుగల యువకులలో, ఆకస్మిక మరణాల వెనుకగల కారణాలను తెలుసుకునేందుకు ఐసిఎంఆర్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎపిడెమియాలజీ (ఎన్‌ఐఇ), ఎన్‌సిడిసి కలిసి పనిచేశాయి. కారణం తెలుసుకునేందుకు విభిన్న పరిశోధనర విధానలను ఉపయోగించి రెండు అధ్యయనాలు చేపట్టాయి. గత ఆరోగ్య డేటా ఆధారంగా రెండు ప్రస్తుత ఆరోగ్య వివరాలను దర్యాప్తు చేశాయి.

2023 మే-ఆగస్ట్ మధ్య 19 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని పలు ఆస్పత్రుల్లో సర్వే చేశాయి. ఆరోగ్యంగా కనిపించినప్పటికీ 2021 అక్టోబర్ నుండి 2023 మార్చి మధ్య ఆకస్మికంగా మరణించిన వారి డేటాను పరిశీలించాయి. వీటిని అధ్యయనం చేసిన తర్వాత కొవిడ్ వ్యాక్సిన్‌తో ఆకస్మిక మరణాల ప్రమాదం లేదని స్పష్టంగా చూపాయి. నిశ్చయాత్మక ఆధారాలు లేకుండా ఊహాజనిత వాదనలు, కొవిడ్ సమయంలో లక్షలాది మంది ప్రాణాలను రక్షించడంలో కీలక పాత్ర పోషించిన వ్యాక్సిన్లపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉందని పేర్కొంది.

కాగా, కర్ణాటకలోని హసన్ జిల్లాలోనే గత నెల గుండెపోటుతో 20మందికి పైగా మరణించారని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇటీవల తెలిపారు. కొవిడ్ 19 వ్యాక్సిన్‌ను త్వరితంగా ఆమోదించడం, ప్రజలకు పంపిణీ చేయడం కూడా మరణాలకు కారణం కావచ్చని ఆయన అన్నారు.

### పూర్తిగా యుద్ధం ముగిస్తేనే
# కాల్పుల విరమణకు సిద్ధం

తేల్చి చెప్పిన హమాస్ కైరో : గాజాలో పూర్తి స్థాయిలో యుద్ధాన్ని ముగిస్తామంటేనే కాల్పుల విరమణకు అంగీకరిస్తామని హమాస్ బుధవారం తేల్చి చెప్పింది. గాజాలో 60రోజుల పాటు కాల్పుల విరమణకు ఇజ్రాయిల్ అంగీకరించిందని, అలాగే పరిస్థితులు మరింత అధ్వాన్నమవకుండా ముందుగానే ఒప్పందాన్ని అంగీకరించాలంటూ మంగళవారం ట్రంప్ కోరారు. త్వరగా ఒప్పందాన్ని కుదుర్చుకోవాలంటూ ట్రంప్ ఇరు పక్షాలపై ఒత్తిడి తెస్తున్నారు. ఈ 60రోజుల కాల వ్యవధిలో పూర్తి స్థాయిలో యుద్ధాన్ని ఆపే దిశగా కసరత్తు చేయాలని ట్రంప్ సూచిస్తున్నారు. అయితే ఇందుకు ఇజ్రాయిల్ అంగీకరించడం లేదు. హమాస్ ఓటమే తమ లక్ష్యమని చెబుతోంది. హమాస్ కూడా బుధవారం తన వైఖరిని స్పష్టం చేసింది. ఈనేపథ్యంలో అసలు ఒప్పందం వుంటుందా లేదా అనే అంశంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి తాము చాలా సీరియస్‌గానే వున్నామని హమాస్ అధికారి తాహెర్ అల్ నునూ చెప్పారు. అయితే ఈ దిశగా చేపట్టే ఏ చర్య అయినా యుద్ధాన్ని పూర్తిగా నిర్మూలించేలా వుండాలని స్పష్టం చేశారు. కైరోలో ఈజిప్ట్, కతార్ మధ్యవర్తులతో హమాస్ ప్రతినిధి బృందం సమావేశం కానుంది. యుద్ధాన్ని ముగించి, గాజా నుండి ఇజ్రాయిల్ వైదొలగితేనే మిగిలిన 50మంది బందీలను విడుదల చేస్తామని హమాస్ చెప్పింది. హమాస్ తన ఆయుధాలతో సహా లంగిపోవాలని, నిరాయుధులైన తర్వాత ప్రవాసం వెళ్ళిపోవాలని అప్పుడే యుద్ధం ఆగుతుందని ఇజ్రాయిల్ చెబుతోంది. దీనికి హమాస్ తిరస్కరిస్తోంది. 60రోజుల డీల్ కుదుర్చుకుంటే గాజా నుండి పాక్షికంగా వైదొలగుతామని, మానవతా సాయం కూడా పెరుగుతుందని ఇజ్రాయిల్ అధికారి ఒకరు



తెలిపారు. కాల్పుల విరమణ ఒప్పందానికి మధ్యవర్తిత్వం వహించేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంసిద్ధత వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన తన సామాజిక మాధ్యమ వేదిక ట్రూత్ సోషల్‌లో ఒక పోస్ట్ పెట్టారు. కాగా ట్రంప్ పోస్ట్‌పై ఇజ్రాయిల్, హమాస్‌లు అధికారికంగా ఇంకా స్పందించలేదు. అమెరికా అధ్యక్షుడిగా తాను బాధ్యతలు చేపట్టడానికి ముందే కాల్పుల విరమణను పాటించడం సహా యుద్ధాన్ని ఆపేసేందుకు ఇజ్రాయిల్ సంసిద్ధత వ్యక్తం చేసిందని ట్రంప్ చెప్పుకొచ్చారు. అయితే అదంత వట్టిదే అని తేలిపోయింది. మరి తాజాగా ప్రకటన చేసిన నేపథ్యంలో పరిణామాలు ఎలా వుంటాయో చూడాల్సి వుంది. కాగా ట్రంప్ వచ్చే సోమవారం శ్వేతసౌధంలో ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహుతో సమావేశమయ్యే అవకాశం ఉంది. గాజాపై సాధ్యమైనంత త్వరగా కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకోవాలని నెతన్యాహుకు గట్టిగా చెబుతానని ట్రంప్ తన ఫ్లోరిడా పర్యటనలో విలేకరులకు చెప్పారు. ట్రంప్ ప్రకటనపై ఇజ్రాయిల్ అధికారికంగా ఎలాంటి స్పందన తెలియజేయనప్పటికీ అపరిష్కృత అంశాలు అనేకం ఉన్నాయని ఇజ్రాయిల్ అధికారులు గుర్తు చేశారు.

# ఫౌజీ'లో మిర్చి జై ని చూడబోతున్నామా?



ఎట్టకేలకు జై తరహా లుక్‌లో ప్రభాస్ కనిపించబోతున్నట్లు సమాచారం అందుతోంది. ప్రభాస్ 'బాహుబలి'కి ముందు చేసిన సినిమాల్లో లుక్ సింపుల్ అండ్ స్వీట్‌గా ఉండేది. కానీ బాహుబలి, సాహో, రాధేశ్యామ్ ఇలా ఈ మధ్య కాలంలో చేసిన సినిమాల్లో లుక్ విభిన్నంగా ఉంటూ వచ్చింది. కానీ చాలా మంది అభిమానులు ప్రభాస్ వింటేజ్ లుక్‌ను ఇష్టపడుతున్నారు. ముఖ్యంగా మిర్చి సినిమాలో జై పాత్రలో ప్రభాస్ లుక్‌ను ప్రతి ఒక్క అమ్మాయి ఇష్టపడుతుంది అనడంలో సందేహం లేదు. జై లాంటి అబ్బాయి తమ జీవితంలో ఉండాలని చాలా మంది అమ్మాయిలు కోరుకుంటారు. చాలా మంది అబ్బాయిలు కూడా మనలో ఒకడు జై అన్నట్లుగా ఫీల్ అవుతారు. అలాంటి జై లుక్ లో మళ్లీ ప్రభాస్ ఎప్పుడు కనిపిస్తాడు అంటూ అభిమానులు ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకు జై తరహా లుక్‌లో ప్రభాస్ కనిపించబోతున్నట్లు సమాచారం అందుతోంది. ప్రభాస్ ప్రస్తుతం మారుతి దర్శకత్వంలో చేస్తున్న 'రాజాసాబ్' సినిమాలో మాస్ లుక్‌లో కనిపించబోతున్నాడు. కానీ ఫౌజీ సినిమాలో మాత్రం కాస్త క్లాస్‌గా, వింటేజ్ లుక్‌లో ప్రభాస్ కనిపించబోతున్నాడు అంటూ గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. తాజాగా ప్రభాస్ లుక్ ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అందులో ప్రభాస్‌ను చూస్తూ ఉంటే దశాబ్ద కాలం వెనక్కి వెళ్లినట్లు ఉందని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ప్రభాస్ మిర్చిలో జై పాత్రలో ఎలా కనిపించాడో అలాగే ఈ లుక్‌లో కనిపిస్తున్నాడు అంటూ అభిమానులతో పాటు ప్రతి ఒక్కరూ అంటున్నారు. ఫౌజీ సినిమా షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది. ఆ సినిమా షూటింగ్ సందర్భంగానే ఈ ఫోటో దిగి ఉంటాడని, ఆ ఫోటో కాస్త సోషల్ మీడియాలో వైరల్ అవుతుందని అంటున్నారు. ఫౌజీలో ఖచ్చితంగా ఈ లుక్‌తో కనిపిస్తాడని, తద్వారా సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంటుంది అనే విశ్వాసం వ్యక్తం అవుతోంది. సోషల్ మీడియాలో ఈ సినిమా గురించి రకరకాలుగా పుకార్లు షికార్లు చేస్తున్నాయి. కానీ ఇప్పటి వరకు దర్శకుడు హను రాఘవపూడి అధికారికంగా ప్రకటన చేయడం కానీ, లుక్ రివీల్ చేయడం కానీ చేయడం లేదు. ముందు ముందు ఈ సినిమాను ఓ రేంజ్‌లో ప్రమోట్ చేస్తామని మాత్రం ఆ మధ్య ఒక ఇంటర్వ్యూలో మేకర్స్ ప్రకటించారు. ప్రభాస్‌కు జోడీగా ఈ సినిమాలో సోషల్ మీడియా ద్వారా పాపులారిటీని సొంతం చేసుకున్న ఇమాన్వి హీరోయిన్‌గా నటిస్తుంది. సీతారామం సినిమా తర్వాత హను రాఘవపూడి నుంచి రాబోతున్న సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. కచ్చితంగా పాన్ ఇండియా కంటెంట్‌తో ఈ సినిమా రూపొందించే సత్తా హను రాఘవపూడికి ఉంది. అందుకే ఈ సినిమాతో మరోసారి హను రాఘవపూడి తన సత్తా చాటబోతున్నాడు. న్యూ ఏజ్ లవ్ స్టోరీస్‌ను విభిన్నంగా చూపించడంలో హనుకి ప్రత్యేకమైన శైలి ఉంది. అందుకే ఈ సినిమాలో ప్రభాస్ లుక్‌తో పాటు, పాత్ర విషయంలోనూ అభిమానుల్లో అంచనాలు భారీగా ఉన్నాయి. రాజాసాబ్ సినిమా విడుదల వాయిదా పడుతున్న నేపథ్యంలో ఫౌజీ ముందే వస్తుందా అనే చర్చ జరుగుతోంది. ఈ ఏడాదిలో ఫౌజీ విడుదల చేయాలని ప్రభాస్ అభిమానులు కోరుతున్నారు. మరి రిలీజ్ ఎప్పుడు ఉంటుందో చూడాలి.






# డాన్ లీతో టాలీవుడ్ హీరో తరుణ్



తెలుగు బుల్లితెరపై బాలనటుడిగా నిరూపించుకుని, 2000లో నువ్వే కావాలి చిత్రంతో కథానాయకుడు అయ్యాడు తరుణ్. కెరీర్ లో 35 సినిమాల్లో నటించిన తరుణ్ 4 తమిళంలో, 2 మలయాళంలో మిగిలినవి తెలుగులో చేసాడు. 1990లో వచ్చిన మనసు మమత బాలనటుడిగా ఆరంగేట్ర చిత్రం. తొలి చిత్రంతోనే తన నటనకు నంది అవార్డును గెలుచుకున్నాడు. 1990లో అంజలి చిత్రానికి గాను ఉత్తమ బాలనటుడిగా జాతీయ చలనచిత్ర అవార్డును కూడా అందుకున్నారు. నువ్వే కావాలి, ప్రియమైన నీకు చిత్రాలతో లవర్ బోయ్ ఇమేజ్ ని సొంతం చేసుకున్న తరుణ్ పలు బ్లాక్ బస్టర్ చిత్రాల్లో నటించాడు. తరుణ్ సినీ కుటుంబానికి చెందిన వాడు. తండ్రి ఎస్ చక్రపాణి –తల్లి రోజా రమణి నటులుగా రాణించారు. అందుకే తరణ్ ఎల్లప్పుడూ ప్రతిభావంతుడైన నటుడిగా నిరూపించుకునేందుకు అంతగా శ్రమించలేదు.కానీ కొన్ని ఊహించని కారణాలతో తరుణ్ కెరీర్ పరంగా వెనకబడ్డాడు. ఒకానొక దశలో సరైన సక్సెస్ లేక, అవకాశాల్లేక ఇబ్బందులను ఎదుర్కొన్నాడు. అయితే కంబ్యాక్ కోసం చాలా ప్రయత్నించిన తరుణ్ కి ఆశించినది లభించలేదు. చాలా గ్యాప్ తర్వాత 2018లో ఇది నా లవ్ స్టోరి అనే చిత్రంలో నటించాడు. అంతకుముందు 2014లో యుద్ధం, వేట అనే రెండు చిత్రాలలోను నటించాడు. కానీ ఇవేవీ అతడికి బ్రేక్ నివ్వలేదు. ప్రస్తుతం అతడు సొంత వ్యాపారాల్లో బిజీగా ఉన్నాడు. తరుణ్ ప్రస్తుతం అమెరికాలోని లాస్ వెగాస్ నగరంలో విహార యాత్రలో ఉన్నాడు. అక్కడ దక్షిణ కొరియా స్టార్ హీరో డాన్ లీతో ఫోటో దిగి దానిని సోషల్ మీడియాలో షేర్ చేసాడు. ప్రభాస్ –సందీప్ రెడ్డి వంగా స్పిరిట్ లో డాన్ లీ నటిస్తారనే ప్రచారం జరుగుతోంది. అయితే దర్శకనిర్మాతలు దీనిని అధికారికంగా ప్రకటించలేదు. ట్రైన్ టు బుసాన్, ది అవుట్‌లాస్, ది గ్యాంగ్‌స్టర్, ది కాప్, ది డెవిల్ సహా పలు భారీ బ్లాక్ బస్టర్ చిత్రాల్లో డాన్ లీ నటించారు.

# రసవత్తరంగా దీపావళి బాక్సాఫీస్ ఫైట్..?



తెలుగు రాష్ట్రాల్లో అయితే ఇయర్ మొదట్లో వచ్చే సంక్రాంతి నుంచి ఇయర్ ఎండింగ్ వచ్చే క్రిస్ మస్ వరకు పండగకి సినిమాల రిలీజ్ టార్గెట్ చేసుకుని వస్తాయి పండగ వచ్చింది అంటే సినిమాల రిలీజ్ లతో ఆ పండుగ శోభని మరింత పెంచుతారు. తెలుగు రాష్ట్రాల్లో అయితే ఇయర్ మొదట్లో వచ్చే సంక్రాంతి నుంచి ఇయర్ ఎండింగ్ వచ్చే క్రిస్ మస్ వరకు పండగకి సినిమాల రిలీజ్ టార్గెట్ చేసుకుని వస్తాయి. సంక్రాంతి తర్వాత దసరా కి ఫైట్ బాగుంటుంది. క్రిస్మస్ రేసులో కూడా సినిమాల హంగామా తెలిసిందే. ఐతే అదే క్రమంలో దీపావళికి కూడా సినిమాల మధ్య పోటీ ఏర్పడుతుంది. అంతకుముందు ఏమో కానీ లాస్ట్ ఇయర్ దీపావళికి 3 సినిమాలు రిలీజ్ అవగా అవన్నీ సక్సెస్ అయ్యాయి. తెలుగు యువ హీరో కిరణ్ అబ్బవరం నటించిన క, దుల్కర్ సల్మాన్ చేసిన లక్కీ భాస్కర్ తో పాటు కోలీవుడ్ హీరో శివ కార్తికేయన్ నటించిన అమరన్ కూడా సూపర్ హిట్ అయ్యింది. ఐతే ఈసారి కూడా అదే తరహాలో సినిమాలు పోటీకి దిగుతున్నాయని తెలుస్తుంది. దీపావళికి కానుకగా మళ్లీ కిరణ్ అబ్బవరం కె ర్యాంప్ ని రిలీజ్ ఫిక్స్ చేసుకున్నాడు. ఆల్రెడీ లాస్ట్ దీపావళికి క తో వచ్చి హిట్ అందుకున్న కిరణ్ అబ్బవరం ఈసారి కె ర్యాంప్ తో మరో హిట్ టార్గెట్ పెట్టుకున్నాడు. ఇక ఈసారి కిరణ్ తో పోటీ పడేందుకు కోలీవుడ్ యువ హీరో ప్రదీప్ రంగనాథ్ దిగుతున్నాడు. అంతకుముందు లవ్ టుడే ఈమధ్యనే వచ్చిన డ్రాగన్ సినిమాలతో ప్రదీప్ తెలుగులో కూడా సూపర్ ఫాలోయింగ్ ఏర్పరచుకున్నాడు. ఆ హీరోతో మైత్రి మేకర్స్ నిర్మిస్తున్న బైలింగ్వెల్ సినిమా డ్యూడ్ దీపావళికి రిలీజ్ ఫిక్స్ చేశారు. కిరణ్ కె ర్యాంప్, ప్రదీప్ రంగనాథ్ డ్యూడ్ తో పాటు సూర్య ఆర్జె బాలాజి కాంబోలో వస్తున్న కరుప్పు కానీ.. కార్తి సర్దార్ 2 కానీ రిలీజ్ అయ్యే అవకాశాలు ఉన్నాయట. ఇద్దరిలో ఒకరు వస్తే మరొకరు ఆగే ఛాన్స్ ఉంది. సో కిరణ్ అబ్బవరంతో పాటు తమిళ హీరోలు పోటీకి దిగుతున్నారు. మరి ఈ ఇంట్రెస్టింగ్ ఫైట్ లో ఈసారి ఎవరు గెలుస్తారు. తెలుగు ఆడియన్స్ కి ఏ సినిమా ఎంటర్టైన్మెంట్ అందిస్తుంది అన్నది చూడాలి. తెలుగు ప్రేక్షకులకు నచ్చితే అది డబ్బింగ్ సినిమానా స్ట్రైట్ సినిమానా అన్నది చూడరు. అలా ఇంతకుముందు చాలా సినిమాలు అద్భుతాలు సృష్టించాయి. మరి ఈసారి ఏం జరుగుతుందో చూడాలి.

# తీర్చిదిద్దిన శిల్పంలా మౌని







మౌని రాయ్ పరిచయం అవసరం లేదు. నాగిన్ బ్యూటీ గోల్డ్ అనే చిత్రంతో బాలీవుడ్‌లో అడుగుపెట్టి, అటుపై కేజీఎఫ్ లో స్పెషల్ నంబర్ తో సౌత్ లో అడుగుపెట్టింది. మౌని ఇంతకుముందు రణబీర్ బ్రహ్మాస్త్ర లోను తన అతిథి పాత్రతో ఆకట్టుకుంది. ఇక దిశా పటానీతో స్నేహం కారణంగాను మౌని రాయ్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. బుల్లితెర నుంచి వెండితెరకు పరిచయమైన ఈ అమ్మడు కెరీర్ పరంగా ఫుల్ స్వింగ్‌లో ఉంది. మరోవైపు సోషల్ మీడియాల్లోను మౌని అన్ స్టాపబుల్ గా దూసుకుపోతోంది. ముఖ్యంగా ఇన్ స్టా వేదికగా భారీ ఫాలోయింగ్ ఉన్న తారల్లో ఒకరిగా మౌని పాపులరైంది. తాజాగా ఈ భామ నాచు రంగు ట్రెడిషనల్ దుస్తుల్లో గుబులు రేపుతున్న ఫోటోలు ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. స్లీవ్‌లెస్ బ్లౌజ్ .. బ్రాలెట్–స్టైల్ తో మౌని ఇంటర్నెట్ ని కిల్ చేసింది. అయితే తన టోన్డ్ దేహశిరుల్ని కవర్ చేసేందుకు చీర కానీ, దుపట్టా కానీ ఎంతమాత్రం సహకరించలేదు. ఈ కొత్త లుక్ లో మౌని అందచందాలకు యువతరం ఫిదా అయిపోతోంది. ప్రస్తుతం ఈ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది. మౌని ప్రస్తుత కెరీర్ మ్యాటర్ కి వస్తే.. తదుపరి మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ చిత్రం విశ్వంభరలో ఒక ప్రత్యేక పాటలో కనిపించనుది. ఈ భారీ ఫాంటసీ డ్రామా మూవీని పాన్ ఇండియా మార్కెట్లో రిలీజ్ చేయాలనేది ప్లాన్. జాతీయ అవార్డు గ్రహీత ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

# చీరకట్టులో వయ్యారాల జాబిల్లి.. చూపులతో మెస్మరైజ్ చేస్తోన్న కేరళ కుట్టి..







అనుపమ పరమేశ్వరన్..తెలుగు ప్రేక్షకులకు ఇష్టమైన హీరోయిన్. చూడచక్కని రూపం.. అందమైన చిరునవ్వు.. ఉంగరాల ముంగురులతో మెస్మరైజ్ చేస్తోన్న ఈ వయ్యారి.. ఇప్పటివరకు తెలుగులో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ఇక ఇప్పుడు జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ చిత్రంతో అడియన్స్ ముందుకు రాబోతుంది. తాజాగా ఈ అమ్మడు ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. అనుపమ పరమేశ్వరన్.. దక్షిణాది సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అవసరంలేని పేరు. ప్రేమమ్ తో సినీరంగంలోకి అడుగుపెట్టిన ఈ అమ్మడు మొదటి తోనే కట్టిపడేసింది. ఈ మూవీతో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. దీంతో బ్యాక్ టూ బ్యాక్ అవకాశాలు అందుకుంటూ తక్కువ సమయంలోనే బిజీ హీరోయిన్ గా మారింది. శతమానం భవతి తో తెలుగు తెరకు పరిచయమైంది అనుపమ పరమేశ్వరన్. ఆ తర్వాత తెలుగు, తమిళం, మలయాళం భాషలలో యంగ్ హీరోలతో జత కట్టింది. బ్యాక్ టూ బ్యాక్ హిట్ చిత్రాల్లో నటించినప్పటికీ ఈ బ్యూటీకి స్టార్ హీరోలతో నటించే ఛాన్స్ మాత్రం రాలేదు. ఇక ఇప్పుడు లేడీ ఓరియెంటెడ్ లకు గ్రీన్ సిగ్నల్ ఇస్తుంది. ప్రస్తుతం తెలుగులో పరదా చిత్రంలో నటిస్తుంది. ఈ తోపాటు మలయాళంలో జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ చిత్రంలో నటిస్తుంది. అయితే ఈ కు సెన్సార్ బోర్డ్ సర్టిఫికెట్ నిరాకరించడం ఇప్పుడు మలయాళీ చిత్రపరిశ్రమలో చర్చనీయాంశమైంది. సెన్సార్ బోర్డ్ తీరుపై మలయాళీ చిత్రపరిశ్రమ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతో విడుదలకు ముందే అనుపమ వివాదంలో చిక్కుకుంది. మరోవైపు ఈ మూవీ ప్రమోషన్లలో పాల్గొంటుంది అనుపమ. ఈ క్రమంలో తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోస్ ఆకట్టుకుంటున్నాయి. బేబీ పింక్ కలర్ చీరకట్టులో సింపుల్ గా కనిపిస్తూనే ఫిదా చేస్తోంది ఈ కేరళ అందం. ఇన్నాళ్లు సంప్రదాయ లుక్ లో.. ఎంతో పద్దతిగా కనిపించిన ఈ అమ్మడు.. టిల్లు స్క్వేర్ చిత్రంలో మాత్రం గ్లామర్ ఫోజులతో మతిపోగొట్టేసింది. దీంతో అనుపమను అలా చూసి షాకయ్యారు ఫ్యాన్స్. ఇక ఇప్పుడు ఎప్పటిలాగే పద్దతిగా కనిపిస్తూనే నెటిజన్లను కట్టిపడేసింది ఈ ముద్దుగుమ్మ. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి.

# నిహారిక మరో ప్రయత్నం.. 'కల్కి' దర్శకుడి ఆశీర్వాదం!



మెగా బ్రదర్ నాగబాబు కూతురు నిహారిక నటిగా ఎంట్రీ ఇచ్చి పలు సినిమాల్లో, సిరీస్‌ల్లో నటించింది. నిర్మాతగానూ నిహారిక పలు ప్రాజెక్ట్‌లు చేసింది. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌లో నిహారిక పలు షార్ట్ ఫిల్మ్స్, వెబ్ సిరీస్‌లను నిర్మించింది. సినిమాల నిర్మాణం కూడా గత సంవత్సరం నుంచి మొదలు పెట్టింది. గత ఏడాది కమిటీ కుర్రాళ్లు అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాకు పాజిటివ్ రెస్పాన్స్ దక్కింది. కనుక నిర్మాతగా నిహారిక మరిన్ని సినిమాలు చేసేందుకు గాను రెడీ అయింది. మరో చిన్న సినిమాను నిర్మించేందుకు గాను నిహారిక సిద్ధం అయింది. తాజాగా ఆ సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలు జరిగాయి. సంగీత్ శోభన్ హీరోగా నయన్ సారిక హీరోయిన్‌గా నిహారిక ఒక సినిమాను నిర్మించబోతుంది. ఈ సినిమాకు మానస శర్మ దర్శకత్వం వహించబోతుంది. నిహారిక గతంలో నిర్మించిన బెంచ్ లైఫ్ అనే వెబ్ సిరీస్‌తో దర్శకురాలిగా పరిచయం అయి మంచి గుర్తింపు దక్కించుకున్న మానస శర్మ ఒక న్యూ ఏజ్ కామెడీ లవ్ స్టోరీతో ఈ సినిమాను రూపొందించబోతుంది. నిహారిక, మానస శర్మ మధ్య స్నేహం చాలా కాలంగా కొనసాగుతోంది. ఇద్దరి కాంబోకి కచ్చితంగా హిట్ పడటం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఈ సినిమా పూజా కార్యక్రమాలు నేడు లాంచనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రముఖులు హాజరు అయ్యారు. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో కల్కి సినిమాతో పాన్ ఇండియాను మించి గ్లోబల్ రేంజ్‌లో సందడి చేసిన దర్శకుడు నాగ్ అశ్విన్ హాజరు అయ్యాడు. నాగ్ అశ్విన్ ఈ సినిమా మొదటి షాట్ కి క్లాప్ కొట్టి చిత్ర యూనిట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశాడు. ఆయన ఈ సినిమా స్టోరీ లైన్ విని చాలా బాగుందని అన్నాడట. తప్పకుండా యూత్ తో పాటు అన్ని వర్గాల వారిని మెప్పించే విధంగా ఈ సినిమా ఉంటుందనే విశ్వాసంను ఆయన వ్యక్తం చేశాడు. ఈ మధ్య కాలంలో సంగీత్ శోభన్ సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అవుతున్నాడు. కామెడీ సినిమాలకు అతడు ఈ మధ్య కాలంలో అల్లరి నరేష్ అయ్యాడు. అంటే కామెడీని ఆ రేంజ్‌లో చేస్తున్నాడు.వర్షం వంటి సూపర్ హిట్ సినిమాను తెరకెక్కించిన శోభన్ చిన్న కొడుకు సంగీత్ శోభన్. చాలా కాలంగా ఇతడు ఇండస్ట్రీలో కొనసాగుతున్నాడు. ఇతడి అన్న ఇప్పటికే పలు సినిమాలు చేసినప్పటికీ అవి పెద్దగా విజయాన్ని సొంతం చేసుకోలేదు. కానీ ఇతడు ఓటీటీ సినిమాలతో, వెబ్ సిరీస్‌లతో బాగానే పాపులారిటీ సొంతం చేసుసుకున్నాడు, మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ సినిమాలతో మరింతగా ప్రేక్షకులకు దగ్గర అయ్యాడు. ఈ సినిమా అతడికి మరో విజయాన్ని కట్టబెడుతుంది అనే విశ్వాసంను ప్రతి ఒక్కరూ వ్యక్తం చేస్తున్నారు. నిహారిక ఈ సినిమాతో నిర్మాతగా మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంటుందా లేదా అనేది తెలియాలంటే కొన్ని రోజులు వెయిట్ చేయాల్సిందే.



# పూజా ఫ్యాన్స్ ని వాటితో సరిపెడుతుందా..?



అలాంటిది తన ఫ్యాన్స్ తనను మిస్ అవుతున్నారన్న భావన అమ్మడిలో కూడా ఉంది. అందుకే పూజా హెగ్దే తన ప్రతి అప్డేట్ ని సోషల్ మీడియాలో ఉంచుతుంది. బుట్ట బొమ్మ పూజా హెగ్దే తెలుగులో పూర్తిగా ఖాళీ అయ్యింది. మహేష్ బాబు గుంటూరు కారం నుంచి బయటకు వెళ్లడమే ఆమె చేసిన పొరపాటు అన్నట్టుగా ఆ తర్వాత ఒక్కటంటే ఒక్క ఛాన్స్ కూడా అమ్మడికి రాలేదు. పూజా హెగ్దేకి తెలుగులో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. అమ్మడి గ్లామర్ షోకి ఇక్కడ ఆడియన్స్ ఫిదా అయిపోతారు. అలాంటిది తన ఫ్యాన్స్ తనను మిస్ అవుతున్నారన్న భావన అమ్మడిలో కూడా ఉంది. అందుకే పూజా హెగ్దే తన ప్రతి అప్డేట్ ని సోషల్ మీడియాలో ఉంచుతుంది. ముఖ్యంగా ఇన్ స్టా ఫోటో షూట్స్ వల్ల పూజా హెగ్దే ఎక్కువమంది ఆడియన్స్ కు రీచ్ అవుతుంది. బాలీవుడ్ లో అమ్మడు క్లిక్ అవ్వకపోయినా సౌత్ సినిమాల్లో ముఖ్యంగా తెలుగు సినిమాలు ఆమెకు స్టార్ డం తెచ్చి పెట్టాయి. టాలీవుడ్ లో స్టార్ సినిమాలు చేసిన పూజా హెగ్దే ఇక్కడ సూపర్ పాపులారిటీ సంపాధించింది. ఐతే సడెన్ గా ఆమెకు తెలుగులో కూడా అవకాశాలు రావడం ఆగిపోయాయి. దీని వెనక రీజన్ ఏదైనా సరే టాలీవుడ్ పై పూజా పెట్టుకున్న ఆశలనీ ఆవిరి అయ్యాయి. ఈమధ్యనే సూర్య సరసన రెట్రో చేసిన పూజా హెగ్దే ఆ సినిమా తనకు మంచి కంబ్యాక్ ఇస్తుందని ఆశించింది. కానీ ఆమెను ఎక్కువా కాదు కాదు పూర్తిగా ఇప్పటివరకు గ్లామర్ రోల్స్ లో చూసిన వాళ్లు సడెన్ గా డీ గ్లామర్ రోల్ అనేసరికి కాస్త షాక్ అయ్యారు. ఐతే ఆ సినిమా వల్ల పూజాకి యాడ్ అయ్యింది అయితే ఏమి లేదని చెప్పొచ్చు. రెట్రో ప్రమోషన్స్ లోనే తెలుగు నుంచి ఒక ఆఫర్ వచ్చిందని అది త్వరలో తెలుస్తుందని వెల్లడించిన పూజా హెగ్దే చూస్తుంటే ఆ ప్రాజెక్ట్ నుంచి కూడా బయటకు వెళ్లినట్టు తెలుస్తుంది. అందుకే సినిమాల అవకాశాలు వచ్చే వరకు ఫోటో షూట్స్ తో సోషల్ మీడియాలో ఫ్యాన్స్ తో టచ్ లో ఉంటుంది అమ్మడు. తెలుగులో ప్రస్తుతం పాన్ ఇండియా సినిమాల హవా నడుస్తుంది కాబట్టి కొద్దిగా ప్రయత్నించి ఒక్క పాన్ ఇండియా ఛాన్స్ అందుకుంటే మళ్లీ కెరీర్ సెట్ రైట్ అవుతుందనే ఆలోచనలో ఉన్నట్టుంది పూజా హెగ్దే. అందుకే తెలుగు ఛాన్స్ కోసం ఈగర్ గా ఎదురుచూస్తుంది. మరి ఆ ఛాన్స్ ఇచ్చేది ఎవరన్నది చూడాలి.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620